05-07Pg1exHMNWJQE:Layout 1 7/5/23 12:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 155, పేజీలు : 10+6 వెల : 6.50

భారీ వర్షాలతో కేరళ అతలాకుతలం

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం: 10మంది మృతి 5లో

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు


దగ్గుబాటి పురందేశ్వరి

## ఎపి సహా 4 రాష్ట్రాల్లో పార్టీ సారథుల మార్పు
## తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియామకం


కిషన్ రెడ్డి

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ నూతన అధ్యక్షురాలిగా మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరిని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు జారీచేసారు. ఈ విషయాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణకు పార్టీ అధ్యక్షుడుగా కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డిని నియమించారు. మరో 9 నెలల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ ఎపిలో ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజును తొలిగించి,ఆ స్ధానంలో పురందేశ్వరిని నియమించింది.పురందేశ్వరి నియామకంతో బిజెపి సరికొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తుందని స్పష్టమవుతోంది.దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు కుమార్తె పురందేశ్వరి, ≫2

పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు 2లో


చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

## అమూల్ సంస్థ ఒప్పందంతో రూ.385 కోట్లతో విజయ డెయిరీ పునరుద్ధరణ
## వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ
## తన సొంత హెరిటేజ్ లాభాల కోసం రైతులను ముంచిన చంద్రబాబు
## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

# చిత్తూరు నుంచి రెండు శుభాలకు శ్రీకారం

**చిత్తూరు, జులై 4 ప్రభాతవార్త:** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చిత్తూరునుండి ఈ రోజు రెండు మంచి కార్యక్రమాలకు శ్రీకారంచుడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సిఎం మాట్లాడుతూ 21 సంవత్సరాల క్రితంవరకు చిత్తూరు జిల్లా కీర్తిప్రతిష్టలను దేశ స్థాయిలో చాటి చెప్పిన విజయ సహకార డెయిరీ పతనం అయ్యిందని, ఈ డెయిరీని ప్రస్తుతం ఆమూల్ సంస్థ సహకారంతో పునర్జీవనం చేసి మళ్ళీ రైతుల కళ్ళలో ఆనందం చూడాలని నిర్ణయించామన్నారు. అలాగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల సకారం చేయడానికి దేశంలోని మొదటి మూడు ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలల్లో ఒకటైన వేలూరు సిఎంసి మెడికల్ కళాశాల ఏర్పాటుకు గుడిపాల మండలం చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చేస్తున్నామన్నారు. ఒకప్పుడు చిత్తూరు డెయిరీ ద్వారా ఇక్కడి రైతుల ముఖాల్లో చిరునవ్వులు కన్పించేవని,ఈ డెయిరీని 21 సంవవత్సరాల క్రితం 2002 లో కుట్రపూరితంగా మూసివేశారని, జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇక్కడి రైతులు ఈ విషయంను నాకు చెప్పడం ఇప్పటికి గుర్తుందన్నారు. 1945 నాటికే చిల్లింగ్ ప్లాంట్‌గా ఏర్పడిన చిత్తూరు డెయిరీ 1988నాటికి రోజుకు 2లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యం వున్న పరిస్థితి కళ్ళెదుట కన్పించేదన్నారు. 1988 నుండి 1993వరకు చిత్తూరు డెయిరీ రోజుకు 2.50నుండి 3 లక్షలలీటర్ల పాల ప్రాసెస్ చేసే స్థాయికి చేరిందన్నారు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు డెయిరీపై కర్మకొద్ది చంద్రబాబునాయుడు అనే వ్యక్తి కళ్ళు పడ్డాయన్నారు. 1992లో చంద్రబాబునాయుడు సొంత డెయిరీ పురుడు పోసుకొన్న అనంతరం చిత్తూరు సహకార డెయిరీని కుట్రపూరితంగా నష్టాల్లోకి నెట్టివేశారన్నారు. 2002 ఆగస్టు 31న ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా డెయిరీని మూసి వేశారన్నారు. రైతులు, ఉద్యోగులకు కోట్లాది రూపాయలు బకాయిలు చెల్లించాల్సి వున్నప్పటికీ 2003 నవంబర్ 27న లిక్విడేషన్ ప్రకటించారన్నారు. సొంత డెయిరీ హెరిటేజ్ కోసం చంద్రబాబునాయుడు జిల్లా పాడి రైతులను నిలువునా ముంచివేశారన్నారు. ఓ వైపు సహకార డెయిరీ నష్టాలబాట పట్టి మూతపడితే అదే సమయంలో మరోవైపు చంద్రబాబు హెరిటేజ్ డెయిరీ లాభాల్లో పరిగెత్తిందన్నారు. ఆ కాలంలో చిత్తూరుడెయిరీ స్థాయిలోనే ఆమూల్ డెయిరీ వుండేదన్నారు. ఆమూల్ డెయిరీ ఆ కాలం నుండి మొదలుపెట్టి ప్రస్తుతం దేశం, ప్రపంచంలోనే అతి పెద్దసహకార డెయిరీగా మారిందన్నారు. ఇక్కడి రైతులు సహకారరంగంలో డెయిరీ లేకపోవడంతో పోటీ లేక గిట్టుబాటు ధర సైతం రాని పరిస్థితుల్లో పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు 'నేను విన్నాను..! నేను వున్నాను.!'అని చెప్పి డెయిరీకి సంబంధించి 182 కోట్ల రూపాయల బకాయిలను తీర్చి నేడు ఆమూల్ సంస్థతోఒప్పందం చేసుకొని వారి ద్వారా 385 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టి డెయిరీని పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఈ డెయిరీ ద్వారా పాడి రైతుకు గిట్టుబాటు ధరతోపాటు ప్రతి ఆరు నెలల్లో డెయిరీ లాభాల్లో బోనస్ చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చిత్తూరు డెయిరీలో ఆమూల్ సంస్థ 150 కోట్లతో మొదటిదశ పనులు ప్రారంభించి 10 నెలల్లోనే ఒక లక్ష లీటర్లప్రాసెసింగ్ చేసేలా చర్యలు తీసుకొంటుందన్నారు. 8 సంవత్సరాల్లో ఈ డెయిరీ 10లక్షల లీటర్ల ప్రాసెసింగ్ ≫2

## చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం
## సిఎం జగన్

**విజయవాడ, జులై4 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలకు అధికప్రాధాన్యతను ఇవ్వడంతో పాటుగా పూర్తి స్ధాయిలో ప్రోత్సాహం ఇస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగనో ్మహనరెడ్డి స్పష్టం చేసారు.మిలె ్ట్లుకు మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామన్నారు.మాగాణి.వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది. వరి, వాణిజ్యపంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది.రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు.సన్న,చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.దురదృష్టవశాత్తు ఈ ఏడాది టమోటో సాగు ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిందన్నారు.ఈ ఏడాది టమోటో ధరలు బాగున్నా, అందుకు తగిన దిగుబడి లేదన్నారు. ప్రభుత్వం టామోటోలను కొనుగోలు చేసి, ప్రజలకు రైతు బజారుల ≫2

# అసమాన వీరుడు అల్లూరి

## అతడి పోరాటం, దేశభక్తి స్ఫూర్తిదాయకం: రాష్ట్రపతి ముర్ము
## గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి
## సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపులో 30 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరించిన రాష్ట్రపతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై4:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు ఈ వేడుకల్లో గవర్నర్ తమిళిసై,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీలోని భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతివనాన్ని వర్చువల్‌గా ద్రౌపది ముర్మ్ము ప్రారంభించారు. అలాగే 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ద్రౌపది ముర్మ్ము అన్యాయాలపై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు అల్లూరి జీవనగాథ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆమె సూచించారు. భగత్ సింగ్ బలిదానం తరహాలో.. అల్లూరి సీతారామరాజు త్యాగనిరతి యావత్ దేశ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం,దేశభక్తి అసమానమైనదని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్మ్ము మాట్లాడుతూ 'నేతాజీ పోరాటం వల్లే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో అంగ్లేయులపై పోరాటం చేశారు' అని రాష్ట్రపతి వివరించారు. అల్లూరి జీవితం ఒక స్ఫూర్పిదాయకమని గవర్నర్ తమిళిసై అన్నారు. అలాంటి వ్యక్తి జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ≫2


మంగళవారం హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నమస్కరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## అల్లూరి అందరికి ఆదర్శం
## -సిఎం జగన్

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధుడు,మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పించారు. తెలుగుజాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిఎం వైఎస్ జగన్ కొనియాడారు. ఈ మేరకు ీ ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు అని శ్లాఘించారు.ఆయన స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా అప్పటి ఉద్యమకారులో పరిపూర్ణ చైతన్యం చోటు చేసుకుందన్నారు.స్వాతంత్రం కోసం మృత్యువుకు ఎదురెళ్ళిన అల్లూరి తెలుగువారి తెగువకు ప్రతిబింబం అన్నారు.ఆయన చరిత్ర నేటి తరానికి స్ఫూరి_్తదాయకం కావాలన్నారు.అల్లూరి సీతారామరాజు మన తెలుగువారు కావడం గర్వకారణమన్నారు. అంతేకాకుండా ఆయన గిరిజన తెగల చైతన్యానికి,అభ్యుదయానికి కృషి చేశారన్నారు. ≫2


మంగళవారం సభావేదికపై గవర్నర్, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ సభ్యులు

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

## ప్రధాని నరేంద్ర మోడీ
## వర్చువల్‌గా సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:**భగవాన్ సత్యసాయి బాబా మానవాళికి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని, ఆయన చూపిన మార్గం సత్య, ధర్మ, శాంతి, అహింసలతో మానవతావిలువలతో తన సదేశం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని దేశ ప్రధాని నరేంద్రమోడి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయిహీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ విధానం ద్వారా న్యూ ఢిల్లీ నుండి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ ఛాన్సలర్ కె.చక్రవర్తి, శ్రీసత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రషైకో హిర, ఎస్ఎస్.నాగనంద్, వి.మోహన్, శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆల్‌ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్ల తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొలుత సాయిరాం అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఏఆలోచన అయినా మానవతా విలువలతో కూడిన కార్యాచరణసాగించిప్పుడు అత్యంత ప్రభావితంగా ఉంటుందన్నారు. ఈ రోజు హిరాగ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌కే అంకితంకాకుండా శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ కూడా జరుగుతోందన్నారు. దీని ఇతివృత్తం ఆచరణ మరియు ప్రేరేపణ అని ప్రధాన మంత్రి ప్రశంసించారు. సమాజం బాబాను అనుసరిస్తోందని, సమాజంలో నాయకత్వం, మంచి ప్రవర్తనల యొక్క ప్రాముఖ్యతను ప్రధాని వివరించారు. అందుకు శ్రీసత్యసాయి జీవితమే ప్రత్యక్ష ఉదాహారణ అని, ఈ రోజు భారత దేశం కూడా తన విధులకు ప్రాధాన్యతనిస్తూ కదులుతూ స్వాతంత్ర్య శతాబ్దిదిశగా ≫2

## ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం
## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరు



గుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర ,జిల్లా స్ధాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్ధాయిలోనే సీసీఎల్‌ఏ, జిల్లా స్ధాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభి ≫2



## పోలవరం తొలి దశ పూర్తికి

# రూ.17,148కోట్లు

## కేంద్ర జలశక్తిశాఖ కీలక నిర్ణయం

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం తొలి దశ పూర్తికి అవసరమై రూ.17,148 కోట్లు నిధుల మంజూరుకు కేంద్ర జలశక్తి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ఈ మాసాంతానికి సిద్దం చేయాలని కేంద్ర జలశక్తి వనరుల శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఢిల్లీలో పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎస్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు సమావేశంలో అన్ని వివరాలని కేంద్రమంత్రికి వివరించారు.ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-2వరదల ఉధృతికి ఏర్పడిన అగాధాలలో ఇసుక పూడ్చివేత పనులు పూర్తియ్యాయని వివరించారు. వైబ్రో కాంపాక్షన్ ద్వారా యథాస్ి్ధతికి తెచ్చే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. షేడ్యూల్ ప్రకారమే పనులు చేస్తుండటం పట్ల కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ సమావేశ వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎస్‌సీ నారాయణరెడ్డి, పీపీఏ సీఈవో శివ్‌నందన్‌కుమార్‌లు మీడియాకు వివరిస్తూ ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రూ.12,911,15 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర ఆర్థిక ఆర్దికశాఖ అంగీ కరించింది.41.5 మీటర్లు కాంటూరు పరిధిలోకి మరో 36 గ్రామాలు వస్తాయని వివరించినట్లు తెలి పారు.అక్కడి నిర్వాసితులకు పునరావాసంమ కల్పించాలని కోరినట్లు తెలిపారు.ఈ వ్యయాన్ని కలు పుకుంటే తొలిదశ పూర్తికి రూ.17,148కోట్లు అవసరమైన కేంద్రమంత్రికి వివరించామన్నారు, ఇందుకు మం త్రి షేకావత్ పూర్తి సుముఖతను తెలిపారన్నారు.ఈనెల 15లోగా సీడబ్యుసీకి,పీపీఏకి పం పాలని సూచించారు.అనంతరంఈ నెల31లోగా కేంద్రజలశక్తిశాఖకు పంపాలని ఆదేశించారు. ≫2

05-07Pg2exHMNWJQE:Layout 1 7/5/23 12:19 AM Page 1





ధరల పెరుగుదలకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు మహార్యాలీ జరిపిన దృశ్యం

# పురందేశ్వరికి బిజెపి పగ్గాలు

>> ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కొంత కాలం ఉపముఖ్యమంత్రి వ్యవహరించారు.పురందేశ్వరి(63) రాజకీయ జీవితాన్ని గమనిస్తే ఎన్టీఆర్ మరణానంతరం టీడీపీలో తొలి నుంచి చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆమె వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పురందేశ్వరి 2004లో బాపట్లనుంచి.2009 నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు.రాష్ట్ర విభజన అనంతర పరిణామాల్లో ఆమె భారతీయ జనతాపార్టీలో చేరారు.బిజెపి,టీడీపీ పొత్తులో 2014లో ఆమె పార్లమెంటుకు పోటీ చేసి పరాజయం పాలయ్యారు. బిజెపిలో ఆమె మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఒడిశా బిజెపి ఇన్‌చార్జీగా ఉన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా అధిష్ఠానం వ్యూహాత్మకంగా నియమించినట్లు ఏపీలో కొన్ని కీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్టీఆర్ కుమార్తెగా, మాజీకేంద్రమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా ఆమెకు ప్రజల్లోమంచి గుర్తింపు ఉంది.ఆమెకు బిజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించినందువలన ఎన్టీఆర్ అభిమానులు, ప్రభుత్వంపై వ్యతిరేకతో వున్న ఒక సామాజికవర్గ ఓట్లను బిజెపివైపు మళ్లించే అవకాశం ఉందంటున్నారు.అయితే ఆమెకు,ఆమె భర్తకు టీడీపీ నేత చంద్రబాబుతో సత్సంబంధాలు లేవు.2014లో చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే ఆమెను ఎంపీగా ఓడించారని దృష్టితో పురందేశ్వరి అభిమానులు బహిరంగంగానే వ్యక్తం చేస్తూ వచ్చారు. **బిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యుడిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి:** ఇదిలావుంటే బిజెపి జాతీయ కార్యనిర్వాహకవర్గ సభ్యునిగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అవకాశం కల్పించారు.కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్ నుంచి భారతీయ జనతాపార్టీలో చేరారు. ఆయనకు బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్‌లో కీలక బాధ్యతలే అప్పగించింది.ఆయనకు తెలంగాణ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.

## పంజాబ్, జార్ఖండ్‌లోనూ కొత్త సారథులు

**న్యూఢిల్లీ,జులై 4:** సార్వత్రిక ఎన్నికలకు భవిష్యత్‌కార్యాచరణను ఇప్పటినుంచే బిజెపి రూపొందిస్తోంది. పలు రాష్ట్రాల బిజెపిచీఫ్‌లను కూడా మార్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నికలకు రానున్న రాష్ట్రాల చీఫ్‌లను కూడా మార్చివేసింది. ఏపి తెలంగాణరాష్ట్రాలతోపాటు జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు సైతం పార్టీ చీఫ్‌లను మార్చింది. ఇందులోభాగంగా పంజాబ్‌కు మాజీ ఎంపి కాంగ్రెస్‌పార్టీనుంచి బిజెపిలో గత ఏడాది వచ్చిచేరిన సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌జాఖర్‌కు రాష్ట్ర బిజెపిసారథ్యబాధ్యతలు అప్పగించింది. పంజాబ్‌లో జాతీయత, సమైక్యత, సోదర భావంపెంపొందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అందుకే బిజెపిలో వచ్చానని చెప్పిన సునీల్‌జాఖడ్ ఇపుడు పంజాబ్ చీఫ్‌గా నియమితులయ్యారు. అలాగే జార్ఖండ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రస్తుత అసెంబ్లీ విపక్షనేతగా ఉన్న బాబూలాల్ మరాండీ జార్ఖండ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రకటించారు. కొత్తచీఫ్‌లతోపాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల చీఫ్‌లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలను ఢిల్లీకి రావాలని బిజెపి ఆదేశాలు జారీచేసింది. చిత్తోర్‌ఘర్ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడుగా ప్రకటించిన హైకమాండ్ బీహార్‌లో ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాలన్నీ ఇపుడు కొత్తగా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్రాల కేడర్‌ను సన్నద్ధం చేయడంకోసం కూడా ఈ నియామకాలుచేసినట్లు తెలుస్తోంది.

# శుభాలకు శ్రీకారం

>> కెపాసిటీ పేరుకొంటుందన్నారు. ఈ డెయిరీ ప్రారంభంతో ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. జిల్లాలో అమూల్ డెయిరీ రావడంతో పాడి రైతులకు పాల ధర పెరిగిందన్నారు. 2020 డిసెంబర్ నాటికి గేదె పాలు లీటరు ధర రూ.67 వుంటే అమూల్ వచ్చాక ఈ రెండేళ్లలో 8 సార్లు పాల ధర పెరిగి రూ.89.76కు చేరిందన్నారు. అలాగే ఆవు పాలు లీటర్ ధర అమూల్ రాకముందు లీటరుపై రూ.32 సైతం వుండేది కాదన్నారు. అయితే ప్రస్తుతం ఆవు పాల ధర రూ.43.69కు చేరిందన్నారు. అప్పటి వరకు పాడి రైతులను మోసం చేసిన ప్రైవేటు డెయిరీలు అమూల్ వచ్చిన అనంతరం వాళ్లు సైతం రేటు పెంచి రైతులకు చెల్లిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఎన్ని అన్యాయాలు చేశారని ఎవరైనా అడిగితే వారు కొళ్లలుగా కథలు చెప్తారని అదే చిత్తూరు జిల్లాకు ఏమి మేలు చేశారని ఎవరైనా అడిగితే చెప్పడానికి ఒక్కటంటే ఒక్కటి కన్పించదన్నారు. రాజకీయ జీవితం చంద్రగిరిలో ప్రారంభించి కుప్పంకు వలస వెళ్లిన చంద్రబాబునాయుడు ఇప్పుడు కుప్పం ప్రజలు సైతం బై బై అంటున్నారన్నారు. ప్రస్తుతం 75 సంవత్సరాల వయస్సులో రాజకీయాల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాల తరువాత కుప్పంలో ఇప్పుడు ఇల్లు కట్టుకొంటానని మరో డ్రామాకు చంద్రబాబునాయుడు తెర లేపారన్నారు. కుప్పంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తున్న తమ ప్రభుత్వం కుప్పంలో చంద్రబాబునాయుడు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదని ఆ నెపంను సైతం ఆయన తమపై వేస్తున్నారని సిఎం ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి సిఎంగా చంద్రబాబు నాయుడు వున్న సమయంలో ఆయన వేలాది కార్మికులను బలి తీసుకొన్నారని సిఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సిఎంగా వున్న కాలంలో 54 ప్రభుత్వ, సహకార సంస్థలను మూసి వేయడం లేదా అమ్మకానికి పెట్టడం చేసి కార్మికుల కడుపులు కొట్టారన్నారు. ప్రతి సంస్థను ఓ పద్ధతి ప్రకారం నష్టాల్లోకి తీసుకురావడం, ఆపై నష్టాలు పెరుగుతున్నాయని చూపించి తనకు నచ్చిన వారికి నచ్చిన రేటుకు అమ్మేసేవారన్నారు. తన హెరిటేజ్ డెయిరీ కోసం రాష్ట్రంలోని రైతుల డెయిరీలను నష్టాల్లోకి లాగి ముడుపుల కోసం ఆల్విన్, రిపబ్లిక్ వంటి సంస్థలతో పాటు మిగిలిన సహకార సంస్థలను విక్రయించిన చరిత్ర చంద్రబాబునాయుడుదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో సంస్థల అమ్మకాల కోసమే ప్రత్యేక విభాగం వుండేదన్నారు. హైదరాబాద్‌లో నాటి సెక్రటేరియేట్‌లో మరొక సెక్రటేరియేట్ ఏర్పాటు చేసి దానికి ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియేట్ అని పేరు పెట్టారన్నారు. 2004 సంవత్సరంలో ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఓడిపోకుండా వుంటే రాష్ట్రంలో ఆర్టీసీ, ప్రభుత్వ ఆసుపత్రులు వుండేవి కావన్నారు. అలాగే పిల్లలు చదువుకొనే పాఠశాలలు సైతం ప్రభుత్వ రంగంలో వుండేవి కాదన్నారు. అన్ని ఖాళీలనే నారాయణ, చైతన్యలకు అమ్మివేసేవాడన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రంగ సంస్థలను ఏ విధంగా మూసి వేయడం, లేదా విక్రయించడం ఎలా! అనే విషయంపై ఒక పుస్తకం రాసి దానికి ప్రైవేటైజేషన్ ఎ సక్సెస్ స్టోరీ అనే పుస్తకం రాసి ఘనత సాధించారన్నారు. ఈ సభా వేదికలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉష శ్రీ చరణ్, ఆర్‌కె రోజా, సిదిరి అప్పలరాజు, ఎంపీలు రెడ్డప్ప, ఎంవి మిథున్‌రెడ్డిలు, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు, నవాజ్ షరీఫ్, వెంకటేగౌడ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చిత్తూరు మేయర్ అముద, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, కలెక్టర్ సగిలి షన్మోహన్, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనం జయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి అందరికి ఆదర్శం

>> అల్లూరి స్ఫూర్తితో తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కృషి చేసో_ందన్నారు.తెలుగుజాతి పౌరుషాగ్నికి నిలువెత్తు నిదర్శనమైన మన్యం వీరుడు అల్లూరి జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అల్లూరి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా' అని ట్విట్టర్‌లోను సీఎం జగన్ ట్వీట్ చేసాం.ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విప్లవవీరుడు అలూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి కార్యక్రమాలను అదికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసింది.దాంతో ఈ ఉత్సవాలను పంచాయతీల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ శాఖ పరిధిలో అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు.



మంగళవారం బాబా మహాసమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ నజీర్ దంపతులు

# సత్యసాయి మహాసమాధిని సందర్శించిన గవర్నర్

**శ్రీసత్యసాయి జిల్లా, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపం నందు భగవాన్ సత్యసాయిబాబా మహాసమాధిని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సతీసమేతంగా సందర్శించి నివాళులర్పించారు. అంతకుమునుపు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నందివిగ్రహాన్ని గవర్నర్‌కు జ్ఞాపికగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు అందించారు. అనంతరం ప్రశాంతి నిలయంలో పోలీస్ గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించి రోడ్డు మార్గం ద్వారా బెంగళూరుకు వెళ్లారు.

# డిజిటల్‌గా సత్యసాయి జిల్లా

>> పయనిస్తోందని, అమృత్ కాల్‌కి కర్తవ్యకాల్‌గా పేరుపెట్టడం జరిగిందనా న్నరు. ఆధ్యాత్మిక విలువల మార్గదర్శకత్వంలో వికాస్ (అభివృద్ధి), విరాసత్ (వారసత్వం) రెండూ ఉంటాయన్నారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలకు పునర్వైభవం ఉందని, భారత దేశంలో కూడా సాంకేతిక, ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఉందన్నారు. ప్రపంచలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌కు మద్దతునిచ్చే ప్రపంచంలోని టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో భారత దేశం ఇప్పుడు ఒకటిగా మారిందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. డిజిటల్ టెక్నాలజీ 5జి వంటి రంగాల్లో ప్రపంచ అగ్రగామి దేశాలతో భారత్ పోటీ పడుతోందని, ప్రపంచంలో జరుగుతున్న రియల్‌టైంఆన్‌లైన్ లావాదేవీలలో 40% భారతదేశంలోనే జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీసత్యసాయి జిల్లా మొత్తాన్ని డిజిటల్ ఎకానమీగా దిశగామార్చాలని ప్రధానిని కోరగా, ఈ తీర్మానానికి అందరూ కలసి వస్తే భగవాన్ సత్యసాయి బాబా జయంతి నాటికి జిల్లా మొత్తాన్ని డిజిటల్‌గా మారుస్తామని ప్రధాని సూచించారు.

# అసమాన వీరుడు అల్లూరి

>> అల్లూరి భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు. **కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తి: తెలంగాణ సిఎం కెసిఆర్ :** అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు కొత్త తరానికి ఆయన పోరాటం స్ఫూర్తిని తెలియజేశాయని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు.' బ్రిటీష్ బంధనాల నుంచి భారతమాత విముక్తి కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరిఅని చెప్పారు. అల్లూరి గొప్ప తనాన్ని,చరిత్రను ముందు తరాలకు తీసుకెళ్లాలి అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు దైవాంశ సంభూతుడిని భావిస్తా. మహాకవి శ్రీశ్రీ అల్లూరి గురించి రాసిన 'తెల్లవారి గుండెల్లో నిదురించిన వాడా... మాలో నిదురించిన పౌరుషాగ్ని రగిలిం చిన వాడా' సినిమా ఆపట చాల షాపులర్ అయిందన్నారు. ఆ పాటను నేను చాలా ఇష్టంగా వినేవాడిని అని చెప్పారు. 26 సంవత్సరాల పిన్న వయసులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భరతజాతి చెప్పుకొనే ఎంతో మంది అమరవీరుల సరసన మేము తక్కువ కాదని మన తెలుగుజాని నిలబెట్టిన గొప్ప మహానీయుడు అల్లూరి అని సిఎం కెసిఆర్ కొనియాడారు. అన్నెంపున్నెం ఎరుగనటువంటి మన్యం బిడ్డల కన్నీరు తుడిచి, గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి అని పేర్కొన్నారు. **గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి :** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు వస్తుందన్నారు. చరిత్ర స్మరించుకోదగ్గ వీరుడు అల్లూరి సీతామారాజు అని అభిప్రాయపడ్డారు. 125వ జయంతి వేళ దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. అల్లూరిలో వీరత్వమే కాదు...అనేక కోణాలు ఉన్నాయని, అల్లూరి ఒక వర్గానికే పరిమితమైన వ్యక్తి కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు విస్మరించలేని క్షత్రియ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి వీరుడు మాత్రమే కాదని, వైద్యుడు, ఆధ్యాత్మిక వేత్త కూడా అని పేర్కొన్నారు. 125 జయంతి వేళ అల్లూరికి దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఎండోమెంట్స్‌చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం

>> ప్రాయం ఉంద న్నారు.దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు,అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తా మ న్నారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల్లో అవినీతి,అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు.ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రూ.17,148 కోట్లు

>> ఈ ప్రతిపాదనను కేంద్ర మంత్రిమండలిలో ప్రవేశపెట్టి ఆమోదం తీసుకుంటామరి ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల చేస్తామని షేకావత్ తెలిపారన్నారు.పోలవరం పనులకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్‌ను మరో ఏడాది పాటు నిలిపి వేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 2024 జూలై లేదా సుప్రీం కోర్టులో కేంద్రజలశక్తి అఫిడవిట్ దాఖలు చేసే దాకా ఈ ఉత్తర్వులు అమలులోనే ఉంటాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజక్టు పనులను నిలిపేయాలంటూ జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ అమలును మరో ఏడాది పాటు నిలపుదల చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ శాస్త్రవేత్త యోగేంద్రపాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

# చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

>> ద్వారా రాయితీపై అందిస్తున్నామన్నారు.ఇదే సందర్భంలో ప్రతి ఏటా టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు.,ఈ పరిస్దితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు.అరటి,చీనీ., టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు.నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు,మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేసా_మన్నారు.వీటిలో హార్వేస్టర్లు,85హబ్స్ ఏర్పాటు చేస్తారు.మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వెస్టర్లు,85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత_ంగా 10750 కమ్యూనిటి కేం ద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.అరటి, చీనీ, టమోటా,ఉల్లి,నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్దితి రావొద్దన్నారు.మళ్ళీ అలాంటి పరిస్దితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్ళను వేగవంతం చేస్తోంది.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్దతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్దీకృతంగా సిద్దం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్దం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు.ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు.ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్,మండల ,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు,మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్,స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ౖతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పరా యాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు.అయినప్పటికి సాగు పద్దతుల్లోను,విత్తనాలు,ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్ధక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద ్ధను చేపట్టాల్సి వుందన్నారు.ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గొడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రో క్యూర్‌మెంట్ సెంటర్లు,ఈ- మార్కెటింగ్,జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రతి రైతు భరోపా కేంద్ర పరిధిలోను సేంద్రీయ,సహజ వ్యవసాయ పద్దతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు

## వారం - వర్జ్యం

**5-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
విదియ మ.12-56; ఉత్తరాషాఢ ఉ.08-48
వర్జ్యం మ.12-31 ల 02-00
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. చోర భయం పొంచి వుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లోనివారికి సమస్యలు ఉంటాయి. స్వల్ప ధన నష్ట సూచన.

**కన్య:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ప్రశాంతత కరువవుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 986714
2nd Prize Rs.7000/- 95639
3rd Prize Rs.3500/-
27437 39899 41331 45921 45966
76704 77992 79111 87348 99433
4th Prize Rs.200/-
2458 3390 4089 4708 5492 6209 6494
8060 8747 9287
5th Prize Rs.100/-
0453 0758 1236 2956 4490 4557 4585
5125 8141 9626
6th Prize Rs.50/-
0096 2283 4053 5256 6633 7307 9199
0341 2284 4258 5461 6725 7403 9414
0519 2302 4300 5512 6758 7486 9479
0573 2874 4399 5579 6774 7620 9589
0665 3111 4407 5587 6826 7643 9593
0995 3184 4559 5645 6882 7659 9641
1015 3302 4579 5691 6901 7793 9686
1187 3331 4637 5738 6925 8037 9803
1201 3426 4651 5747 6958 8106 9911
1451 3546 4772 5930 7001 8152 9939
1533 3642 4897 5967 7019 8237
1569 3767 4909 5994 7096 8383
1665 3872 5149 6078 7164 8629
1847 3874 5207 6242 7213 8991
1940 3929 5208 6492 7247 9196

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 336636
2nd Prize Rs.7000/- 77210
3rd Prize Rs.3500/-
12504 41099 45915 46737 50283
68947 71169 74617 79001 94883
4th Prize Rs.200/-
0056 1562 1582 2254 2509 4544 5702
6495 6725 8034
5th Prize Rs.100/-
1278 1777 2059 4016 6004 6162 6279
7727 8277 8958
6th Prize Rs.50/-
0213 1725 2510 4051 5804 7315 8891
0227 1843 2629 4083 5909 7321 8932
0353 1909 2683 4225 5919 7351 9019
0470 1925 2771 4370 6316 7401 9046
0515 1991 2805 4495 6532 7543 9198
0580 2043 2825 4522 6635 7784 9234
0641 2119 2910 4778 6661 7819 9306
0686 2157 2984 4889 6756 7891 9359
0861 2280 3055 5114 6759 7977 9720
0894 2290 3106 5240 6935 8365 9771
1095 2292 3108 5294 7019 8393
1101 2371 3385 5475 7151 8408
1188 2393 3644 5501 7191 8466
1352 2470 3806 5658 7229 8479
1509 2501 4004 5740 7293 8878

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 485729
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
06838 08738 29467 55349 56594
72151 74773 77342 88892 98880
4th Prize Rs.200/-
0927 3051 4127 4604 5133 5577 5908
6464 7701 8180
5th Prize Rs.100/-
0914 1990 2701 3392 5192 5456 6256
6281 8559 8663
6th Prize Rs.50/-
0071 0973 2414 4188 5293 7408 9177
0125 1020 2484 4221 5317 7569 9287
0175 1108 2623 4236 5412 7621 9294
0183 1141 2763 4239 5522 7855 9310
0300 1180 2839 4284 5593 8046 9443
0344 1234 2982 4327 5798 8154 9479
0418 1265 3069 4573 6301 8596 9544
0422 1318 3170 4679 6347 8612 9915
0474 1446 3267 4690 6550 8723 9949
0574 1536 3383 4819 6732 8745 9954
0587 1919 3468 4837 6999 8833
0595 1965 3493 5141 7145 8900
0715 1976 3566 5180 7209 9030
0759 2087 4053 5266 7325 9144
0930 2288 4169 5290 7403 9174

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 538541
2nd Prize Rs.7000/- 96564
3rd Prize Rs.3500/-
12708 25739 29535 35415 53309
71112 77124 79273 84440 90954
4th Prize Rs.200/-
1352 1359 3317 6110 6286 6942 7934
8075 8956 9060
5th Prize Rs.100/-
1025 3134 4595 6111 6125 6320 6470
7442 8687 9792
6th Prize Rs.50/-
0052 1630 3249 4958 6506 7944 9113
0116 1802 3263 5110 6598 8007 9236
0132 1927 3473 5231 6623 8048 9262
0197 2005 3707 5371 6694 8203 9412
0589 2055 3711 5435 6810 8451 9454
0598 2168 3956 5626 6877 8458 9533
0761 2242 3972 5675 6952 8554 9664
0844 2372 4003 5718 7648 8561 9713
0855 2483 4158 5754 7713 8789 9782
1042 2517 4523 5854 7750 8845 9803
1135 2692 4694 5945 7778 8885
1304 2714 4762 6092 7797 8891
1308 2903 4847 6299 7804 8910
1315 2988 4856 6400 7869 8990
1414 3159 4941 6489 7905 9021

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 299109
2nd Prize Rs.7000/- 25270
3rd Prize Rs.3500/-
08560 09035 10420 18656 29028
29922 65403 76485 92250 99832
4th Prize Rs.200/-
0046 0081 1294 1355 1588 1978 3989
7617 8504 9045
5th Prize Rs.100/-
2166 2789 4040 6151 6442 7484 7612
7881 8693 9002
6th Prize Rs.50/-
0180 1455 3051 4323 6405 7842 8722
0190 1609 3241 4338 6486 8057 9099
0215 1635 3315 4434 6519 8128 9101
0331 1860 3431 4457 6641 8207 9545
0372 1871 3433 4589 6663 8244 9633
0644 2000 3485 4645 6695 8278 9751
0723 2205 3602 4668 7159 8281 9819
0890 2343 3603 5239 7280 8352 9825
0930 2369 3621 5306 7300 8404 9886
0962 2852 3663 5475 7329 8411 9918
0989 2853 3679 5577 7363 8475
1231 2887 3748 5706 7373 8498
1336 2900 4097 5726 7674 8548
1380 2944 4170 6009 7729 8634
1404 2969 4208 6202 7789 8647

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 923478
2nd Prize Rs.7000/- 42089
3rd Prize Rs.3500/-
13080 14625 21968 27748 51940
66261 72188 87995 89043 90727
4th Prize Rs.200/-
0320 0367 1367 2536 3859 4807 5516
5923 8222 9344
5th Prize Rs.100/-
0366 2776 3264 3712 4317 4643 5017
6215 6375 9259
6th Prize Rs.50/-
0064 1617 3102 4373 5964 7371 8849
0072 1747 3112 4594 6107 7384 9122
0121 1815 3253 4671 6380 7441 9359
0232 1889 3552 4700 6464 7529 9469
0492 2101 3565 4749 6581 7637 9496
0554 2164 3734 4805 6622 7932 9548
0800 2449 3770 4879 6656 7948 9593
0890 2532 3800 5031 6701 8000 9626
0937 2637 3848 5370 6704 8220 9772
0947 2657 3909 5448 6933 8250 9824
0967 2822 3975 5590 6964 8386
1077 2842 4018 5717 7010 8434
1296 2886 4034 5856 7177 8554
1404 2952 4168 5873 7281 8663
1610 2956 4363 5879 7305 8806

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 387160
2nd Prize Rs.7000/- 86596
3rd Prize Rs.3500/-
03524 10855 17490 28000 31470
40691 42327 61125 63460 79526
4th Prize Rs.200/-
0501 2011 3304 4123 5676 5858 6671
7029 9039 9868
5th Prize Rs.100/-
1445 2747 3071 3542 3612 4810 6724
7856 8988 9032
6th Prize Rs.50/-
0042 1604 3150 4353 5366 6630 8432
0088 1615 3252 4373 5400 6718 8510
0102 1798 3396 4396 5413 7047 8944
0297 1837 3409 4398 5556 7164 9265
0300 1885 3440 4403 5577 7354 9371
0385 1999 3457 4420 5691 7369 9436
0483 2019 3491 4476 5748 7496 9479
0524 2041 3623 4506 5814 7599 9501
0620 2307 3653 4512 5850 7616 9621
0667 2376 3788 4658 5873 7928 9754
0732 2837 3926 4779 6028 8002
0803 2892 3971 4855 6065 8042
1047 2937 4024 4961 6214 8052
1287 3004 4159 5095 6250 8120
1432 3082 4261 5151 6534 8173

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 336672
2nd Prize Rs.7000/- 43688
3rd Prize Rs.3500/-
04979 05390 13807 20455 20741
49819 54632 61594 85383 97529
4th Prize Rs.200/-
1348 4719 5483 5757 6518 6782 8435
8823 9249 9552
5th Prize Rs.100/-
1662 3364 5875 6635 6999 7327 7447
8361 9557 9702
6th Prize Rs.50/-
0105 1349 2599 4301 5488 7207 8927
0164 1526 2698 4456 5582 7394 8984
0256 1539 2943 4460 5641 7535 9064
0444 1552 3010 4678 5769 8316 9442
0663 1610 3126 4706 5861 8414 9507
0703 1794 3173 4847 6293 8526 9597
0727 1826 3195 4883 6416 8543 9804
0814 1850 3262 4907 6673 8652 9814
0819 1966 3298 4946 6677 8695 9838
0951 2251 3308 4968 6760 8720 9876
1024 2354 3395 5031 6764 8729
1074 2387 3479 5050 6928 8776
1256 2497 3926 5099 7060 8817
1257 2508 4163 5245 7079 8879
1306 2544 4251 5482 7131 8910

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 137726
2nd Prize Rs.7000/- 45535
3rd Prize Rs.3500/-
14027 19112 25538 26415 53025
65348 72338 81732 86825 87263
4th Prize Rs.200/-
0461 0507 1490 2149 2514 5436 6701
8235 8963 9201
5th Prize Rs.100/-
0181 1277 1576 1633 5596 7401 7412
8833 8879 9225
6th Prize Rs.50/-
0075 2203 3547 5422 7331 8470 9356
0147 2226 3552 5425 7371 8546 9370
0264 2382 3652 5482 7483 8587 9427
0293 2462 3904 5543 7501 8683 9452
0318 2553 4143 6010 7517 8837 9459
0375 2608 4472 6273 7518 8895 9564
0449 2872 4502 6302 7923 8901 9851
0488 2936 4656 6420 7951 9010 9853
0523 2962 4763 6522 8086 9033 9880
0908 3125 4838 6750 8150 9057 9901
1015 3167 4890 6995 8212 9093
1145 3191 4956 7049 8354 9139
1183 3206 5083 7078 8356 9167
1286 3404 5238 7139 8421 9211
2181 3472 5372 7186 8429 9247

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 652518
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
00525 19759 30015 30819 32131
63485 67407 77944 80829 94893
4th Prize Rs.200/-
0036 0057 1503 2375 3997 5266 7238
8422 8739 9513
5th Prize Rs.100/-
0137 1268 2116 2184 4606 4621 5394
5758 8085 9674
6th Prize Rs.50/-
0232 1204 2667 4153 6188 7384 9180
0269 1355 2804 4241 6245 7470 9261
0352 1407 2884 4295 6312 7572 9363
0378 1479 2952 4753 6385 7671 9474
0394 1769 3007 4845 6503 7837 9592
0407 1807 3111 4929 6532 7997 9725
0429 1917 3158 4958 6551 8267 9744
0537 2243 3323 5031 6868 8606 9836
0660 2295 3426 5064 6870 8896 9944
0778 2298 3430 5349 6975 8897 9958
0877 2349 3611 5389 7000 9029
0995 2373 3653 5629 7093 9047
1100 2463 3660 5645 7128 9085
1152 2491 3777 5718 7260 9092
1179 2521 4131 6153 7360 9139

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 948400
2nd Prize Rs.7000/- 83734
3rd Prize Rs.3500/-
15242 26435 26811 37407 48993
59812 61602 72828 83514 94541
4th Prize Rs.200/-
2556 2795 3137 4230 4392 5424 6820
7005 8404 8817
5th Prize Rs.100/-
2408 3233 4493 5156 5292 5363 6397
7651 7731 8693
6th Prize Rs.50/-
0006 1614 2926 4562 6313 7637 8407
0069 1700 3028 4717 6368 7710 8914
0071 1705 3067 4742 6756 7723 8973
0211 1978 3260 5027 6940 7766 9030
0477 2020 3276 5051 7041 7785 9260
0585 2022 3277 5088 7054 7838 9361
0656 2039 3355 5144 7112 8013 9388
0680 2216 3476 5243 7115 8108 9521
1036 2402 3581 5357 7200 8111 9655
1182 2411 3838 5572 7217 8122 9921
1228 2446 3946 5671 7257 8156
1329 2496 3979 5838 7372 8187
1334 2710 4081 6018 7405 8227
1368 2827 4248 6021 7529 8293
1603 2900 4378 6112 7551 8326

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 47942
3rd Prize Rs.3500/-
14553 25896 36322 47109 58879
69651 71319 82304 82908 93501
4th Prize Rs.200/-
0498 1356 1960 3684 5070 5140 7518
8647 9399 9565
5th Prize Rs.100/-
0351 1297 1663 1684 4017 4596 5347
7591 7848 9435
6th Prize Rs.50/-
0016 2254 3982 4693 5993 7762 8697
0189 2292 4079 4915 6126 7783 8806
0485 2323 4095 4968 6215 7820 8925
0880 2523 4111 5003 6398 7835 9170
0903 2526 4222 5165 6418 7909 9227
0939 2880 4255 5263 6562 7943 9312
1182 3079 4284 5272 6894 8019 9451
1195 3372 4375 5291 7030 8038 9687
1465 3539 4410 5430 7069 8045 9907
1550 3616 4432 5453 7182 8170 9996
1818 3703 4484 5499 7202 8203
1947 3722 4539 5738 7280 8476
2012 3835 4580 5763 7375 8517
2115 3906 4601 5800 7432 8630
2199 3909 4660 5980 7486 8696

05-07Pg3exHMNWJQEBPR:Layout 1 7/5/23 12:19 AM Page 1



# జగన్ చర్యలతో 'పోలవరం' పనులు ప్రశ్నార్థకం



కేంద్రమంత్రి షెకావత్ వ్యాఖ్యలపై నోరుమెదపని ప్రభుత్వం

టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే 'పోలవరం' పూర్తయ్యేది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిప ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిఉంటే చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు 2020 నాటికి పూర్తయ్యేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నదుల అనుసంధానమనే గొప్ప ప్రక్రియ పూర్తికావటంతోపాటు, గోదావరి జలాలతో ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలమై ఉండేదని అన్నారు. జగన్‌రెడ్డి సిఎం కావటమే పోలవరంకు శాపంగా మారిందని అన్నారు. సిఎం ధనదాహం, చేతగానితనం, అసమర్థత పోలవరానికి గ్రహణాలుగా దాపురించాయని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగమైన గైడ్ బండ్ కుంగిపోవటంపై కేంద్ర జలవనరులశాఖ మంత్రి గజేంద్ర షెకావత్ ఏపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రి పోలవరం నిర్మాణంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రం పరువు ప్రతిష్టలను మంటగలిపిన జగన్‌రెడ్డి చేతగాని పాలనకు దర్పణంగా నిలిచాయని అన్నారు.. పోలవరం రిటైనింగ్ వాల్ మొత్తం ఎలా కుంగింది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ జాయింట్స్ లేకుండా నిర్మించాల్సి ఉంటే,, జాయింట్స్‌తో ఎందుకు నిర్మించారు?..ఎగువ కాపర్‌డ్యామ్ నుంచి నీరు ఎందుకు లీక్ అవుతోంది? గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ ఫైలింగ్ ఎందుకు సక్రమంగా జరగలేదన్న కేంద్ర ప్రభుత్వ ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. నాలుగు నెలల్లో పూర్తి చేయాల్సిన గైడ్‌బండ్ నిర్మాణం, జగన్‌రెడ్డి అసమర్థత, చేతగానితనం వల్ల ఏడాదికిపైగా పట్టిందన్నారు.. గైడ్ బండ్ నిర్మాణ సమయంలో భూమిలో వచ్చిన అంతర్గత మార్పుల వల్లే అది కుంగిపోయిందని నిపుణులు చెప్పటం జగన్‌రెడ్డి పోలవరం నిర్మాణానికి శాపంగా మారారు అని అనటానికి నిదర్శనం అన్నారు. పోలవరం ప్రాజెక్టు అనేది అత్యంత క్లిష్టమైన, కీలకమైన ప్రాజెక్టు అని అన్నారు. దానిలో పనులు చేయాలంటే ప్రతిసీజన్‌లో జరిగే మార్పులను బట్టి ముందుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా జగన్‌రెడ్డి తొలినాళ్లలో అర్థాంతరంగా ప్రాజెక్టు పనులు ఆపివేయటమే పెద్ద తప్పు అని అన్నారు.. ఒకే పనిని రెండు ఏజన్సీలను నియమిస్తే జరిగే పనులకు ఎవరు బాధ్యత వహిస్తారని పిపిఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ) ప్రశ్నించినా వినకుండా జగన్‌రెడ్డి ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. ప్రాజెక్టు పనులు చేస్తున్న సంస్థలనుకాదని, రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడి 2019 జూలై 29న నవయుగ సంస్థను తర్వాత వెంటనే జర్మనీ సంస్థ బేకమ్ ఇన్ ప్రా ప్రాజెక్ట్స్ సంస్థను టర్మినేట్ చేశారన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, పనులు చేస్తున్న సంస్థలను పక్కన పెట్టడంతోపాటు అధికారులెవరూ ప్రాజెక్టు ప్రాంతంలో లేకపోవటంతో ఎగువ నుంచి వచ్చిన వరదను నియంత్రించేవారు లేకపోవటంతో డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిందని అన్నారు.. డయాఫ్రమ్ వాల్ పైన ఉన్న ఎగువ కాపర్ డ్యామ్ పనులు తెదేపా ప్రభుత్వంలోనే 80శాతం పూర్తయ్యాయని ఆయన గుర్తుచేశారు. మిగిలిన 20శాతం పనుల్ని 2020 నాటికి జగన్ ప్రభుత్వం పూర్తిచేయించలేకపోవటంతోనే డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని ఐఐటి హైదరాబాద్ నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికను బయటకు పొక్కనీయకుండా చేసిన జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు 2021జూన్ నాటికి, 2022 జూన్‌కి మొత్తం ప్రాజెక్టు పూర్తిచేస్తామని చెప్పటం ప్రజల్ని వంచించడం కాదా అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్ర మంత్రి షెకావత్ వ్యాఖ్యలపై సిఎం ఏం సమాధానం చెబుతారని నిమ్మల ప్రశ్నించారు.

# మేల్‌ఛాట్ వస్త్రం, అభిషేకం టిక్కెట్ల పేరుతో భక్తులకు బురిడీ

## దళారీపై కేసు నమోదు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి వైఖానస ఆగమోక్తంగా జరిపించే వారపుసేవల్లో శుక్రవారం రోజు నిర్వహించే మేల్‌ఛాట్‌వస్త్రం, అభిషేకం సేవలు ఎంతో విశిష్టమైనవి. ఈ సేవలకు సంబంధించి టిక్కెట్లు దొరికితే ఆ భక్తుల జీవితం ధన్యమైనట్లేనని భావిస్తుంటారు. ఇలా ఎన్టీఆర్‌జిల్లా జి.కొండూరుకు చెందిన విజయకుమార్ మరో ముగ్గురు భక్తులు ఆన్‌లైన్‌లో దళారీ లలిత్‌కుమార్ అనే అతనిని సంప్రదించారు. అతను భక్తులతో మాట్లాడి గత శుక్రవారంరోజున మేల్‌ఛాట్‌వస్త్రం సేవ టిక్కెట్లు ఇప్పిస్తానని నమ్మించాడు. నలుగురు భక్తులకు 1.04లక్షల రూపాయల పైగా నగదు డిమాండ్ చేశాడు. ఈమొత్తాన్ని ఆన్‌లైన్‌లో డిజిటల్ పేమెంట్ చేస్తే సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని నమ్మబలికాడు. అయితే భక్తులు తొలివిడతగా 65 వేల రూపాయలు నగదును లలిత్‌కుమార్‌కు పంపారు. ఆ మొత్తం తీసుకున్న దళారీ భక్తులకు తిరిగి సమాచారంగానీ, సమాధానం గానీ ఇవ్వలేదు.పైగా భక్తులు స్వామివారి సేవకుగత శుక్రవారం వస్తే ఫోన్‌స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో చేసేది లేక భక్తులు మోసపోయామని గుర్తించి మంగళవారం తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2టౌన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. తాజాగా ఓ కార్పొరేషన్ ఉద్యోగి భక్తులను మోసంచేసి 300 రూపాయలు దర్శన టిక్కెట్ల పేరుతో ఎలాంటి టిక్కెట్లు లేకున్నా నలుగురు భక్తులను దర్శనానికి పంపు తుండగా టిటిడి విజిలెన్స్‌వింగ్ అదికారులు పట్టుకున్నారు. నకిలీ టిక్కెట్లు తో భక్తులను దర్శనానికి కార్పొరేషన్ ఉద్యో గులుపంపుతున్నట్లు గుర్తించారు. దీంతో ఒప్పంద సిబ్బం దిని విజిలెన్స్‌వింగ్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# బెయిల్ కోసం సుప్రీంకు వెళ్లండి

## కోడికత్తి కేసులో నిందితునికి సూచించిన విజయవాడ ఎన్‌ఐఎ కోర్టు

**విజయవాడ,జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై ఆయన ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో కోడికత్తి హత్యాయత్నం కేసుపై విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు శ్రీనివాస్ ఎన్ఐఏకోర్టును తన న్యాయవాది ద్వారా అభ్యర్థించాడు.దీనిపై కోర్టు స్పందిస్తూ నిందితుడు బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించింది.గతంలో శ్రీనివాస్‌కు ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన బెయిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుల వాదనలన్నింటిని లిఖితపూర్వకంగా దాఖలు చేయాలని సీఎం జగన్‌తరపు న్యాయవాదిని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల11కు వాయిదా వేసింది.తన కేసులో విచారణ జాప్యాన్ని నిరసిస్తూ జైల్లోనే దీక్ష చేపడతామని నిందితుడు శ్రీనివాసరావు తెలిపాడు. ఈనెల 11నుంచి దీక్షను ప్రారంభిస్తానని తెలిపాడు.జగన్ ఎన్నికల ప్రచారానికి వెళ్లే కార్యక్రమంలో భాగంగా 2018లో విశాఖ విమానాశ్రయంలో ఉండగా ఆయనపై కోడి కత్తి శ్రీనివాసరావు దాడి చేసారు.ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది.ఘటనా స్థలంలోనే పట్టుబడిన నిందితునిగా వున్న శ్రీనివాస్‌కు దాదాపు గత ఐదేళ్లుగా బెయిల్ లభించడంలేదు.

# 'అల్లూరి' మనకు స్ఫూర్తి: విజయసాయిరెడ్డి

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



మంగళవారం వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజుఅని అన్నారు. ఆయన చేసిన పోరాటం చరిత్ర పుటల్లో సువ ర్ణాక్షరాలతో లిఖించా లని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, జాతీ య ప్రధాన కార్య దర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు జయంతి వేడుకలను వైకాపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. పార్టీ నేతలు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, వరదు కల్యాణి తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎంతో ఘనచరిత్ర కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరిని తరతరాలవారు స్మరించుకునేలా సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టటం జరిగిందన్నారు. అల్లూరి స్ఫూర్తితో, ఆదివాసీల హక్కులని కాపాడటంలోనూ, వారికి అన్నిరకాలుగా అండదండలు అందించటంలో వైకాపా ప్రభుత్వం ముందుగా ఉందన్నారు.గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామని, వారి ఆధీనంలోని పోడు భూముల వ్యవసాయాన్ని ఎవరూ ఆటంకపరచకుండా వ్యవసాయ పట్టాలను ఇచ్చామన్నారు.. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.. అల్లూరిగారి లాంటి కారణజన్ములు చాలా అరుదుగా పుడతారని, అలాంటివారిని స్మరించుకోవటం మన అదృష్టమని అన్నారు. డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, అల్లూరి వింటేనే ప్రతిఒక్కరిలో పోరాట స్ఫూర్తి రగులుతుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి 126వ జయంతి సందర్భంగా ఆయన్ని తలచుకోవటమే తెలుగు వారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నట్టుగా మనం భావించాలని అన్నారు. అల్లూరి త్యాగాలకు ప్రత్యేకస్థానం ఉందన్నారు.కార్యక్రమంలో బాపట్ల ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, పార్టీ ఎస్టీ విభాగ అధ్యక్షుడు హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటస్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం నింపిన వీరుడు 'అల్లూరి'

మన్యంవీరుని త్యాగాలను విస్మరించిన వైఎస్సార్సీ ప్రభుత్వం

టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వర్ల రామయ్య తదితరులు

**అమరావతి, జులై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి చిత్రపటానికి పార్టీనేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి తన పోరాట స్ఫూర్తితో మన్యం ప్రజలను చైతన్యం చేసిన వీరుడు అల్లూరి అని కొనియాడారు.. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం నిర్వహించకపోవటం తెలుగు ప్రజలను తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.. మహాత్మాగాంధీ చేతనే ఘనంగా కొనియాడబడిన పోరాట యోధుడి పటిమను, త్యాగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని వర్ల రామయ్య దుయ్యబట్టారు. అల్లూరి విషయంలో సిఎం చారిత్రక అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యవైఖరి వెల్లడిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో విజయవాడలో మంగళవారం సాయంత్రం అల్లూరి జయంతి సంగతి తెలుసుకుని హడావుడిగా సిఎం కలెక్టర్లకు ఫోన్‌చేసి కంటితుడుపుగా అల్లూరి జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించటం జరిగిందన్నారు. అల్లూరి 125వ జయంతి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధానిమోడీ సమక్షంలో భీమవరంలో జరిగిందని, కానీ, ముగింపు సభ హైదరాబాద్‌లో జరగటం ఆ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై నివాళులర్పించారని అన్నారు.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ముఖ్య నాయకుడు అల్లూరి అని అన్నారు. అలాగే బ్రిటీషుపాలకులపై తిరుగుబాటు చేసిన మొట్టమొదటి నాయకుడు అని అన్నారు. కాగా సిఎం జగన్ జోక్యంచేసుకుని అల్లూరి జయంతి ముగింపు సభ కూడ మన్యం జిల్లాలో ఏర్పాటు చేసి ఉంటే అల్లూరికి నిజమైన నివాళి అయ్యేదన్నారు. మన సిఎం లోపం తెసుకుని తెలంగాణ సిఎం ఈ అల్లూరి జయంతి ముగింపు సభ నిర్వహించే అవకాశాన్ని దక్కించు కున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ అల్లూరి కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తి ఢీకొన్నారని అననఆనరు. ఆయన పుట్టుకతో క్షత్రియుడు అయినా, మన్యం ప్రాంతంలో గిరిజనులు పడుతున్న బాధలను చూసి చలించిపోయి బ్రిటీషు నాయకుల గుండెల్లో నిద్రపోయారన్నారు. గిరిజనులకు బ్రిటీషు సామ్రాజ్యం నుంచి విముక్తి కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, పార్టీ నాయకులు పివి రమణ, పారా రామకృష్ణ, పరుచూరి కృష్ణ, దేవినేని శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# యేడాదికి మోక్షం!

## రూ.2.07కోట్లతో నూతన మండపం నిర్మాణానికి శ్రీకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల పాపవినాశనం మార్గంలో ఎంతో విశిష్టమైన పురాతన పార్వేటమండపం స్థానంలో కొత్తగా అధునాతన మండపం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఈ పనులు చేపట్టేందుకు గత ఏడాది జులై 11వతేదీ తిరుమలలో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలో నిర్ణయించి ఆమోదించారు. 2.07కోట్ల రూపాయల అంచనాతో పాతమండపం స్థానంలో కొత్తగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించాలని తీర్మానించారు. అయితే ఈ పనులు ఏడాది కాలంలో చేపట్టలేకపోయారు. పాత పార్వేటమండపాన్ని యధాతధంగా కొనసాగిస్తూ వచ్చారు. ఇటీవల టిటిడి అభివృద్ధి పనుల జాబితాలో ఉన్న వాటిని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించి పునః సమీక్షిస్తున్నారు. ఇందులో ఎంతో ప్రాధాన్యత ఉన్న పార్వేటమండపం పనులు కూడా చేపట్టలేదని గుర్తించారు. ఈ పనులు చేపట్టాలని, నాణ్యతతో ఏడాదిలో జరిగే కొన్నిరోజులు జరిగే స్వామివారి కైంకర్యాలకు అనుకూలంగా అధునాతనమండపాన్ని నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు తాజాగా మంగళవారం ఉదయం మొదలయ్యాయి. ఇప్పటికే పురాతనంగా ఉన్న పార్వేటమండపాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్తమండపం 2.07కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు పనులు మొదలుపెట్టారు. సాధారణంగా కలియుగంలో శ్రీనివాసుడు కనుమపండుగ మరుసటిరోజు వేటకు వెళ్ళడం ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పార్వేటమండపం లోనే తిరుమల ఆలయ అర్చకులు, అధికారులు ఆనవాయితీగా జరిపిస్తారు. అంతేగాక ప్రతి ఏటా కార్తీకమాసంలో వనభోజన కార్యక్రమం కూడా ఈ పరిసరాల్లోని ఉసిరిచెట్ల నడుమ పార్వేటమం డపంలోనే వేదోక్తంగా కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో జరిపిస్తారు. దీంతో ఈ మండపం ప్రాశస్త్యం సంతరించుకుంది. ఈ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చూడనున్నారు. ఇందుకోసం నూతన మండపాన్ని నిర్మించే పనుల కోసం చరిత్ర చెరిగిపోకుండా రాతిస్తంభాలను సిద్ధం చేశారు.

# 11న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

అష్టదళపాదపద్మారాధన సేవ రద్దు

10న విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలుస్వీకరించరు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వతేదీ సోమవారం జరిగే ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 11వతేదీ మంగళవారం ఆలయంలో"కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం"నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6గంటలకు ఒక మహాయజ్ఞంలా జరిగే ఈ కార్యక్రమం సుమారు ఐదుగంటల పాటు కొనసాగుతుంది. తిరుమంజనం కార్యక్రమం సందర్భంగా 11వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తారు. ముందురోజు 10వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తే అనుమతినిస్తారు. ఉదయం ఆలయం లోపల మూలవిరాట్టును తెల్లనివస్త్రంతో కప్పి ఆలయంలోపల ఉప ఆలయాలు, బంగారు వాకిలి, ఆనందనిలయం పరిసరాలు, మహాద్వారం వరకు సుగంధద్రవ్యాలు కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. అనంతరం ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం12గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా 11వతేదీ ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. సంవత్సరంలోనాలుగుదఫాలు ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. ఆణివార ఆస్థానం,ఉగాది ఆస్థానం, బ్రహ్మోత్సవాలు,వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం చేపడతారు.

## 17న ఆపదమొక్కులవాడికి 'ఆణివార ఆస్థానం'

సాయంత్రం పుష్పపల్లకి,ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం"ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం ఈనెల 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. 17వతేదీ సోమవారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(17-07-23): అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL4490174, 4542192. అమలాపురం; P5T2GOL4406087, 4490291, 4490169, 4490656, 4490504. అనకపల్లి; P570GOL4463809, 4464209, 4463877, 4598317. అనంత్‌పూర్; P567GOL4412894, 4456130, 4520067, 4524472. చీరాల; P6R9GOL4421224, 4429121, 4437298, 4455324, 4510666, 4523639, 4530335. కడప P583GOL4571398. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL4399916, 4499660. ద్వారకానగర్ జీఎల్; PI52GOL4524299, 4600057, 4609325, 4627706. ఏలూరు; P566GOL4422780, 4422961, 4422871, 4422823, 4422708, 4436736, 4438913, 4449527, 4563709, 4574711, 4574837, 4600526, 4631815. గుడివాడ; P563GOL4436345, 4596441. గూడూర్; P5N7GOL4549320, 4623014. (18-07-23): గుంటూర్; P443GOL4484224. గుంటూర్; P443GOL4484224, 4519589, 4605400. హెచ్‌బి కాలోని జీఎల్; PI58GOL4402808, 4480419. హిందూపూర్ P4J6GOL4499134. జంగారెడ్డిగూడెం; PU29GOL4402622, 4421416, 4428207, 4429474, 4436294, 4457255, 4456163, 4479689, 4529944, 4541044, 4564874, 4581525. కాకినాడ; P469GOL4491686, 4540030. కంచర పాలెం జీఎల్; PI54GOL4400104, 4416215, 4440493, 4542720, 4552634, 4570409, 4601094. కాసీబుగ్గ; P6X9GOL4440256, 4440054, 4564502. కొత్తపేట గుంటూర్; P73FGOL4399170, 4502233, 4499228. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL4408076, 4428833, 4429171, 4457045, 4466892, 4466607, 4466449, 4508753, 4541976, 4552029, 4564187, 4566016, 4571051, 4570998, 4570952, 4571211, 4571647, 4604857, 4619031, 4618225, 4628537, 4632913. కర్నూల్; P482GOL4529103, 4528935, 4549137, 4564508. మదనపల్లె; P6Q8GOL4529237. (19-07-23): మధురవాడ జీఎల్; PI93GOL4403200. మధురవాడ జీఎల్; PI93GOL4403200, 4455224, 4584088. మార్కాపూర్; PW03GOL4413732, 4428583, 4428755, 4428489, 4428663, 4564491, 4583145, 4622923. మర్రిపాలెం జీఎల్; PI94GOL4436869, 4480598, 4564383, 4563352, 4628539. నంద్యాల్; P4J5GOL4437288, 4445590, 4459377, 4459141, 4459225, 4519474, 4549620, 4549683, 4549756, 4549494. నరసారావుపేట; P6W7GOL4520928, 4521088, 4570521. నెల్లూర్; P468GOL4439522, 4484534, 4503388, 4501247, 4501209, 4541422, 4548282, 4548238, 4570802, 4583469, 4628583. నెల్లూరు జీఎల్; P19IGOL4398961, 4406187, 4423552, 4427250, 4439842, 4448973, 4446215, 4464966, 4464898, 4464856, 4475918, 4475973, 4476000, 4475725, 4482758, 4524487, 4525001, 4524142, 4523975, 4523647, 4549403, 4589083, 4627210. కొత్త గాజువాక జీఎల్; PI53GOL4483762, 4561513. పాత గాజువాక జీఎల్; PB47GOL4413024, 4415610, 4415758, 4412308, 4423899, 4431673, 4448840, 4454646, 4465865, 4523306, 4534808, 4535346, 4534632, 4534958, 4544818, 4563940, 4571783, 4582244, 4587988. ఒంగోలె; P564GOL4421990, 4422084, 4489574, 4487571, 4488664, 4504451, 4530021, 4597704, 4630574. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL4440377, 4599701, 4620603, 4620492. పెందుర్తి జీఎల్; PI92GOL4406073, 4415849, 4419773, 4420060, 4440400, 4448873, 4459375, 4466197, 4471941, 4489902, 4488331, 4530033, 4540964, 4551774, 4566236, 4571834, 4592886, 4605023, 4612869, 4618915, 4627620, 4627703. (20-07-23): రైల్వే కోడూరు; PW04GOL4520629. రాజమండ్రి; P467GOL4421508, 4483008, 4630373. రాజాం; PU36GOL4522272. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL4458285. రాయచోటి; P6Y3GOL4436266, 4455483, 4455539, 4463674, 4498976, 4523445, 4548063, 4564396, 4561370, 4573534, 4592265, 4592154, 4596670, 4620307. శ్రీకాకుళం; P525GOL4406999, 4406951, 4406872, 4407051, 4414566, 4474772, 4512796, 4562257, 4562081, 4570709, 4588795. శ్రీకాళహస్తి; PX96GOL4474418, 4582846, 4589454, 4623106. శృంగవరపు కోట; P25WGOL4411986, 4439059, 4455573, 4503405, 4503064, 4503310, 4540650. సూళ్లూరుపేట; PT47GOL4399887, 4455821, 4521127, 4606590, 4606508. తాడిపత్రి; P6F5GOL4499534, 4499658. తణుకు; P6I4GOL4436642, 4436552, 4483327, 4481741, 4561039, 4588986. తెనాలి; P5L0GOL4401712, 4399737. (21-07-23): తిరుపతి; P442GOL4400439. తిరుపతి; P442GOL4400439, 4400714, 4400879, 4400064, 4400552, 4448813. తుని; P6I3GOL4399922, 4463054, 4491359, 4530226. విజయవాడ; P409GOL4398993, 4399026, 4508347, 4513412, 4510507, 4513632, 4513770, 4542571, 4549625, 4575908, 4592549. విజయవాడ అడిషనల్; PA76GOL4430525, 4438138, 4457693, 4509610, 4549672, 4549589, 4583513, 4604901. వైజాగ్; P408GOL4401838, 4400448, 4399161, 4413871, 4435860, 4464737, 4483484, 4501837, 4520272, 4521056, 4552039, 4565067, 4561115, 4573346, 4591068, 4592039, 4600980, 4600725, 4605860, 4620320, 4623371, 4628279, 4628293, 4630924. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL4403785, 4413754, 4430295, 4454673, 4458230, 4490385, 4490950, 4542679, 4549387, 4566275, 4573093, 4598033, 4605930, 4607794, 4608610, 4628359, 4631368. విజయనగరం; P470GOL4436640, 4448321, 4472293, 4474150, 4492080, 4504154, 4502357, 4511172, 4522034, 4534476, 4552315, 4562482, 4562370, 4562399, 4561593, 4571040, 4583767, 4592207, 4617861.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


ఏ సమస్యనైనా ఎదుర్కోగలవాడు మేధావి.

-కార్లైల్

# అడ్రస్సులేని రహదారి భద్రత!

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధిమార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలని అందరికి తెలిసిందే. మరీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నామేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు,లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు, పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామని ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. తాజాగా మొన్న శనివారం తెల్లవారుజామున మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్నది. బుల్దానా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో ఇరవైఐదు మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగ్‌పూర్ నుంచి పూణెకి ముప్పైమూడు మందితో బయలుదేరిన బస్సు పింపల్‌ఖూటా వద్ద జాతీయ రహదారిపై స్తంభాన్ని డివైడర్‌ను ఢీకొన్న బస్సు బోల్తాపడిపోయింది. నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తప్పించుకునే అవకాశం లేకుండాపోయింది. ఇరవై ఐదు మంది సజీవదహనం కాగా అందులో పదకొండు మంది పురుషులు, పద్నాలుగు మంది మహిళలు ఉన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలి మాంసం ముద్దలుగా మిగలడంతో డిఎన్ఎ పరీక్షల ద్వారానే గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రమాదానికి అతి వేగంతో పాటు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెలుగుచూసినట్టు తెలిసింది. ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఐదులక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ప్రైవేట్ వాహనాల వేగాన్ని నియంత్రించాలని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ అభిప్రాయ పడ్డారు. ప్రమాదాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాకరే ప్రస్తుత పాలకులపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ప్రమాదం గూర్చి మరవక ముందే మంగళవారం మహారాష్ట్రలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో పదిమంది మృత్యువాత పడ్డారు.ముంబాయి ఆగ్రా జాతీయ రహదారిపై ధులేజిల్లా పలస్నేర్ గ్రామసమీపంలో ఒక ట్రక్‌కు బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి కార్లు బైకులపైకి దూసుకుపోవడంతో పదిమందివరకు మరణించగా మరో అరడజనుమంది గాయపడ్డారు.అలాగే తెలంగాణలో మంగళవారం జరిగిన ప్రమాదాల్లో ఆరుగురుమరణించారు. దేశంలో ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతుండడం అందులో అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదంవల్లనే జరుగుతున్నాయని నిపుణల అధ్యయనాల్లో తేలింది.కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల ఈప్రమాదాలు జరుగుతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యం షాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టం. ఒకరుకాదు, ఇద్దరుకాదు పదులు, వందలు కాదు ఏటా వేలసంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటు తీర్చలేం, పూడ్చలేం. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈ ప్రమాదాల నివారణలో పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడం లేదేమోననిపిస్తున్నది. గంటకు రెండు వందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించిన అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. కానీ అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. యేటా ప్రపంచంలో రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో లక్షాయాభైవేల మందికి పైగా చనిపోతున్నారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలుగుతున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావడమే కాదు సమర్థవంతంగా అమలు చేయడంతో కొంతవరకు ప్రమాదాలు నివారించగలిగాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలు చేయడమేకాదు అవి అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. మానవతాదృష్టితోనైనా ఈ ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇంకా ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది ప్రాణాలు అర్థాంతరంగా ముగియక తప్పవు.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

# అంతరాలు తొలగించే విద్య అవసరం

**ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.**



తండ సదానందం

విద్యా వికాసంతోనే పురోగమనాభివృద్ధి జరుగుతుంది. దేశ ప్రగతికి సాధనం విద్య. అభివృద్ధిని సాధించిన దేశాలే నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి చెందిన దేశమంటే అక్కడ విద్యాభివృద్ధిని సాధించినట్లే. విద్యకు అధిక నిధులు కేటాయించి అందరికీ సమాన విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవడం మూలంగానే ప్రగతి పథంలో పయనించడానికి మార్గం సుగమమైంది అని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలలో నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, కెనడా, అమెరికా దేశాలలో సైతం అత్యుత్తమ విద్యా విధానం అమల్లో ఉంది. అంతరాలు లేని విద్యను ప్రజలందరికీ ఒకే రకమైన విద్యను నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నాయి. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినను అందరికీ అంతరాలు లేని విద్య అందుబాటులోకి రాలేదు. రకరకాల విధానాలు రకరకాల పద్ధతులతో కూడిన విద్య ధనవంతులకు ఒకరకమైన విద్యఅనగా నాణ్యమైన విద్య, పేదలకు ఒకరకమైన విద్య అనగా నాసిరకం విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యావిధానాలు మారుతున్నాయి. వాటి అవసరాలకు, ఆలోచనలకు అనుగుణంగా మారడం వల్ల విద్య సమాజ అభివృద్ధికి దోహదపడటం లేదు. సమాజ హితం, సంక్షేమం కోసం విద్యావిధానాలు రాలేదు. ఇప్పటికీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగంగానే, విద్య పాలకవర్గాలకు ఉపయోగపడేవిధంగా మిగిలిపోయింది. పరిపాలన సౌలభ్యం కోసం వలస పాలకులు మెకాలే విద్యావిధానం తెచ్చి అమలు చేయడం జరిగింది. అధికార మార్పిడి జరిగిన తర్వాత దేశంలో కొంత మేరకు నాణ్యమైన విద్యను అందించాలని మొదటి తరం పాలకులు తాపత్రయపడ్డారు. తర్వాత ముఖ్యంగా ఆర్థిక సంస్కరణలు అమలైన తర్వాత ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంచిపోషించే విధంగా ప్రయత్నాలు శరవేగంగా జరిగాయి. నేటి పరిస్థితుల్లో విద్య లాభసాటి వ్యాపారంగా మారి,కార్పొరేట్ విద్య మూడుపువ్వులు ఆరు కాయలుగా బలంగా పునాదులు వేసుకుంది. ఫలితంగా ఎన్నో దురావస్థలు మొదలయ్యాయి.భావితరాల బాల్యాన్ని, వారి అమూల్యమైన జీవితాలను చిదిమేస్తున్నాయి. మార్కెట్లో వస్తువులను ఆకర్షించడానికి ఎలాగైతే మాయాజాల పద్ధతులను ఉపయోగిస్తారో విద్యలో కూడా వాటిని ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలలో చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారు అనే విధంగా వ్యవస్థను రూపొందించి, చదివిస్తే అందులోనే చదివించాలని ప్రజల మనసుల్లో విషబీజాలు మొలకెత్తింపచేసిఉన్న అరకొర ఆస్తులను తెగనమ్మి విద్యకు అధికంగా ఖర్చు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు సతమతమవుతుండగా, మరోపక్క ఇష్టంలేని చదువులతో,రకరకాల పరీక్షలలో మార్కులు తెచ్చుకోలేక, అటు తల్లిదండ్రుల ఆశయాలు, నమ్మకాలను నిలబెట్టుకోలేక తనువులు చాలిస్తున్న విద్యార్థులు అనేకం. ఇలాంటి విషాద సంఘటనలు లేని రోజులు లేవు. ప్రాణాలను పణంగాపెట్టే ఇలాంటి విద్యావిధానం మరి ఎక్కడ ఉండదు. ఉండకూడదు. భావితరాలు బలయ్యే విధానం ఎందుకు? ఇలాంటి దుర్మార్గపు విధానాన్ని అంతమొందించడానికి పాలకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కానీ ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అలాంటి చర్యలు మచ్చుకైనా కూడా కనపడవు.రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాల చట్టాల ప్రకారం సమాన విద్య, నిర్బంధ ఉచిత విద్య, శాస్త్రీయ విద్య, అందరికీ అందించాలనే నిబంధనలను తుంగలోతొక్కి ప్రైవేటీకరణ కార్పొరేషన్ విధానాలకు వత్తాసుపలుకుతూ, విద్యను అలక్ష్యం చేయడం దేశ ప్రగతికి నిరోధం. ప్రభుత్వమే రకరకాల సంస్థల, పద్ధతుల పేరిట విద్యను అందించడం అభ్యంతరకరం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్,జనరల్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్,



బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ, ఏకలవ్య, ఆదర్శ పాఠశాలలు,కస్తూరిబా గాంధీ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సింగరేణి, సైనిక్‌స్కూల్స్, రైల్వే స్కూల్స్ వంటి వాటిని ప్రభుత్వరంగంలో నిర్వహిస్తుండగా, మిషనరీ స్కూల్స్, సరస్వతి విద్యామందిర్, టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటి ఫౌండేషన్, మెడికల్ ఫౌండేషన్ పేరిట పలు రకాల పాఠశాలలు ప్రైవేట్‌రంగంలో నిర్వహిస్తున్నారు. వీటన్నింటిలో ఒకే రకమైన విద్య, ఒకే రకమైన బోధన ఉండదు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే చట్టం, ఒకే ఆలోచన, ఒకే అభిప్రాయం, ఒకే జెండా, ఒకే పార్టీ ఇలా ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ ప్రస్తావనతో ముందుకు సాగుతున్న నేటి కేంద్రప్రభుత్వం అందరికీ ఒకే విద్యావిధానం ఉండాలని కోరుకోకపోవడంలో మతలబ్‌ఏమిటో?వ్యాపార సంబంధాలలో విదేశీ వ్యవహారాల సంబంధాలలో అంటకాగుతున్న అమెరికా దేశంలో కూడా ఒకే విద్యావిధానం అది ప్రభుత్వం రంగంలోనే ఉండడం విశేషం.అక్కడ 87శాతం పిల్లలు ప్రజాధనంతో నడిచే ప్రభుత్వస్కూల్లోనే చదువుతున్నారు. ఇతర దేశాల కంటే అమెరికాలో ఒక్కో విద్యార్థిపై పెట్టే ఖర్చు చాలా ఎక్కువ. సగటున యేడాదికి ఒక విద్యార్థిపైసుమారు 14,840 డాలర్లు అనగా మన కరెన్సీలో 12లక్షల 17వేలు, కాగా మన దేశంలో ఒక్కో విద్యార్థిపై కేవలం 8297 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ఈ విషయం ఇటీవల అమెరికాను పర్యటించిన పాలకపెద్దలకు తెలియందికాదు. పలు విషయాలలో ఆ దేశాన్ని అనుసరిస్తున్న విద్యావిధానంలో మాత్రం అనుసరించకపోవడం శోచనీయం. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొన్ని రకాల పాఠశాలలో నాణ్యమైన విద్యను, అన్ని రకాల భౌతిక మౌలిక వసతులను సమకూర్చ ప్రయత్నం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మారుమూల పల్లెల్లో ఉన్న సర్కారు బడులపై శీతకన్ను వేయడం విద్యనుపేదలకు దూరం చేయడమే.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 26వేల 65 సర్కార్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రెండేళ్ల కిందట 7289.54 కోట్లతో మూడు దశలలో పాఠశాలల అభివృద్ధి చేస్తామని ఎక్కువ మంది పిల్లలు చదివే 9123 బడులను ఎంపిక చేసి 3497.62 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించి 2022-23 విద్యాసంవత్సరానికి కేవలం 299.33కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ యేడాదికి మండలానికి రెండు స్కూళ్ల మాత్రమే అభివృద్ధి చేస్తామని పూర్తిస్థాయిలో చేయలేకపోవడం చేసిన పనులకు సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో పనులన్నీ మధ్యలోనే ఆగిపోవదంతో పాఠశాలలో చదివే విద్యార్థినీలు మూత్రశాలలుమరుగుదొడ్లు లేక నానాఅవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పులపాలై శ్రమకు తగ్గఫలితం కనీసం రోజువారి కూలీ కూడా గిట్టుబాటుకాక నాణ్యమైనభోజనం అందించడంలో అనేకఅవరోధాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులలో నూటికి అరవై శాతం పైగా అర్థాకలితో వచ్చే పౌష్టికాహారం ఎరుగని పిల్లలే ఉంటారు.పాఠశాలల్లోనే కాదు అన్నిరకాల ప్రభుత్వసంస్థల హాస్టల్‌లో యూనివర్సిటీలలో నాణ్యమైన,శుచికరమైన భోజనం అందించకపోవంతో తరచుగా ఆయా విద్యార్థులు హాస్పిటల్స్ బారినపడి తీవ్రఅనారోగ్యానికిగురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలుఅనేకం, ఎన్నో అనుభవంలో ఉన్నాయి.అలాగే నేడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే అన్నిరకాల విద్యాసంస్థలలో ప్రాథమికస్థాయినుండి యూనివర్సిటీ స్థాయి వృత్తిపరమైన మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రతిష్టాత్మకమైన కోర్సులకు చెందిన కళాశాలలో సైతం బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలుఎక్కిరిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందక విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా నిర్వీర్యం అవుతుంది. పాఠశాల విద్యాశాఖలో 24వేల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.వీటికితోడు రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ల కింద 5117 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం, విద్యాసంవత్సరం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్స్ ఈ సంవత్సరం నుంచి అందచేస్తామన్న నోటుపుస్తకాల పంపిణీకూడా జరగలేదు. దీంతో జూన్ నెలలో కావలసిన సిలబస్ ప్రారంభంకాకపోవడం ఇబ్బందికరం. ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక,రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.●

# సిలికాన్ ఇండియా కలలు సాకారమయ్యేనా?

బి. మధుపాళి

సెమికండక్టర్, కంప్యూటర్, మైక్రో లేదా ఇంటిగ్రేటెడ్ చిప్స్ రూపంలో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఐసిటి ఉపకరణాల ముఖ్య భాగాలుగా ప్రపంచ మానవాళి ముందు మరో అద్భుత ప్రపంచాన్ని నిలుపుతున్నాయి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవంతో దేశ సరిహద్దు రేఖలు చెరిగిపోయి,దూరాలు అర్థరహితం కావడంతో భూగోళం ఓ కుగ్రామంగా మారిపోవడం చూస్తున్నాం. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం తిష్టవేసింది. డిజిటల్ అంతర్జాలవలలో ప్రపంచ నలుమూలలు అనుసంధానించబడ్డాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణానికి మెదడుగా కంప్యూటర్ సిలికాన్ చిప్ పనిచేస్తుంది. ఆధునిక డిజిటల్ ప్రపంచానికి గుండెకాయగా సెమికండక్టర్ చిప్స్ పేరు పొందాయి. నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక యుగంలో సెమికండక్టర్ చిప్స్ రూపంలో సమాచారాన్ని నిల్వ ఉంచడం ఆప్తులతో ప్రేమల్ని పంచుకోవడం (కమ్యూనికేషన్ చిప్స్)వేకువనే నిద్ర లేవడం (లాజిక్ చిప్స్)నిద్రించినప్పుడు అవయవాల పర్యవేక్షణ (సెన్సార్ చిప్స్)చేయడం లాంటి పలుఅంశాలతో సెమికండక్టర్ చిప్స్ బహువిధాలుగా మన జీవనశైలిలో తెలియకుండానే భాగం అయ్యాయి. ప్రపంచంలో ఏ భాగంలో ఏ సమయంలో పయనించినా మనకు సుస్పష్టంగా దారిని చూపగల గూగుల్ మ్యాప్‌లు మానవాళికి ఎంతో మేలు చేస్తున్నాయి. చిప్స్‌లో అంతర్భాగంగా ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పొరలు సిలికాన్ ఉపరితలంపై ఏర్పడి ఉంటాయి.సమాచార నిల్వ,సమాచార ప్రసారం, వేగంగా డేటాను విశ్లేషించడం లాంటి ముఖ్య విధులను సెమికండక్టర్ చిప్స్ నిర్వహిస్తూ, నేటి డిజిటల్ విప్లవానికి కారణమవుతూ ఐసిటి వ్యవస్థలకు పునాదులుగా మారుతున్నాయి. ఆధునిక డిజిల్ ప్రపంచంలో అర్థవాహక చిప్స్ హీరోలుగా అగ్రభాగాన నిలుస్తున్నాయి.ముఖ్యంగా సెమికండక్టర్ చిప్స్ లాజిక్, మెమోరీ చిప్స్ అనబడే రెండు రకాలు ఉంటాయి.ప్రతి ఎలక్ట్రానిక్ ఉపకరణంలో ఈ రెండు రకాల చిప్స్ అవసరం అవుతాయి.ప్రాసెసర్స్, గ్రాఫిక్ కార్డులు లాంటివి లాజిక్ చిప్స్‌కు ఉదాహరణలు కాగా ర్యామ్, యస్‌డి కార్డులు మెమొరీ చిప్స్‌కు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. 1971లో 4004 ట్రాన్సిస్టర్‌చిప్స్ తయారు చేసిన ప్రపంచం నేడు బిలియన్ల ట్రాన్సిస్టర్లను తయారు చేసేస్థితికి చేరినా డిమాండ్‌కు తగిన ఉత్పత్తులను చేయలేకపోవడం విచారకరమే.కొవిడ్ సమయంలో మానవాళిని ఏకంచేసిన సెమికండక్టర్ చిప్స్‌తో కూడిన స్మార్ట్ ఫోన్, డిజిటల్ టివిలాంటి అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడుకుంటున్నాం. ఆన్‌లైన్ విద్యాబోధనలు, వర్క్‌ఫ్రమ్‌హోమ్, ఇ-వాణిజ్యాలు మన జీవనశైలిలో అనివార్యంగా భాగం కావడంచూశాం. అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తయారు చేసే పరిశ్రమలు తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. అత్యంత చిన్నదైనప్పటికీ చిప్స్ లేకుండా డిజిటల్ ప్రపంచం క్షణం కూడా గడవదు. ఆసియాకు చెందిన తైవాన్, చైనా, దక్షిణ కొరియాల్లోని కంపెనీలు సిలికాన్ చిప్స్‌ను పెద్దఎత్తున తయారు చేయడం జరుగుతోంది.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, యూయస్-చైనా సంబంధాలు చెడిపోవడంతో చిప్స్ కొరత పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిప్స్‌కొరత ఇండియాలో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఈ చిప్స్ కొరతను తీర్చడానికి భారత ప్రభుత్వం స్వదేశీ ఉత్పత్తులను సిలికాన్ ఇండియా ప్రోగ్రామ్స్‌నుప్రోత్సహిస్తున్నది. నేడు రాజస్థాన్, ఆంధ్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో సిలికాన్ ముడి సరుకులు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి సిలికాన్ చిప్స్ తయారీలో స్వయంసమృద్ధిని పొందడం కనీస అవసరం అయింది. ●

# ప్రజావాక్కు



## కోతుల బెడద పరిష్కరించండి

రాష్ట్రంలో కోతుల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ ఊర్లలో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే లాక్కునే సమయంలో వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల మధ్య జనాలు బెంబేలెత్తుతున్నారు. అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరక్కపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొనడానికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచిపెట్టాలి. స్థానికంగా ఆయా గ్రామపంచాయతీల పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకోవాలి. అదే విధంగా అడవుల్లో వాటికి అవసరమైన సరిపడా ఆహారాన్ని సమకూర్చాలి. వాటికోసం ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్‌కోర్టులను పునరుద్ధరించి సక్రమంగా నిర్వహించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్తనిజంగా ఒక శుభవార్త. భావనపాడువద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30 ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996వ సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడా జరిగినా పలు కారణాల వలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది. దీని ద్వారా ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమే కాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రైతుకు కరవైన ఆదరణ

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడంకోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకంచేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్

## అంటురోగాలు షురూ!

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి.వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడంవలన దోమలు,ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు,వైరస్‌లు వృద్ధిచెందుతాయి.వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం, ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్ జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు కూడా ఉంటాయి. చికెన్‌గునియాలో చలితో జ్వరం, వాంతులు, కీళ్లనొప్పులు, శరీరంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనబడతాయి. వర్షాకాలంలో వ్యాధులకు దూరంగా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే పాలు,పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ల తీసుకోవాలి. పిల్లలకు టీకాలు వేయించాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలి.

-డి.జె.మోహన్‌రావు, ఆమదాలవలస, శ్రీకాకుళం

## ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

## ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం,కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్న హడావుడి అంతా ఇంతాకాదు

- మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేరా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

భూగోళంలో ఆరింట ఒక వంతు జనాభా భారత్‌లోనే ఉందనే సంగతి మర్చిపోకూడదని, భారత్ అభివృద్ధి ప్రపంచ అభివృద్ధి అని అమెరికా కాంగ్రెస్‌లో ఇటీవల మన ప్రధానమంత్రి ప్రసంగించారు. భారత్ త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిపోతుందని కూడా అన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌వైపే చూస్తుందని అన్నారు. మనదేశంలో 70శాతం జనాభా పనిచేసే వయసున్న వారు ఉండడం వలన దేశాన్ని యంగ్ ఇండియా అని పిలుస్తున్నారని, యువశక్తి అధికంగా ఉండడం వలన (సగటు భారతీయుని వయసు 28 సంవత్సరాలు)మనదేశం ప్రపంచంలో మొదటిస్థానంలో రావడం మూలాన జనాభా ఉత్పత్తి కారకంగాను, వినియోగకారకంగానూ కూడా ఉన్నందున అగ్రరాజ్యంగా మనదేశం అవతరించేస్తుందని, ఇక ఈ శతాబ్దం మనదేనని భావిస్తున్నారు. మంచిదేగాని మన ప్రజలు ఉద్యోగరీత్యా, ఆదాయాలరీత్యా, విద్య, ఆరోగ్య, లింగ,వర్ణ కుల వివక్ష రీత్యా ఉన్నతమైన ఆర్థిక వ్యవస్థవైపు ప్రజలందరూ పాల్గొని ఆనందంగా ఉండే విధంగా భారత్ మెరిసిపోతుందా అనేది ఇప్పుడు ఉండే పరిస్థితుల రీత్యా పరిశీలించాల్సిందే! ఎందుకంటే ఉద్యోగం లేదా పనిచేసే వయసు 15-64 సంవత్సరాలు అనుకుంటే అలాంటి వాళ్లు 92.5 కోట్ల మంది ఉన్నారు. వీళ్ల ఉత్పత్తి వినియోగం, ఆదాయం కూడా చేయగలరు.ఉద్యోగాల విషయానికి వస్తే గత యేడాది జులైలో పార్లమెంట్‌లో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్రప్రభుత్వం సమాధానమిస్తూ 2014-22 మధ్యకాలంలో ప్రభుత్వానికి 22.05 కోట్లు దరఖాస్తులు వచ్చాయని అయితే అందులో ఉద్యోగనియామక ఉత్తర్వులు అందుకున్నది కేవలం 7.2 లక్షలు మాత్రమే లేదా 0.3 శాతం మందికి ఉద్యోగాలు మాత్రమే లభించాయి. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహలతో అల్లాడుతున్నారు. అంతేకాకుండా ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం దేశ యువజనాభాలో 30.7శాతం అటు చదువు లేదు ఇటు ఉద్యోగం లేదు. పోనీ ఏదైనా శిక్షణ పొందుతున్నారా అంటే అదీలేదు. మెరిసే భారత దేశంలో వీళ్లపాత్రఏమో అర్థం కాదు. 2022 ఏప్రిల్ నాటికి 48 లక్షల ఉద్యోగస్తులు కేంద్ర ప్రభుత్వంలో ఉండగా వారిలో ప్రభుత్వరంగ సంస్థల్లో 10 లక్షలు, ప్రభుత్వ బ్యాంకుల్లో 8లక్షలు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగస్తులు 1.32 కోట్లు. మొత్తం రెండుకోట్ల మంది దేశంలో ఉద్యోగస్తులు ఉన్నారు. అయితే మనదేశ జనాభా 140 కోట్ల మంది ఉంటే ఉద్యోగస్తులు మాత్రం 1.5 శాతంగా ప్రజలకు తమ సేవలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఉద్యోగాలు లేకుండా ఉత్పత్తి కార్యక్రమాలు లేకుండాపోతే ఆదాయాలు ఉండవు. ఆర్థికవ్యవస్థ ఎలా పురోగమనవైపు పయనిస్తుంది. దేశం ఎలా మెరిసిపోతుంది? దేశం ఎదుర్కొంటున్న ఇంకో ముఖ్యమైన సవాల్ మహిళల సాధికారిత. లింగ వివక్షత రీత్యా 147 దేశాలలో మనదేశం స్థానం 127వది. స్త్రీల ఆదాయాలు అధికారిత రాజకీయ సాంకేతిక సామాజిక పరిస్థితులు బేరీజు వేసి మనదేశానికి 127వ ర్యాంకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఇచ్చింది. ఈ శతాబ్దంలోనైనా స్త్రీల సాధికారిత జరిగేనా? మహిళలు అతి తక్కువగా కేవలం 22 శాతం మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నది మనదేశంలోమాత్రమే.అమెరికాలో అయితే 73శాతం,చైనాలో ఇది 76శాతంగా ఉన్నది. ఆరోగ్యంపై దేశం పెడుతున్న ఖర్చు ప్రపంచంలోనే అత్యాల్పం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే ప్రకారం (2021) దేశంలో ఐదేళ్ల కంటే తక్కువ వయసు వారిలో 35 శాతం మంది వృద్ధి కుంటుపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థల లెక్కల ప్రకారం మనదేశంలో ప్రతి పది వేలమంది పౌరులకు కేవలం ఐదు ఆస్పత్రి బెడ్లు మాత్రమే



ఉన్నాయి. మహిళల్లో సగం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆకలి ఎక్కువగా ఉన్న 107 దేశాలలో భారత్‌ది 94వస్థానం. ప్రపంచంలో 1/4 మంది పేదలు భారతీయులే. ఇలా ప్రజల సేవల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనపరిచి నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను నిర్మించి రోడ్లు, రైల్వేలని ఈ దేశంలో అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని ప్రపంచ పారిశ్రామికవేత్తలు ఈ దేశానికి వచ్చి పెట్టుబడులు పెట్టి దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని ప్రధాని, మంత్రులు, ముఖ్యమంత్రులు విదేశీ పెట్టుబడిదారులను యాచిస్తున్నారు. దేశ స్వాతంత్ర్య తొలిరోజుల్లో భారత ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి తద్వారా ఉత్పత్తులను ఉద్యోగ కల్పన పెంచాలని తలపెట్టి సఫలీకృతులయ్యారు. నేడు అవే సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం అమ్మడాన్ని పెట్టుబడులు ఉపసంహరణ అంటాం. ప్రస్తుతం మనదేశంలో 3200 విదేశీ కంపెనీలు ఉన్నాయి. వారి దప్పిక తీరలేదు అన్నట్లుగా ప్రైవేటీకరణ ప్రక్రియ ఇప్పుడు పతాకస్థాయికి చేరుకున్నది. 2017-18 వరకు 347439 కోట్ల రూపాయలకు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ కల్పన వీలుకాదు. అశేష ప్రజానీకం నిరుద్యోగంతో కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారు. దేశంలో 42.5 శాతం సంపద ఒకే ఒక శాతం జనాభా దగ్గర ఉంది. 50 శాతం జనాభా దగ్గర 2.8 శాతం సంపద మిగిలి ఉంది. మనదేశం అత్యంత అసమానతతో కూడుకున్న దేశమని 157 దేశాలలో 95వస్థానంలో ఉన్నదని సిఐఏ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. మంచినీరు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాల్లో 120వస్థానంలో ఉంది. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై పెట్టుబడులు పెట్టకపోవడం వలన మెరిసే భారత్ ధనికుల పరంగానే ఉంది. ఇప్పుడు మరలా అగ్రరాజ్యం అమెరికాతో న్యూవరల్డ్ ఆర్డర్ ఆవిష్కరణ అంటూ భారత్‌ప్రగతి అమెరికాకు ఉత్తమం అంటూ అమెరికా టెక్నాలజీ భారత్‌కు ఉపయోగపడాలని సాంకేతిక బదలాయింపులు జరగాలని, పెట్టుబడులు రావాలని వాణిజ్య ఒప్పందాలు, చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించడం మూలాన ఈ శతాబ్దంలో మనదేశం ఎలా అభివృద్ధి చెందుతుందో వేచి చూడాలి. ●

5-07Pg5:Layout 1 7/5/23 12:21 AM Page 1



# సుప్రీంకోర్టులో ఢిల్లీ ప్రభుత్వానికి ఊరట



**న్యూఢిల్లీ, జులై 4:** దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో కేజ్రీ వాల్ సర్కార్‌కు లభించింది. ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యు లేటరీ కమిషన్ (డిఇ ఆర్‌సి) ఛైర్మన్ నియామంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీనిపై తుది విచారణను జులై 11న చేపడతామని పేర్కొంది. అప్పటి వరకు డిఇఆర్‌సి ఛైర్ పర్సన్‌గా జస్టిస్ ఉమేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వాయిదా వేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాగా ఢిల్లీ స్పీకర్ వికె సక్సేనా ఆదేశాల మేరకు గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జీగా పని చేసిన జస్టిస్ ఉమేష్ కుమార్ జూన్ 21న డిఇఆర్‌సి ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. అయితే ఆ రోజు ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి అతిషి అనారోగ్యానికి గురవ్వడంతో జస్టిస్ కుమార్ ప్రమాణా స్వీకారం జులై 6కు వాయిదా పడింది. అయితే ఈ ఉమేష్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆదేశించింది. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది. అదే విధంగా డిఇఆర్‌సి ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఉమేష్ కుమార్ స్వీకారోత్స వాన్ని వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా జస్టిస్ కుమార్ ప్రమాణ స్వీకారం గురించి ఢిల్లీ స్పీకర్ వికె సక్సేనా కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరరాదని సూచించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు తదుపరి విచారణ 11న చేపడతామని చెప్పడంతో ఉమేష్ కుమార్ నియామకం జులై 11వరకు వాయిదా పడినట్లే. అయితే కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ సర్కార్ జస్టిస్ సంగీత్ రాజ్ లోధా పేరును జూన్ 21న ప్రతిపాదించింది. అయితే ఆప్ ప్రభుత్వ విజ్ఞప్తిని పక్కనపెడుతూ జస్టిస్ కుమార్ పేరును ప్రకటిస్తూ కేంద్రం అదే రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య వార్ నడుస్తున్న విషయం విదితమే. రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై నియంత్రణకు సంబంధించి కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన విషయం విదితమే. దీనిపై కూడా ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పోరాడుతోంది. తాజాగా డిఇఆర్‌సి ఛైర్మన్ వివాదంతో వీరి మధ్య వైర్యం మరింత పెరిగినట్లైంది.

# అఖిలపక్ష నేతలతో పవార్ సమావేశం



**ముంబయి,జులై 4:** ఎన్సీపీలో తలెత్తిన రాజకీయ ప్రకంపనలు ఇప్పటికీ జోరుగా సాగుతున్నాయి. రెండుగ్రూపుల నాయకులు వేరువేరుగా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశాలునిర్వహించారు. తిరుగుబాటునేత డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ తన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదార్లతో ముంబయిలోని బాంద్రాలో ఉదయం 11 గంటలకు సమావేశంనిర్వహిస్తేఎ న్సీపీ చీఫ్ వ్యవస్థాపకులు శరద్‌పవార్ అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు యశ్వంతరావు చవాన్‌కేంద్రం ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. అజిత్‌వర్గం తమకు 42 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని చెపుతుంటే వీరిలో అత్యధికులు తమకు సరైన సమాచారం లేకుండానే తమతో సంతకాలుచేయించుకన్నారని శరద్ పవార్‌కు చెప్పారు. అయితే శరద్‌వర్గం మాత్రం తమవద్ద ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతుదారులుగా ఉన్నా రన్నది స్పష్టంచేయడంలేదు.

## రెబెల్ ఎమ్మెల్యేలు నేతలతో అజిత్ భేటీ

## పోటాపోటీగా ఎన్సీపీ రాజకీయాలు

అయితే ఫిరాయింపుదారులు అతికొద్దిమంది మాత్రమేనని, ఎన్సీపీ చీఫ్ వెంటనే అంతా ఉన్నారని చెపుతున్నారు. పార్టీలో తలెత్తిన పరిణామాలను ప్రజలకు వివరించేందుకుగాను శరద్‌పవార్ నాశిక్‌నుంచి ఈనెల 8వ తేదీనుంచి పర్యటన చేస్తున్నారు. ప్రజల మద్దతు సాధిస్తానని ఆయన ధీమాతో ఉన్నారు. సీనియర్‌పవార్ పూణె, సోలాపూర్, నాశిక్, బీడ్, విదర్భ ప్రాంతంలోని కొన్ని ఏరియాలు, చగన్‌భుజబల్, ధనంజయ్‌ముండే ఇతర రెబెల్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి నిర్మిస్తామని, అంతేకాకుండా న్యాయ పరమైన అంశాలను కూడా పరిగణనలోనికి తీసుకుని క్రమశిక్షణ వేటుకు కృషిచేస్తామని చెపుతున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర స్పీకర్ వద్ద అనర్హత వేటు పిటిషన్ దాఖలుచేసిన శరద్‌పవార్ వర్గీయులు తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నారు. అంతకు ముందు రోజే ఎ న్సీపీ చీఫ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్, ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేలను పార్టీ నుంచి తొలగించారు.

# కేరళను అతలాకుతలం చేస్తున్న భారీ వర్షాలు



**తిరువనంతపురం, జులై4:** కేరళపై నైరుతి రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంది. గత కొన్ని రోజులుగా కేరళను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే జలాశయాలు నిండుకుండల్లా తొణికిసలాడుతున్నాయి. కేరళ తీర ప్రాంతాల్లో మరో 5 రోజులపాటు వర్షాలు పడతాయన్న భారత వాతావరణ సంస్థ హెచ్చరికతో ఆందోళన నెలకొంది. ఇడుక్కి, కన్నూర్‌జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే ఎర్నాకుళం, అళప్పుజ విద్యాసంస్థల మూసివేతకు ఆదేశాలు ఇచ్చారు. కాసర్‌గోడ్ జిల్లాలో స్కూళ్లు మూసివేయనున్నారు. ఈ జిల్లాలో చెట్టు విరిగిపడడంతో ఓ బాలిక మృతి చెందింది. కేరళ సిఎం పినరయి విజయన్ రాష్ట్రంలో వర్షభీభత్సాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని విభాగాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావం అధికంగా ఉన్న పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. కేరళలో 2018, 2020లో భారీ వరదలు సంభవించడం తెలిసిందే. ముఖ్యంగా 2018లో కేరళ వరదలకు 483 మంది మృత్యువాత పడ్డారు. ఈ వరదలపై 2018 పేరుతో ఇటీవల వచ్చిన సినిమా విజయవంతమైంది. 2020లోనూ కేరళను వరదలు ముంచెత్తగా, 104 మంది మరణించారు. అలాగే కర్ణాటక సరిహద్దుప్రాంతాలను కూడా వర్షాలు వరదలు ముంచెత్తుతున్నాయి. పాఠశాలలు విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే లోతట్టుత ప్రాంతాల్లోనివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కర్ణాటక ప్రభుత్వం కేరళ సరిహద్దుప్రాంతాలను అప్రమత్తంచేసింది.

# అజిత్ కొత్త ఎన్సీపీ కార్యాలయానికి తాళం

## బయటే వేచి ఉన్న అజిత్ వర్గీయులు

**ముంబయి,జులై 4:** తన బాబాయ్‌పై తిరుగుబాటుప్రకటించి షిండేప్రభుత్వంతోచేతులు కలిపిన ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ కొత్త పార్టీ ఆఫీసును ప్రారంభించాలని తలపోస్తే ఆదిలోనే బ్రేకులు పడ్డాయి. సెక్రటేరియట్ సమీపంలో ఎన్సీపీ కొత్త కార్యాలయం ప్రారంభించాలనినిర్ణయించారు. అజిత్‌పవార్ విధేయులు కొత్తరాష్ట్రవాదిభవన్‌కు వెళ్లగానే అక్కడ తాళం వేసి ఉంది. సంబంధిత కార్యాలయం తాళాలు గల్లంతయినట్లు వెల్లడించడంతో అందరూ విస్తుపోయారు. తలుపులకు తాళాలువేసి ఉన్న కార్యాలయం బయటనే కుర్చీలువేసకుని అజిత్ నేతలు కూర్చున్నారు. ఆతర్వాత యువత నాయకులు వచ్చి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే లోపలికి వెళ్లాకా అక్కడ కూడా సమస్యే ఎదురయింది. అక్కడ లోపలి గదుల్లో తలుపులు కూడా తెరుచుకోలేదు.



కొత్తకార్యాలయంగా ఎంపికచేసిన ఈభవనం అంబాదాస్ దాన్వేకు చెందినది. మహారాష్ట్ర మండలిలో ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఉద్ధవ్‌థాకరేకు విదేయుడుగా కొనసాగారు. అయితే దాన్వేకు మరొక బంగ్లాను కేటాయించారు. ఎన్సీపీ నేత అప్పాసావంత్ మాట్లాడుతూ దాన్వే వ్యక్తిగత సహాయకుడు బంగ్లావద్దనే పడుకున్నాడని, లోపల అన్ని ఏర్పాట్లుచేసామని, అయితే పిఎ తలుపులకు తాళాలు వేసుకుని వెళ్లిపోయాడని, ఆతడినిపిలిపించామని తెలిపారు. ఆయన మంత్రాలయానికి వెళుతున్నట్లు చెప్పాడని, తమకు తాళాలు అందచేస్తానని చెప్పిటన్లు సావంత్ తెలిపారు.ముంబయి ఎన్సీపి విబాగానికి సావంత్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈ ఉదంతం వెనుక కుట్ర ఉన్నట్లు తెలుస్తోందని ఆయన విమర్శలుచేసారు. ఇదిలా ఉంటే తిరుగుబాటు అనంతరం బాబాయ్ అబ్బాయి వర్గాలు రెండూ కూడా పోటాపోటీగా సమావేశాలునిర్వహిస్తే భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఎన్సీపి మిత్రపక్షాలు కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్ థాకరే వర్గం కూడా గడచిన రెండురోజులుగా కొనసాగుతున్న పరిణామాలపై సమావేశాలునిర్వహిస్తున్నాయి. తమదే అసలైన ఎన్సీపీ అని రెండు వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నారనది మాత్రం స్పష్టంచేయడంలేదు. శరద్‌పవార్‌వరకూ చూస్తే రెబెల్స్‌పై క్రమశిక్షణ వేటువేసారు. సీనియర్ నేతలు ప్రఫుల్‌పటేల్ వంటి వారిని తొలగించారు. పవార్ వర్గం సీనియర్‌నేతొకరు ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు లేఖ ఇచ్చారు. అజిత్‌తోపాటు ఎనిమిది మందిపైనా అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి కూడా పార్టీ లేఖరాసింది. ఎన్సీపీ అధినేతగా శరద్‌పవార్ మాత్రమే కొనసాగుతారని ఆయనే పార్టీని పర్యవేక్షిస్తారని ప్రకటించారు.

# ఉక్రెయిన్‌లో 1.80లక్షల మంది సైనికులను మొహరించిన రష్యా

**మాస్కో, జులై 4:** రష్యా భవిష్యత్తులో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు యత్నాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా లేమన్-కుపియాన్స్క్, బక్ముత్ వద్ద 1,80,000 మంది సైనికులను మోహరించింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ తూర్పు ప్రాంత సైనిక ప్రతినిధి షెర్రీ చెరేవటి వెల్లడించారు.' మా పరిధిలోని తూర్పు సరిహద్దు వద్ద లేమన్-కుపియాన్స్క్ సమీపంలో దాదాపు 1.8 లక్షల మంది సైనికులను రష్యా మోహరించింది' అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వీటిల్లో గగనతలం నుంచి దాడి చేసే దళాలు, సాయుధ వాహన పటాలాలు, బార్స్ కాంబాట్ ఆర్మీ రిజర్వులు, స్థానిక టెరిటోరియల్ ఆర్మీ సేనలు ఉన్నాయని వివరించారు. ఖైదీలతో ఏర్పాటు చేసిన స్టార్మ్ జెడ్ బలగాలు కూడా వీటితోపాటు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు బక్ముత్ వద్ద దాదాపు 50వేల వరకు బలగాలు ఉన్నాయని షెర్రీ వివరించారు. లేమన్-కుపియాన్స్క్ నగరాలు బక్ముత్‌కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఉక్రెయిన్ డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ హన్నా మాలియర్ మాట్లాడుతూ బక్ముత్ వద్ద తరచూ ఇరువైపులా సేనలు ఘర్షణ పడుతున్నాయని పేర్కొన్నారు. పరిస్థితి చాలా వేగంగా మారిపోతోందన్నారు. ఉక్రెయిన్ ల్యాండ్ ఫోర్స్ చీఫ్ ఒలెక్సాండర్ సిరిస్కి మాట్లాడుతూ,' శత్రువులు ఎదురు దాడి కోసం ఇబ్బందికర మార్గాలవైపు బలగాలను తరలిస్తున్నారు. పరిస్థితిని అస్థిర పర్చేందుకు యత్నిస్తున్నారు. ఉక్రెయిన్ రక్షణ దళాల లాజిస్టిక్స్‌ను దెబ్బతీసి నష్టపర్చాలనే యత్నాలు చేస్తున్నారు. బక్ముత్ వైపు నుంచి ఛాసివ్ యార్ వైపు శత్రువుల ముప్పు పొంచి ఉంది' అని వెల్లడించారు. చాసివ్ యార్ బక్ముత్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దేశాన్ని నాటో కూటమిలోకి ఆహ్వానించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ను కోరారు. ఓ ఇంటర్వ్యూలో ఈ మేరకు పిలుపునిచ్చారు.



ఉక్రెయిన్‌కు నాటోలో స్థానం కల్పించడంలో కీలక వ్యక్తి బైడెన్ అని ఆయన వెల్లడించారు. నాటోలో మా భవిష్యత్తుకు బైడెన్ మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జులై 11, 12 తేదీల్లో నాటో సమావేశాలు లిథువేనియాలో జరగనున్నాయి.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం



10 మంది మృతి

**ముంబయి, జులై4:** మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముంబైకి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధులే జిల్లాలోని పలస్నేర్ గ్రామ సమీపంలో గల ముంబై, ఆగ్రా జాతీయ రహదారిపై ఉదయం 10.45 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఓ ట్రక్కు బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, దీంతో ఆ ట్రక్కు భీభత్సం సృష్టించిందని తెలిపారు. రెండు మోటార్ సైకిల్స్, ఒక కారు, మరో కంటైనర్‌ను ట్రక్ ఢీకొట్టింది. ఆ తర్వాత జాతీయ రహదారిలోని బస్టాప్ సమీపంలో గల హోటల్‌లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో 10 మంది మృత్యువాత పడినారని, ఇరవై మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ట్రక్కు మధ్యప్రదేశ్ నుండి ధులే వైపు వెళుతోంది. బస్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న కొంతమంది కూడా ఈ ప్రమాద బాధితుల్లో ఉన్నారు. విషయం తెలియగానే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను శిర్పూర్, ధులేలోని ఆసుపత్రులకు తరలించారు.

# 51మంది ఎమ్మెల్యేలు బిజెపితో కలిసి వెళదామన్నారు

## తిరుగుబాటు అనంతరం కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్

**ముంబయి,జులై 4:** ఎన్సీపీలోని 53 మంది ఎమ్మెల్యేల్లో 51 మంది ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపి ముందుకుపోదామని పార్టీ చీఫ్ శరద్‌పవార్‌వద్దప్రతిపాదించారని అజిత్‌వర్గం నేత ప్రఫుల్‌పటేల్ వెల్లడించారు. గత ఏడాది ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలిన సంఘటనను పరిగణనలోనికి తీసుకుని బిజెపితోనే వెళదామని సూచించామని అన్నారు. శివసేనతో కలిసి ఎన్సీపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగితే బిజెపితో ఎందుకువెళతామని ఆయన పేర్కొన్నారు. ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలినవెంటనే ఎన్సీపీ బిజెపితో కలిసి వెళదామని పదేపదే చెప్పిందని, ఆతర్వాతనే షిండే వర్గం చీలికతీసుకురావడంతో బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేయగలిగిందనిఅ న్నారు. అప్పట్లో విస్తృత స్థాయి చర్చలుజరిగాయని, అయితే ఒకనిర్ణయానికి రాలేకపోయారన్నారు. ఇపుడు స్పష్టమైన పిక్చర్‌తో ఉన్నామని అజిత్‌పవార్, లేదా తాను సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదని, పార్టీలో మెజార్టీ ఎమ్మెల్యేలు తీసుకున్న నిర్ణయం ప్రకారమే షిండేవర్గానికి మద్దతుపలికామని చెప్పారు. అంతేకాకుండా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, శరద్‌పవార్ విదేయుడు జయంత్‌పాటిల్‌కూడా ప్రభుత్వంలో చేరే అంశాన్ని పరిశీలించాలని కోరారని ఆనాడు కేవలం అనిల్‌దేశ్‌ముఖ్, నవాబ్‌మాలిక్‌లు మాత్రమే సమావేశంలో లేరని ప్రఫుల్‌పటేల్ చెప్పారు. ఎన్సీపీ మంత్రులు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ పార్టీ అధికారంలో లేకుండా ఉండకూడదని, ప్రభుత్వంలో చేరడం వల్ల వచ్చిన ముప్పు ఏమీ ఉండదని కూడా చెప్పారని ప్రఫుల్‌పటేల్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తాను తిరుగుబాటు వర్గంలో చేరడంపై శరద్‌పవార్ షాక్‌కు గురయి ఉంటారని, తనపై ఎలాంటి అభిప్రాయం ఉంచినా తాను ఎదుర్కొనేందుకు సిద్ధమేనని అన్నారు. జయంత్‌పాటిల్ స్పీకర్‌కు లేఖరాసి అనర్హత వేటు వేయాలన్న డిమాండ్‌పై పటేల్ మాట్లాడుతూ పార్టీలో ఇప్పటివరకూ ఎలాంటి అంతర్గత ఎన్నికలు లేవని జయంత్‌పాటిల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోలేదన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని ఆయన అన్నారు. పార్టీనుంచి తొలగిస్తూ శరద్‌పవార్‌నిర్ణయంపై స్పందించబోనని ఆయన అన్నారు. కేంద్ర కేబినెట్‌లో చేరుతున్నట్లు వచ్చినప్రచారం కూడా వాస్తవం కాదని, ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయాలు లేవన్నారు. ఇప్పటికిప్పుడుచూస్తే మేం బిజెపితోనే కలిసి ఉన్నామని అన్నారు.



# షారూక్‌ఖాన్‌కు అమెరికాలో శస్త్రచికిత్స




**న్యూఢిల్లీ, జులై 4:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్‌కు శస్త్రచికిత్స జరిగింది. లాస్ ఏంజెల్స్ పర్యటనలో ఉన్న షారూక్ అక్కడే ప్రమాదానికి లోనుకావడంతో ఆయన్ను హడావిడిగా ఆసుపత్రికి తరలించారు. లాస్‌ఏంజెల్స్‌లోనే ఒక చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు. శస్త్రచికిత్స అమెరికాలోనే పూర్తిచేసారు. వెనువెంటనే భారత్‌కు వచ్చిన షారూక్‌ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఎస్సార్కేగా పరిచయం అయిన షారూక్ లాస్‌ఏంజెల్స్‌లో ఒక ప్రాజెక్టుషూటింగ్‌లో ఉండగానే జరిగిన ప్రమాదంలో ఆయన ముక్కుకు బలంగా దెబ్బతగిలింది. రక్తం ధారగా వస్తుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆందోళన వద్దని కింగ్‌ఖాన్ స్వల్ప సర్జరీతో పూర్తిగా నయం అవుతుందని వైద్యులు షారూక్ టీమ్‌కు తెలిపారు. శస్త్ర చికిత్స తర్వాత ముక్కుకు బ్యాండేజితో షారూక్ కనిపించారు. ఈ ఏడాది షారూక్‌ఖాన్ పఠాన్‌తో భారీ హిట్‌కొట్టారు. వచ్చే చిత్రం అట్లీ దర్శకత్వంలో జవాన్ నయనతార, విజయ్‌సేతుపతి వంటి సీనియర్ నటులతో రూపొందుతోంది. రాజ్‌కుమార్ హిరానీ దుంకిచిత్రంలో తాప్సీ పన్నుతో నటిస్తున్నారు. ఈ చిత్రాలన్నీ ఈ ఏడాదే విడుదలకు సిద్ధం అవుతున్నాయి. నాలుగేళ్లుగా చిత్రాలకు బ్రేక్ ఇచ్చిన తర్వాత 2023లో మళ్లీ రంగంలోకి దిగారు. పఠాన్‌తో ఆయన సూపర్‌డూపర్ హిట్‌కొట్టారు. దీపికపదుకోణె, జాన్‌అబ్రహామ్ వంటి ఉద్దండ నటులు ఈ చిత్రంలో నటించారు. చిత్రనిర్మాతగా కూడా షారూక్ బిజీగా ఉన్నారు. కొన్ని చిత్రాల్లో గెస్ట్ అపియరెన్స్‌తో కూడా వస్తున్నారు. తాజాగా ఆయన డార్లింగ్స్ చిత్రాన్ని ఆలియాభట్‌తోకలిసి నిర్మించారు.

నటుడు నిర్మాతగా కూడా విజయవంతం అయిన షారూక్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఐపిఎల్ క్రికెట్‌టీమ్‌కు సహాయజమానిగా కూడా ఉన్నారు. అంతేకాకుండా తనకుమారుడు ఆర్యన్‌ఖాన్ లగ్జరీ దుస్తుల బ్రాండ్‌కు ప్రచారకర్తగా కూడా వ్యవహరించారు.

# మణిపూర్ కుకీజో ప్రతినిధి ఇంటిని దగ్ధంచేసిన మిలిటెంట్లు

**ఇంఫాల్,జులై 4:** మణిపూర్ అల్లర్లలో స్తంభింపచేసిన రెండోనెంబరు జాతీయరహదారిని తిరిగి తెరిపించడంలో కీలకంగా వనయవహరించిన మిలిటెంట్ నేత ఇంటిని అర్థరాత్రి గుర్తుతెలీని వ్యక్తులు దగ్ధంచేసారు. కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ ప్రతినిధిగా ఉన్న డాక్టర్ సీలెన్ హావకిప్ ఇంటిని దుండగులు దారుణంగా తగులబెట్టేసారు. కొండప్రాంతజిల్లాచుర్‌చందాపూర్‌లో ఆయన నివసిస్తున్నారు. కెఎన్ఒ కొన్ని ఉగ్రవాదగ్రూపుల కూటమిగా పనిచేస్తోంది. ఈ గ్రూప్ ప్రభుత్వంతో శాంతిస్థాపన ప్రయత్నాలపై ఒప్పందం కూడాచేసుకుంది. ఇంటిని తగులబెట్టిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడం కొంత ప్రాణాపాయం తప్పింది. అల్లరిమూకలు కాదని ఒక తెగకు చెందిన దుండగులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని హోకిప్ తెలిపారు. అస్సాం, కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో కుకిజో నేతలు మరికొందరు రాజకీయ నాయకులు చర్చలుజరుపుతున్నట్లు తనపేరిట సోషల్‌మీడియాలో వచ్చిన సందేశాలే ఈ దుర్ఘటనకు కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. ఎంతమాత్రం తాను లేనని, ఈ చర్చల సమాచారం కూడా తనకు తెలియదని, కేవలం అపోహాలతోనే తన ఇంటిని తగులబెట్టారని హోంవ్‌కిప్ తెలిపారు. కుకి పౌరసమాజం సంస్థలు, సంఘాలు, వివిధగ్రూపులు తరచూ రాజకీయ నేతలతో చర్చలుజరుపుతున్నారని, మణిపూర్‌భద్రతకు అవసరమైన సూచనలు సలహాలు ఇస్తున్నారని కుకీజో, మైయిటీ తెగలమధ్య రగులుతున్నరావణకాష్టాన్ని కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కుకీల డిమాండ్లపై ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉన్నదని, ఈ అంశానికి ఒక సాహసనిర్ణయం అవసరమని ఆదిశగా సాగుతుందనే విశ్వాసం వ్యక్తంచేసారు.



# మహిళల బ్యూటీ సెలూన్లపై నిషేధం

## కొత్త ఆంక్షలు విధించిన తాలిబన్లు

**కాబుల్, జులై 4:** అఫ్ఘానిస్థాన్‌లో మహిళలపై అణచివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మహిళల హక్కులను కాలరాస్తూ కొత్త నిబంధనలను తాలిబన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాబుల్‌లోని మహిళల బ్యూటీ సెలూన్‌లపై నిషేధం విధించింది. ఇక నుంచి మహిళలు బ్యూటీ సెలూన్లు నడపకూడదని తాలిబన్ మంత్రి మహ్మద్ అకిఫ్ మహజర్ ప్రకటించారు. ఈ మేరకు కాబుల్ మున్సిపాలిటీకి ఆదేశాలు జారీచేశారు. దీనిపై మేకప్ ఆర్టిస్టులు ఆందోళన చెందుతున్నారు.' దేశంలో చాలా వరకు మగవారికి ఉద్యోగాలు లేవు. కుటుంబ పోషణ భారంగా మారడంతో మహిళలు బయటకు రావాల్సి వస్తోంది. ఇప్పుడు సెలూన్లపై నిషేధం విధిస్తే మేం ఏమి చేయాలి'? అని మేకప్ ఆర్టిస్టు రైహాన్ ముబారిజ్ ప్రశ్నించారు.' ఇంట్లో ఉన్న మగవారు పనిచేయడానికి బయటకు వెళ్లడం లేదు. ఈ కొత్త ఆంక్షలను ప్రవేశపెట్టి మేమంతా చనిపోవాలని ప్రభుత్వం కోరుకుంటోంది' అని మరొక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశాన్ని నాశనం చేసేవిధంగా ఉండకూడదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎలక్షన్ డ్యూటీ సిబ్బంది ఎన్నికల్లో పోటీ


## పశ్చిమ బెంగాల్‌లో విద్యా వలంటీర్ల ఎత్తుగడ

**కోల్‌కతా, జులై4:** ఓ వైపు కుటుంబ సభ్యుల పెళ్లి. అదే సమయంలో పంజాయతీ ఎన్నికలుజరగనుండడంతో విద్యా వాలంటీర్లు మాస్టర్ ప్లాన్ వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనడం తప్పనిసరయ్యేలా ఉందని, దానిని తప్పించుకోవాలని కొత్త ఎత్తు వేశారు. ఎలక్షన్ డ్యూటీని తప్పించుకునేందుకు అదే ఎన్నికల్లో నిలబడ్డారు. దీంతో అధికారులు వారిని ఎన్నికల విధులకు దూరం పెట్టారు. తమకు కావాల్సింది కూడా అదే కావడంతో వారంతా హ్యాపీగా ఫీలయ్యారు. పశ్చిమబెంగాల్‌లో జరిందీ విచిత్రం. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 8న పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనడం తప్పనిసరి. ఈ మేరకు అధికారులు డ్యూటీ చార్ట్ సిద్ధం చేస్తున్నారు. అయితే అలిపురద్వార్ జిల్లా జటేశ్వర్ గ్రామంలో ఎన్నికల రోజే పలువురి ఇళ్లల్లో వివాహాలు జరగనున్నాయి. గ్రామంలోని ఏడుగురు విద్యా వాలంటీర్లు తమ ఇంట్లో జరిగే పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు ఎన్నికల డ్యూటీ తప్పించుకోవాలని ప్లానేశారు. ఏ కారణం చెప్పినా సెలవు ఇచ్చే పరిస్థితి ఉండదని భావించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిలబడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థులుగా రూ.500 డిపాజిట్ కట్టి నామినేషన్ వేశారు. ఎన్నికలబరిలో ఉండటం వల్ల అధికారులు వారిని ఎలక్షన్ విధులకు దూరంపెట్టారు.

# పంచాయతీ ఎన్నికలకు ముందే శాంతిభద్రతలు కట్టుదిట్టం

## బెంగాల్ డిజిపి మనోజ్ మాలవీయ

**కోల్‌కత్తా, జులై 4:** స్థానిక ఎన్నికలకు ముందుగానే బెంగాల్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివకూ 14 మంది చనిపోయారు. ఈనెల 8వ తేదీ జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలు చెలరేగుగుతున్నాయి. బెంగాల్ డిజిపి మనోజ్‌మాలవీయ మాత్రం ఇవన్నీ చెదురుమదురు సంఘటనలుగానే కొట్టిపారేసారు. బిజెపి కార్యకర్త బంకిమ్ హాన్స్‌దా పూరీలియా ప్రాంతంలోని రోడ్డుపక్క పడి ఉండగా రికవరీచేసారు. దీనితో ఇప్పటివరకూ 14 మంది చనిపోయినట్లు తేలింది. అక్కడక్కడా ఘర్షణలు జరిగాయని, వాటిని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తున్నట్లు డిజిపి వెల్లడించారు. రెండుచోట్ల హింసాత్మక సంఘటనలకు దిగారని, పోలీసులు రంగప్రవేశంతో మొత్తం సద్దుమణిగిందన్నారు. మార్గదర్శకాలప్రకారమే మేం పనిచేస్తున్నామని, బెంగాల్‌లో హింస ప్రస్తుతం కట్టడి అయిందని అన్నారు. అంతకుముందుజరిగిన ఎన్నికల్లో మరిన్ని హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఎన్నికలు పూర్తయిన తర్వాత మొత్తం గణాంకాలు అందిస్తానని డిజిపి వెల్లడించారు. డిజిపి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. బిజెపి ప్రతినిధి సామిక్ భట్టాచార్య మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఎంతోమంది చనిపోయిన తర్వాత కూడా డిజిపి ఇలా మాట్లాడటం సరికాదన్నారు.





# జెనిన్ బ్రిగేడ్స్ లక్ష్యంగా ఇజ్రాయెల్ అతిపెద్ద సైనిక చర్య!

**జెరూసలెం, జులై4:** వెస్ట్‌బ్యాంక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇజ్రాయెల్ దళాలు గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా అతిపెద్ద శరణార్థుల శిబిరమైన జెనిన్‌లో తనిఖీలు చేపట్టాయి. దీంతో చాలా మంది శరణార్థులు భయాందోళనలకు గురై క్యాంపును వీడి వెళ్లిపోతున్నారు. దాదాపు 3,000 మంది ఇప్పటికే వెళ్లిపోయినట్లు ది పాలస్తీనియన్ రెడ్ క్రిసెంట్ ఎమర్జెన్సీ సర్వీస్ గ్రూప్ వెల్లడించింది. ఈ విషయాన్ని జెనిన్ డిప్యూటీ గవర్నర్ అబు అల రూబ్ కూడా ధృవీకరించారు. వీరందరిని నగరంలోని పాఠశాలలు, ఇతర షెల్టర్లలో తలదాచుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో మొత్తం 18,000 మంది పాలస్తీనా శరణార్థులు ఉండేవారు. ఇటీవలి కాలంలో ఈ ప్రదేశం నుంచి ఇజ్రాయెల్‌పై చాలా దాడులు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీంతో ఐడిఎఫ్ దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ప్రదేశంపై క్షేత్రస్థాయిలో పాలస్తీనా అధికార యంత్రాంగానికి కూడా పట్టులేదని పరిశీలకులు వెల్లడిస్తున్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనట్లుగా దాదాపు 1,000 మంది ఐడిఎఫ్ బలగాలు సైనిక చర్యలో పాల్గొన్నాయి. డ్రోన్ల దాడులతో ఈ ఆపరేషన్ మొదలుపెట్టింది. ఇది రాత్రి కూడా కొనసాగింది. దాంతో 9 మంది మృతి చెందగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఐడిఎఫ్‌బలగాలు మిలిటెంట్ల ఆయుధాగారాలు, పేలుడు పదార్థాల ల్యాబ్‌లుగా అనుమానిస్తున్న ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. వెస్ట్‌బ్యాంక్ కొత్త మిలిటెంట్ గ్రూప్‌లపై ఇజ్రాయెల్ దాడులనుతీవ్రం చేయడంతో దాదాపు ఏడాది నుంచి పాలస్తీనా మిలిటెంట్లకు జెనిన్ క్యాంప్ వేదికగా మారింది. ఈ మిలిటెంట్లు మొత్తం జెనిన్ బ్రిగేడ్స్ పేరిట గ్రూపులుగా ఏర్పడ్డారు. దీనిలో పిఐజె, ఫతా, హమాస్ గ్రూప్ సభ్యులు కూడా ఉన్నారు. స్థానిక యువకులను కూడా దీనిలోకి తీసుకున్నారు. పాలస్తీనా దాడులకు గాజాతో పాటు జెనిన్‌కూడా కేంద్రంగా మారింది. తాజాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఓ ఆయుధాగారం, పేలుడు పదార్థాల గోదాం ధ్వంసమైనట్లు ఐడిఎఫ్ పేర్కొంది. దీంతోపాటు ఓ రాకెట్ లాంఛర్‌ను కూడా ఆ దళాలు ఇక్కడ జీస్ చేశాయి. జెనిన్ ఇజ్రాయెల్ వాసులపై దాదాపు 50 సార్లు కాల్పులు జరిగాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌కు ముందే జోర్డాన్, పాలస్తీనీయన్ అథారిటీకి సమాచారం అందించామన్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఇజ్రాయెల్ సైనికుడు గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్‌పై అందుబాటుఓల ఉన్న వనరులతో దాడులు చేయాలని మిలిటెంట్ సంస్థ హామాస్ పిలుపునిచ్చింది. మరోవైపు జెనిన్‌లో హింసను ఆపేందుకు తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామని పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ సంస్థ పేర్కొంది. జెనిన్‌లో ఘటనలకు ప్రతీకారంగా టెల్‌అవీవ్‌లో ఓ పాలస్తీనా యువకుడు ఇజ్రాయెల్ వాసిని కత్తితో పొడిచాడు. ప్రతీకారం కోసమే ఈ దాడి చేసినట్లు అతడు చెప్పాడు.

## డిసిఆర్ సేవా రథం ప్రారంభం



భీమునిపట్నం, జూలై 4, ప్రభాతవార్త

భీమిలి, తగరపువలస ప్రాంతాలలో ప్రజలకి సేవలందించే నిమిత్తం దుర్గా శేఖర్ సేవారథం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్.కె.వి. రంగారావు అన్నారు. సన్ స్కూల్ ఆవరణలో భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ సారథ్యంలో దుర్గా శేఖర్ స్వంత నిధులతో ఎనిమిది లక్షల రూపాయల విలువైన డి.సి.ఆర్. సేవారథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సన్ స్కూల్ ఎన్సిసి కాడెట్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్కెవి రంగారావుకు స్వాగతం పలికారు. తరువాత డి.సి.ఆర్. సేవరథాన్ని ఆయన ప్రారంభిస్తూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేస్తున్న భీమిలి నీడి వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయాలని అభిలాషించారు. డి.సి.ఆర్. సేవారథం దాత దుర్గాశేఖర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల స్ఫూర్తితో, కుటుంబ సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్టు చెప్పారు. తనకు అవకాశం ఉన్నంత వరకూ సమాజానికి సేవ చేస్తానని ఆయన చెప్పారు. భీమిలి నీడి వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా సేవారథాన్ని అందజేసిన దుర్గా శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భీమిలి నీడి వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిసిఆర్ సేవారథం ద్వారా ఫంక్షన్లలో మిగిలి పోయిన ఆహారాన్ని పేద వారికి అందజేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి చేరవేయడానికి కూడా ఉపయోగిస్తామని చెప్పారు. సేవారథం దాత దుర్గా శేఖర్‌ను శాలువా, మెమొంటో, ప్రశంసా పత్రంతో సన్మానించారు. అలాగే వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు వెంపాడ శ్రీనివాసరెడ్డిని కూడా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డా.ఎన్ఎల్ రావు, రాజేటి బసవ కృష్ణ మూర్తి, డా.ఆదిత్య ముమ్మిడిశెట్టి, సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, అడిదం కిషోర్, ఎస్.రమణ ప్రసాద్, సతీష్ వాండ్రాసి, సురేష్ కుమార్ కాకర, శివ దలాయి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి

భీమునిపట్నం, జూలై 4, ప్రభాతవార్త



విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా భీమిలి బీచ్ వద్ద ఉన్నటువంటి అల్లూరి సీతారామ రాజు పార్క్‌లో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహొజ్వలశక్తిఅని ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడని వీరత్వం, పౌరుషానికి ప్రాణం పోస్తే కనిపించే రూపం అల్లూరి సీతారామరాజు, బ్రిటీషర్లు గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం బ్రిటీషర్ల సామ్రాజ్యపు పునాదులు పెల్లగించేందుకు పుట్టిన విప్లవ వీరుడు భారత స్వతంత్రం కోసం అసమాన పోరాటం చేసిన యోధుడని మన్యం వీరుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. మన్యం ప్రజల హక్కుల కోసం యావత్ భారతావని స్వతంత్రం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు సీతారామరాజు అని అన్నారు. జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, ప్రధాన కార్యదర్శులు ఎర్నింటి అచ్చిబాబు, పిన్నింటి యర్రయ్యరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కోండ్రు రామసూరప్పుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సూర్య ప్రకాష్ రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బషీర్, దివ్యాంగుల అధ్యక్షులు బోని శ్రీను, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, బాకీ రమణారెడ్డి, గోరపల్లి సన్యాసిరావు, బోని సంజీవరావు, ప్రగడ చంటి,గేదెల సత్యనారాయణ, పీతల శంకర్రావు, వాసుపల్లి ఎల్లాజీ, మహమ్మద్ అస్లాం, భాష, జమాల్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కుంచుమాంబ పండుగ



మాధవధార,జూలై 4, ప్రభాతవార్త

మాధవధార గ్రామ ప్రజల ఇల వేల్పు శ్రీ కుంచుమాంబ అమ్మ పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం తొలేళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఊరేగింపుతో కిలోమీటరు దూరంలో ఉన్న సదరం పట్టు వద్ద ఏర్పాటు చేసిన ఆలయంలో ఘటాలను ప్రతిష్టించారు. అమ్మవారి పూల ఘటాలను పూజారులు ఇంటింటికి తీసుకొని వెళ్లి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. మంగళవారం ప్రధాన పండుగ సందర్భంగా మాధవధార గ్రామ పురవీధులందు విద్యుత్ అలంకరణ చేశారు, నేల వేషాలు, స్టేజ్ ప్రోగ్రాములు, ఈ సంవత్సరం సుమారు పది లక్షల వ్యయంతో పండగను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అదేవిధంగా 11న కుంచుమాంబ మారు వారం పండుగను, 13న గురువారం సీతన గార్డెన్స్‌లో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి తల్లి పండగను, 16న శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామ పూజారులైన కీర్తిశేషులు కంచరాన చంద్రయ్య, సూర్యనారాయణ కుమారులు కంచరాన వరదరాజులు, కంచరాన జగదీష్, కంచరాన ప్రసాద్ గ్రామ పూజారులుగా వ్యవహరిస్తున్నారు. వేలకొద్ది భక్తులు వచ్చి మంగళవారం గ్రామ దేవతకు మొక్కలు చెల్లించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారని పూజారులు పేర్కొన్నారు. ఈ సంవత్సరం మరింత ఘనంగా పండగ జరిగిందని వాటికి కారణం బుర్రకథ, మ్యూజిక్ మస్తీ, డాన్స్ బేబీ డాన్స్, పులి వేషాలు, కేరళ వేషాలు, కాంతారా వేషాలు, బిందెల డాన్స్, బుట్ట బొమ్మలు వంటి వివిధ వేషాలే కారణమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం అమ్మవారి ఘటాలను సదరం పట్టు నుంచి భక్తుల నడుమ ఊరేగించి కుంచెమాంబ గుడిలోని ప్రత్యేక పూజలతో ప్రతిమలను ఉంచారు.

## అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా నివాళులు

మాధవధార, జూలై 4, ప్రభాతవార్త



నేడు శ్రీ అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా ఉప రవాణా కమిషనర్ విశాఖపట్నం వారి కార్యాలయంలో ఆయన చిత్ర పటమునకు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. డి.టి.సి రాజ రత్నం మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో మన్యంలో అల్లూరి సీతా రామరాజు స్వాతంత్య పోరాటంలో ఆయన వీరోచితంగా పోరాడారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు వారి జీవితంలో పోరాట స్ఫూర్తిని నింపుకోవాలని కోరారు. ఆర్.టి.ఓలు జి.రాంకుమార్, జి.వేణుగోపాలరావు, ఎ.టి.లు ఐ.రఘుబాబు, విమల కరుణాకర్ కోటేశ్వర రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి



పీఎం పాలెం, జూలై 4, ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సార్ నగర్ పార్కులో అల్లూరి విగ్రహానికి డా.ఎ.సరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అల్లూరి గూర్చి మాట్లాడిన తర్వాత పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ మాట్లాడి రానున్న తరాలకు యువతకు అల్లూరి సీతారామరాజు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పి ఆయన తెలిపారు. పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్, అలాగే బెల్లపు పాపారావు, ఎన్.బాబ్జి, జగన్మోహన్ రావు వి.శ్రీనివాస్, వై.అప్పన్న, వరలక్ష్మి, జి.నాగేశ్వరరావు, వై.శంకర్, బివిఎన్ రావు, బి.సతీష్ టి.ఆషా స్వరూప్, శ్రీనివాస రెడ్డి, కావ్య రెడ్డి, పి.రామా ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మధురవాడ జడ్పీ హైస్కూల్‌కి వెళ్తున్న సమయంలో ఉదయం హైవే రోడ్డు దాటుతుండగా యాక్సిడెంట్ గురైన విద్యార్థి ఎస్.రాజేష్ తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని, వాళ్ళ తల్లిదండ్రులను పరామర్శించారు.

## క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

పీఎం పాలెం, జూలై 4, ప్రభాతవార్త



మధురవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అరబిందో వారు కొంత మంది టీబీ పేషెంట్లను దత్తత తీసుకుని వారికి పౌష్టికాహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్క పేషెంటుకు సుమారుగా రూ.700 విలువ చేసే ఫుడ్ ప్యాకెట్లను సరఫరా చేయడం జరిగిందని జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్రబాబు ఆదేశాల మేరకు మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారుగా 45 మంది టీబీ పేషెంట్లకు సప్లై చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా.ప్రశాంతి మాట్లాడుతూ టీబీ పేషెంట్లు 6 నెలలు పాటు, మందులు వాడాలని ఈ 6 నెలల పాటు అరబిందో వారి సహకారంతో క్షయ రోగులకు పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ వి.వీరబ్బాబు, కృష్ణ, అనూష, రమణ పాల్గొన్నారు.

## పులపర్తిలో జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మండల అధికారులు అందరూ సచివాలయం వద్ద ఉంటారని దీర్ఘకాలంగా ఏదైనా సమస్య ఉన్న ఏమైనా ధ్రువ పత్రాలు రాకున్నా వాటిని సక్రమమైనంత వరకు అందించడానికి ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని దీనివల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. తప్పనిసరిగా అందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. సచివాలయంలో ఉద్యోగస్తులు వీఆర్వోలు ఉదయం నుంచి ఎవరైనా దరఖాస్తు చేసినచో వాటిని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ జడ్పీటీసీ సభ్యులు తహశీల్దార్ రాణి అమ్మాజీ మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహశీల్దార్ ఎంపీడీవో సర్పంచులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పంపిణీ



యలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం టిడ్కో గృహాల పంపిణీ చేశారు. సోమవారం మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వర్షం కారణంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొంతమందికి మాత్రమే పంపిణీ చేశారు. మిగిలిన వారికి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ సుమారు 432 లబ్ధిదారులకు ఈ గృహాలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని అందువలన కొంత ఆలస్యం అయిందని ఏదేమైనా జగన్ మోహన్ రెడ్డి ఈ టిడ్కో గృహాల ద్వారా ఒక ఊరుని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ టిడ్కో గృహాలను లబ్ధిదారులు అందరూ కలిసి ఉండాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా శుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు రెండు సంవత్సరముల వరకు టాటా కన్సల్టెన్సీ వారే బాధ్యతలు తీసుకుంటారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ వయసు మున్సిపల్ చైర్మన్ గుప్త ఇన్‌చార్జ్ కమిషనర్ వీరయ్య కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది టిడ్కో గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి



యలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి స్వామి వివేకానంద వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఉపాధ్యాయుడు రవీంద్ర విద్యార్థిని విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రరావు కృష్ణవేణి శ్రీనుబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త

మద్యం బాటిల్లను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద ఒక వ్యక్తి అక్రమంగా నాలుగు మద్యం బాటిల్ తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా అల్లూరి జయంతి



అరకులోయ, జూలై 4,ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, అధ్యాపక బృందం అల్లూరి చిత్రపటానికి పూల మాలవేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధులు, మన్యం వీరుడు అల్లూరి అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ అల్లూరి మనందరికి ఆదర్శప్రాయుడన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ భారత జాతాయోద్యమానికి స్ఫూర్తి ప్రదాత అల్లూరి అన్నారు. అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు జి.సుజాత, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాద్‌రావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గురయ్య, ఎం.అనితాకుమారి, ఎస్.రాజు, జి.సంధ్య, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అరకులోయ, జూలై 4, ప్రభాతవార్త

అరకులోయ ఏరియా ఆసుపత్రి వద్ద మంగళవారం సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అరకులోయ మండల విద్యాశాఖ అధికారి వంతల త్రినాధరావు, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో రక్తహీనత సికిల్ సెల్ అనీమియా వంటి ఇబ్బందులును గిరిజన ఎదుర్కొంటున్నారని, దీని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం విద్యాశాఖ అధికారి త్రినాధ రావు, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, అరకులోయ ప్రెస్ క్లబ్ కార్యదర్శి రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా డోనర్స్‌కు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బి.పోతురాజు, అరకు వెళ్లి సిఐటియు కార్యదర్శి పద్మపురం ఉపసర్పంచ్ జన్నీ భగత్ రాం, రామారావు ఏరియా ఆసుపత్రి సూపరేండెంట్ హరి, రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గనైజర్ లోహిత, హ్యూమన్ రైట్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యా కానుక కిట్లు పంపిణీ చేయాలి

### ప్రభుత్వానికీ దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి వినతి

ముంచంగిపుట్టు, జూలై 4, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారేల గ్రామపంచాయితీ గన్నేడ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలను సోమవారం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమై సుమారు నెలరోజులవుతున్న ప్రభుత్వం ఇప్పుడు వరకు విద్యార్థులకు ఉతితంగా అందిస్తున్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయలేదనీ, విద్యార్థులకు కనీస సదుపాయాలు గల యూనిఫామ్, బ్యాగ్స్, బూట్లులు ఇంకా ఇవ్వలేదని గమనించారు. కనీస సదుపాయాలు లేకపోతే పిల్లలు చాలా ఇబ్బంది పడతారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తొందరగా విద్యా కానుక కిట్లు పంపిణీ చేయవల సిందిగా సర్పంచ్ పాండురంగ స్వామి ప్రభుత్వానికి విన్నవించారు. సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లా డుతూ మనబడి నాడు నేడు పేజ్ 2ఏ కింద గన్నేడ స్కూల్‌కి రూ.5.5లక్షల స్కూల్ మరమ్మతులు, మౌలి క సదుపాయాల కోసం మంజూరు అయిందని నిధులు సక్రమంగా వినియోగించి పాటశాల అభివృధికి కృషి చేయ్యాలని తెలియజేశారు. సర్పంచ్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వాళ్ళ చదువు సామర్థ్యాన్ని పరీక్షించి విద్యార్థుల సామర్థ్యం చాలా బాగుందని అన్ని క్లాసులో విద్యార్థులు చాలా చక్కగా చదువుకుంటున్నారని సర్పంచ్ పాండురంగ స్వామి తెలియజేశారు. సర్పంచ్ విద్యార్థులతో మళ్లీ పాఠశాలకు వస్తానని ఎవరైతే బాగా చదువుతారో వాళ్లకి బహుమతులు కూడా ఇస్తానని తెలియజేశారు. హెచ్ఎం లీలావతి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, మహిళా పోలీస్ సుమలత పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియా బాధితులకు అండగా ప్రభుత్వం

ముంచంగిపుట్టు, జూలై 4, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో సికిల్‌సెల్ ఎనిమియా బాధితులకు అండగా ప్రభుత్వం ఉంటుందని సర్పంచ్ వెంగడ రమేష్ అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ కేంద్రంలో మంగళవారం సికిల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతున్న తలారి శ్రీదేవి, వెంగడ జయంతి, వెంగడ శ్రావణిలకు మంజూరైన రూ.10వేల పింఛన్‌ను సర్పంచ్ రమేష్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనిమియా బాధితుల పక్షాన ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని బాధితులకు ఎప్పుడూ లేని విధంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ఎనిమియా వ్యాధి నిర్ధారణ అయితే నెలకు 10వేలు పింఛన్‌ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని గిరిజన ప్రాంతంలో సెకిల్‌సెల్ ఎనిమియా బాధితులు లేకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించిన ఐటీడీఏ సిబ్బంది



రంపచోడవరం, జూలై 4, ప్రభాతవార్త

దేశం కోసం చిన్నతనంలోనే బ్రిటిష్ వారిపై పోరాటం చేసి ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజును స్మరించుకునే బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం బ్రిటిష్ వారిపై గిరిజన ప్రాంతంలోనే గిరిజనులతో చిన్నతనంలోనే పోరాటం చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు వారికి ఘనంగా నివాళులర్పించే బాధ్యత అందరిపై ఉండాలని ఆయన అన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారిపై పోరాటం చేయటం వలనే మనకు స్వతంత్రం రావడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రాంతంలోని గిరిజనులు అల్లూరి సీతారామరాజుకు మద్దతుగా ఉండి బ్రిటిష్ వారిపై అనేక పోరా టాలు చేసి అనేకమంది ప్రాణాలర్పించి మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన అమరవీరులందరికీ ఎప్పటికప్పుడు స్మరించుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర కూడా అందరూ తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలోని ఈ జిల్లాకు అల్లూరి సీతారామరాజు జిల్లా నామకరణం చేయటం వలన మనందరం చాలా సంతోషించవలసిన విషయమని ఆయన అన్నారు. ఐటీడీఏ పరిపాలన అధికారి డివిన్వి రమణ. పిహెచ్ఓ కే.చిట్టి బాబు. ప్రాజెక్ట్ అగ్రికల్చర్ అధికారి రాంబాబు, ఎస్ ఓ మార్తమ్మ, గిరిజన సంక్షేమ శాఖ సూపరిటెండెంట్లు బి.కిషోర్, రమణ, డిప్యూటీ తహశీల్దార్లు చైతన్య బాబు, విశ్వనాథం, సీనియర్ అసిస్టెంట్లు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రావు, ఝాన్సీ, రాజు, భీమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చక్రధర్, పీటర్, లక్ష్మీ రెడ్డి, రాజమణి, నాగభూషణం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే



రంపచోడవరం, జూలై 4, ప్రభాతవార్త

ఏజెన్సీలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై అన్ని విషయాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ముందుగా స్టోర్ రూమ్, క్లాస్ రూములు, విద్యార్థులు పడుకునే బెడ్లు, వంటసాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ప్రతి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆహార పదార్థాలు మెనూ ప్రకారం అమలు చేయాలని అదేవిధంగా నిత్యవసర వస్తువులు కాయగూరలు ఎప్పటికప్పుడు వెండర్లు తాజా గలవి తీసుకొచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. నిత్యవసర వస్తువులు క్వాలిటీ గలవి సరఫరా చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిజా అధికారులు ఆయన ఆదేశించారు. ప్రతివారం రెండుసార్లు స్కిన్ లెస్ చికెన్ వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిరోజు ఆహార పదార్థాలు ఏఏవి పెట్టుచున్నవి అదేవిధంగా వేడి వేడి ఆహార పదార్థాలు విద్యార్థులకు పెట్టాలని అదేవిధంగా ప్రతిరోజు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పినవి అర్థమవుచున్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. అదేవిధంగా జగనన్న విద్యా దీవెన కిట్లు అందరు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందినవి లేనిది ఆరా తీశారు అదేవిధంగా ఈ ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ పాఠశాల పరిశుభ్రత. విద్యార్థుల ఎన్రోల్మెంట్పై ప్రాజెక్ట్ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఏపీ ఆర్ స్కూలు. జూనియర్ కాలేజీని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిఎస్ కుమార్. ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా ఎలుగుబంటి మృతి



హుకుంపేట, జూలై 4, ప్రభాతవార్త

మండలంలోని రంగశీల పంచాయితీ గ్రామంలో అనుమానాస్పదంగా ఎలుగుబంటి మృతి చెందింది. మంగళవారం ఉదయం గ్రామస్తుల కొంతమంది మామిడి చెట్ల వద్ద మామిడిపల్లి సేకరణకు వెళ్ళినప్పుడు కొన ఊపిరితో ఉన్న 13సం.ల వయసు గల ఎలుగుబంటి కనిపించింది. గ్రామస్తులు పరుగులు తీస్తూ గ్రామంలో సమాచారం అందించారు. అయితే అప్పటికే కొన ఊపిరితో కొట్టుకుంటున్న ఎలుగుబంటి మృతి చెందింది. విషయమై పాడేరు డిఆర్వో యామిని, హుకుంపేట పశు వైద్యాధికారి చరణ్ తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన ఎలుగుబంటిని పరిశీలించి శవ పంచానామ నిర్వహించి పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీ శాఖ, పశువుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



హుకుంపేట, జూలై 4, ప్రభాతవార్త

తెల్ల దొరలను తరిమికొట్టిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసినా పోరాటాలను స్మరించుకుంటూ ఆయన అశయ సాధన కోసం మనం పని చేయాలనిఅరుకు మార్కెట్ డైరెక్టర్ కిరసాని రాందాస్ కోరారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెల్ల దొరలు బానిసత్వం నుంచి మనల్ని విముక్తి కలిగించడం కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడని స్పష్టం చేశారు. ఆయన ఆశయాలు నేటి తరం విద్యార్థులకు తప్పనిసరిగా ఉపాధ్యాయులు బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి బాలాజీ, సిబ్బంది రాజశేఖర్, గణేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో ధృవపత్రాలు పంపిణీ చేసిన వైస్ఎంపీపీ సూడిపల్లి కొండలరావు

హుకుంపేట, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని గన్నేరుపుట్టు సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష ప్రోగ్రాంలో హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు పాల్గొని,ఇద్దరు సర్పంచ్‌లతో కలిసి ధృవపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు, పెళ్లి, మరణ, ఆదాయం, కుటుంబ సర్టిఫికేట్, కార్డులో నమోదు, తొలిగింపు, పట్టా మ్యుటేషన్, లేట్ బర్త్ సర్టిఫికెట్‌లతో పాటు ఆధార్ కార్డుకు, ఫోన్ నంబర్ లింక్ నిర్వహించామని, ఇంకా సర్టిఫికేట్‌లు కావలసిన వారు సంప్రదించాలని కొరారు. ఈ కార్యక్రమంలో గన్నేరుపుట్టు సర్పంచ్ సోకేలి కృష్ణా రావు, చీకుమద్దుల సర్పంచ్ సూకూరు బొంజన్న దొర, వైస్ సర్పంచ్‌లు మజ్జి మత్స్య రాజు, మర్రి ఉత్రన్న, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఈఓపీ ఆర్డీ గంజాయి అశోక్ కుమార్, డీపీఓ తమర్భ కొండల రావు, ఎంఏ ఓ.లీలావతి, సెక్రటరీ ప్రశాంత్ బాబు, వీఆర్ఓ చంద్రకళ, మహిళ పోలీస్ బేబీ శ్యామిలి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ డానియల్, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేష్, వెటర్నరీ పీ.సన్యాసి రాజు, ఏఎంఎం రాధా, డీఏ కొర్ర లావణ్య, సచివాలయం కన్వీనర్‌లు దూసూరు కర్రన్న, గెమ్మేలి కృష్ణా రావు, గృహ సారథులు ఏడేల సింహాద్రి, సాగరి బాలకృష్ణ, బోయిని రాజులమ్మ, పాంగి లక్ష్మీ, వాలంటీర్లు బోయిని వెంకట రావు, సాగరి, మచ్చన్న, బద్నెని లక్ష్మణ్, గెమ్మేలి జ్యోతి, సత్యవతి, మురళి, రాజులమ్మ, జానకమ్మ, బాబూరావు, జయకృష్ణ, పోతురాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి రంగాకు నివాళులు



నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త

కాపు ఉద్యమ నాయకుడు పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా 76వ జన్మదినోత్సవ సందర్భంగా మం డలంలోని నక్కపల్లి, ఉప్మాక, ఉద్దండపురం, రమణయ్యపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించి నివాళులర్పించారు. వంగవీటి మోహన రంగా సమాజానికి చేసిన పలు సేవా కార్యక్రమాలు గుర్తు చేసుకున్నారు రంగ మిత్ర మండల సభ్యులు, సంఘ నాయకులు బొల్లం బాబ్జి, పొడగట్ల పాపారావు, వెంకటేశ్వరరావు, పేకేటి రాజారావు కొప్పిశెట్టి వెంకటేష్, వీసం రాజు, కోసూరు శ్రీను, మీగడ సత్యనారాయణమూర్తి, కొలనాటి తాతాజీ, కర్రీ వెంకట సత్యనారాయణ, దేవవరపు లోవరాజు, ముద్ద శ్రీను, ముద్ద త్రినాధ రావు, సురేష్, ఆకేటి రమణ, అడ్డూరి చిన్న ఉన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరణ



ఎస్.రాయవరం, జూలై 3, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండల విద్యాశాఖాధికారిగా అప్పారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యాశాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు విద్యా సంక్షేమ పథకాలను ప్రత్యేక ప్రణాళికతో అమలు జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మూర్తి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరికి ఘన నివాళులు




నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త


మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద తన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు లాంటి ధైర్యం కలిగిన వీరుడు విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు, అధ్యక్షులు ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, నక్కపల్లి సర్పంచ్ నేతలు జయ రత్నకుమారి, ఎంపిటిసిలు మెరుగు నాగేశ్వరరావు, పి.రమణ, ఈవో పిఆర్ డి.వెంకట్ నారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వంగవీటి రంగాకు నివాళులు

నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త



కాపు ఉద్యమ నాయకుడు పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా 76వ జన్మదినోత్సవ సందర్భంగా మండలంలోని నక్కపల్లిలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంగవీటి మోహన రంగా సమాజంలో ఒక చరిత్ర సంపాదించారని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమాల్లో రంగ మిత్ర మండల సభ్యులు, సంఘ నాయకులు, పొడగట్ల పాపారావు, వెంకటేశ్వరరావు వీసం రాజు, మీగడ సత్యనారాయణమూర్తి, కొలనాటి తాతాజీ, కొప్పిశెట్టి హరిబాబు, అల్లాడ కొండబాబు, ముద్ద శ్రీను, ముద్ద త్రినాధ రావు, సన్యాసిరావు, కొల్లాటి బుజ్జి, సురేష్ తదితరులు ఉన్నారు.



**మండలంలోని డిఎల్ పురం, ఉద్దండపురం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సభలో మాట్లాడి ధృవపత్రాలను అందజేస్తున్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ఉన్న దృశ్యం. సభలో ఆయనతోపాటు వీసం రామకృష్ణ, అయినంపూడి మణిరాజు, లొడగల చందర్రావు, ఏనుగుపల్లి రత్నం, గోసల కాసులమ్మ, సీరం నరసింహమూర్తి, సర్పంచులు కిల్లాడ కృష్ణ, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 5 జూలై 2023


# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి

ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


11లో



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు



విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

అర్హులందరికీ ప్రభుత్వం నుంచి లభించే సంక్షేమ పథకాలు అందించబడినని లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు అన్నారు. మండలంలోని లంకవానిపాలెం గ్రామంలో మిగతా 11లో

# నాలుగేళ్ల పాలన తర్వాత 51 శాతం జనాదరణ ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్యం?

ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత కూడా అక్కడి పాలకపక్షానికి 51శాతం ప్రజాదరణ సాధ్యమేనా? అనే ప్రశ్నకు జనరంజకంగా ప్రభుత్వాన్ని నడిపే పార్టీకి ఇది సంభవమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాజాగా నిరూపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని మతాలు కులాల ప్రజల మద్దతుతో జనసంక్షేమమే ఏకైక లక్ష్యంగా 2019 నుంచీ ముందుకు సాగుతున్న వైఎస్సార్సీపీకి 51శాతం ప్రజల మద్దతు లభిస్తుందని తాజా సర్వేలో తేలింది ప్రసిద్ధ మీడియా సంస్థ టైమ్స్ నౌ నవ భారత్ ఈటీజీతో కలిసి ఈ జనాభిప్రాయసేకరణ జరిపింది. లోక్ సభ ఎన్నికలకు ఏడాది ముందు దేశవ్యాప్తంగా జరిగిన ఈ సర్వేలో ఆంధ్రప్రదేశ్ వరకై చూస్తే పాలకపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలోని మొత్తం 25సీట్లలో 24నుంచి 25వరకూరావచ్చుని స్పష్టమైంది. అంతేకాక పోలయ్యే మొత్తం ఓట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెరెడ్డి నేతృత్వంలోని ఈ పార్టీకి 51వ శాతం ఓట్లు వస్తాయని కూడా ఈ సర్వే మిగతా 11లో

# రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన రోశయ్య

రోశయ్య 90వ జయంతిలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి








విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో రోశయ్య చెరగని ముద్ర వేశారని రా ష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. మాజీ గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 90వ జయంతి కార్యక్రమం స్థానిక శ్రీ కన్య ఫార్చ్యూన్ హోటల్‌లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అమర్నాథ్ పాల్గొని మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల తన రాజకీయ జీవితంలో రోసయ్య అనేక కీలక పదవులు పోషించి వాటికి వన్నె తెచ్చారని అన్నారు రాష్ట్రంలోని అన్ని మండలాలలో పర్యటించిన ఏకైక మంత్రి రోశయ్య అని అమర్నాధ్ గుర్తుచేసుకున్నారు. ఎన్టీరంగా ముఖ్య అనుచరునిగా రోశయ్య వ్యవసాయ రంగంలోఅనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. 11నెలలు ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్య తనదైన శైలిలో పరిపాలన సాగించారని అన్నారు. గంతో కాంగ్రెస్ పార్టీలో అనేక గ్రూపులు ఉండేవని ఎన్ని గ్రూపులు ఉన్నా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు ఏవరైనా ఆయన పక్కన కీలక బాధ్యతలు పోషించే మంత్రిత్వ శాఖలో రోశయ్య ఉండేవారంటే ఆయన రాజకీయ చతురత పానాదక్షత, తీసుకున్న నిర్ణయాలు అన్నిటికి మించి ఆయన వ్యక్తిత్వమే కారణమని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అత్యధికసార్లు బడ్జెట్ పెట్టిన ఏకైక ఆర్థిక మంత్రి రోశయ్య ఆర్థిక మంత్రిగా పనిచేసినప్పుడు తన ఇంట్లో ఏ విధంగా ఆర్థిక వ్యవహారాలు చూసుకునేవారు ప్రభుత్వంలో కూడా అదే వైఖరిని అనుసరించారని చెప్పారు. కాంగ్రెస్సేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పుడు ఆ ప్రభుత్వానికి రోశయ్య మిగులు బడ్జెట్ను అందించే వారిని తెలియజేశారు. ఆయన వివిధ ప్రభుత్వాలలో పనిచేసినప్పుడు కుటుంబ సభ్యుల నుంచి అప్పుడు సిఫార్సులు స్వీకరించలేదని ఆయన చెప్పారు. రోశయ్య సభలో ప్రసంగించినప్పుడు ప్రతిపక్షాలు భయపడిపోయేవని ఆయన ప్రశ్నలకు ప్రతిపక్షాలు బదులిచ్చే పరిస్థితి ఉండేది కాదని అమర్నాథ్ అన్నారు. తన తండ్రి గురునాధరావు రోశయ్య పార్లమెంటు సభ్యులుగా కలిసి పనిచేసినప్పటికీ అనుభవాలను అమర్నాథ్ గుర్తు చేసుకున్నారు సిద్ధేశ్వరానంద భారతి స్వామి మాట్లాడుతూ విద వినయం రోశయ్య సొంతమని అన్నారు సాంస్కృతిక రంగా అభివృద్ధికి ఆయన ఎలనలేని సేవలు అందించారని స్వామి చెప్పారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ రోశయ్య కారణంగానే ఎన్టీ రామారావు విధానమండలిని రద్దు చేశారని అన్నారు సంకల్పమని నీతి నిజాయితీలతో కూడిన రాజకీయం నా మహా వ్యక్తి అని కొనియాడారు. రోశయ్య అల్లుడు పారిశ్రామిక వేత్త పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 50ఏళ్ల తన రాజకీయ జీవితంలోఎవరిని నొప్పించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య ప్రముఖులు, రోశయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు


11లో



# సీనియర్ ప్యాకేజి స్టార్ హరిరామ జోగయ్య

-పెన్ను కూడా పట్టుకుని పట్టుకోలేని అతనికి లేకాస్త్రాలు ఎందుకు?

-జోగయ్య లేఖకు తీవ్రంగా స్పందించిన మంత్రి అమర్నాథ్


11లో

# నగరంలో జివిఎంసీ కమిషనర్ సుడిగాలి పర్యటన

కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ


11లో

# స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యేక అధ్యాయం అల్లూరి : మాజీ మంత్రి ముత్తంశెట్టి





11లో

# ఈపీడిసిఎల్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు


11లో



# సబ్సిడీపై టమాటాల విక్రయం




విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

నగరంలోని మూడు రైతు బజార్లలో రాయితీపై టమాటా ఆదివారం విక్రయించి సోమవారం ఆపేశారు. తిరిగి మంగళవారం విక్రయాలు ప్రారంభమయ్యాయి. తగినంత సరకు అందుబాటులోకి లేకపోవడంతో అమ్మలేకపోయామని అధికారులు తెలిపారు. మంగళవారం నుంచి మళ్లీ కిలో రూ. 50 చొప్పున విక్రయించారు. ఇందుకోసం సుమారుగా 600 బాస్కెట్లను పలు రైతుబజార్లకు మిగతా 11లో

# పవర్ ఫుల్ 'టాస్క్‌ఫోర్స్'

- సిటీఎఫ్ పరిధిలోకి విశాఖ సిటీ - ఇకపై అన్నీ తరహా కేసుల నమోదు, దర్యాప్తు బాధ్యత - ప్రశాంత విశాఖే లక్ష్యంగా హోంశాఖ ఉత్తర్వులు


11లో

## వివాహిత హత్య... హత్యచేసిన వ్యక్తికి యావజ్జీవకారాగార శిక్ష



పాయకరావుపేట, జూలై 4 ప్రభాతవార్త

ఇందిరాకాలనీకి చెందిన బొల్లంరాజ్యలక్ష్మికి 2015 ఏడాదికి ముందు వేరేవ్యక్తితో వివాహం జరిగింది. వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో భర్తను వదిలి రాజ్యలక్ష్మి తల్లి వద్ద ఉంటోంది. కొద్దిరోజులు అనంతరం లింగాలకాలనీకి చెందిన రావాడ ఏసు అనేవ్యక్తితో రాజ్యలక్ష్మి వివాహేతరసంభందం పెట్టుకుని జీవిస్తుంది. కొద్దికాలం అనంతరం రాజ్యలక్ష్మిమీద మోజుతీరిన రావాడ ఏసు అక్టోబర్ 1వ తేదీన అర్ధరాత్రి రాజ్యలక్ష్మిని ఒకపథకం ప్రకారం చెట్టుకు పీకనొక్కి లోహపు కడియంతో గెడ్డం క్రింద నొక్కడంతో రాజ్యలక్ష్మి మరణించింది. ఈమేరకు తనకుమార్తె రాజ్యలక్ష్మిని రావాడ ఏసు హత్యచేసాడంటూ తల్లి ఇచ్చిన పిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో రావాడ ఏసుకు జీవితకాలం కఠినకారాగారశిక్ష అలాగే రూ.5 వేలు జరిమానా విధిస్తూ 10వ ఎడిజెకోర్టు తీర్పువెల్లడించింది. జిల్లాఎస్పీ కెవి మురళీకృష్ణ దర్యాప్తు అధికారులైన ఇన్స్పెక్టర్లు కెవెంకట్రావు, జీరాంబాబులను అడిషినల్ పీపీ విదేవానందరావును అభినందించారు.

## రేషన్ డిపో అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏపి ఫుడ్ కమీషన్ సభ్యులు కాంతారావు

### విధులు సక్రమంగా నిర్వహించని డీలర్లు అంగన్వాడీ - టీచర్లకు మెమోలు జారీ దిశగా ఆదేశాలు

పాయకరావుపేట, జూలై 4 ప్రభాతవార్త



రేషన్ డిపోలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఆంధ్ర రా ష్ట్రపుడ్ కమీషన్ సభ్యులు బి.కాంతారావు అవకతవకలు గుర్తించిన నేపధ్యంలో వారికి మెమోలు జారీ చేయాల్సిందిగా సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మంగళవారం పాయకరావుపేట పట్టణంలో పలు రేషన్డిపోలను అంగన్వాడీ కేంద్రాలను ఎస్సీ గొడౌన్లను హైస్కూళ్ళను పరిశీలించారు. 6 రేషన్డిపోలో 153 బస్తాలు తేడాలను గుర్తించారు. 40 నెంబర్ డిపోలో 2 బస్తాలు తేడా గమనించారు. ఒక డిపోలో డీలర్లేని విషయం గుర్తించారు. వ్యూవర్సు కాలనీ, పాతహరిజనపేట, దుర్గాకాలనీ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు సంభందించిన రిజిష్టర్లలో దిద్దుబాట్లు ఎక్కువగా ఉండటంతో ఆరాతీశారు. విధులు సక్రమంగా నిర్వహించని డీలర్లు, అంగన్వాడీ టీచర్లకు మెమోలు జారీ చేయాల్సిందిగా సంభందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ నందకిషోర్, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్మెటలర్జీ బి. రామచంద్రయ్య, సిఎస్డిటి ఈశ్వరరావు, ఎంఈవో గాంధీ, ఐసిడిఎస్పిడి కెఅనంతలక్ష్మి, పిఒ శ్రీవిద్య, అంగన్వాడీ సూఫర్వైజర్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## పేట పిహెచ్సిని సందర్శించిన జిల్లావైద్యాధికారి హేమంత్



పాయకరావుపేట రూరల్, జూలై 4 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ ప్రాధమిక వైద్యకేంద్రాన్ని జిల్లావైద్యఆరోగ్య శాఖాధికారి హేమంత్ సందర్శించారు. పిహెచ్సి స్టాప్తో రివ్యూ చేశారు. ఆశా డేకార్యక్రమంలో భాగంగా ఆశాలు అందరికీ ఇందుకు సంభందించిన యాప్లను క్షుణ్ణ ంగా తెలియజేశారు. జాతీయ ఆరోగ్యకార్యక్రమాలపై సిబ్బంది యావన్మందికీ అవగాహన కలుగజేశారు. డెంగ్యూ నివారణ మాసోత్స వాలు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకూ ప్రతి 4 సచివాలయాలనందు విధిగా అవగాహన కల్పించి ర్యాలీలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పిహెచ్సి వైద్యాధికారులు విద్యాసాగర్, పద్మప్రియ, ఎంపిహెచ్ఈవో వెంకటరమణ, ఎంపిహెచ్ఎస్ ఎంనాగేశ్వరరావు, పిహెచ్ఎన్ శాంతిరత్నం, హెచ్వి విజయకుమారి ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాలను నెరవేర్చిన ముఖ్యమంత్రి : ఎంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త



గిరిజన ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నెరవేర్చారని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం అల్లూరి 125వ జయంతిని పురస్కరించుకుని రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంనవద్ద జరిగిన కార్యక్రమంలో అల్లూరి చిత్రపటానికి యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావులు పూలమాలలను వేశారు. యంపిపి మాట్లాడుతూ అతి చిన్నవయస్సు 26సం.లో దేశ స్వాతంత్ర్యం కోసం అశువులు బాసిన ఆవిప్లవమూర్తి స్మృతులను గుర్తించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో గిరిజనులకు కొండుపోడు హక్కు పత్రాలు ఇవ్వడం, మారుమూల గ్రామాల్లో ఇళ్ళ వద్దకే సంక్షేమ పథకాలను అందించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వలసల నివారణకు ఉపాధి పనికల్పన, అల్లూరి నడయాడిన ప్రాంతాన్ని కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేసి అల్లూరి పేరు బావితరాలకు గుర్తుండేలాముఖ్యమంత్రి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్కుమార్, దాట్ల వెంకటేష్రాజు, వైసిపి నేతలు చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, పంచాయతీ కార్యదర్శులు, యంపిడిఓ, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**అల్లూరి పేరు చిరస్మరణీయం : ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్**

విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు పేరు చిరస్మరణీయమని రాజవొమ్మంగి పోలీస్స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా అల్లూరి దాడి చేసిన పాత పోలీస్స్టేషన్ ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి ఆయన పూలమాలలను వేసి, నివాళులను అర్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. దుర్గానగర్లో జరిగిన కార్యక్రమంలో చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు అల్లూరి విగ్రహానికి పూలమాలలను వేసారు. జెడ్డంగికి చెందిన ప్రవేటు వైద్యులు బొల్లం వెంకటరమణ వస్త్రాలను పంపిణీ చేసారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పుట్టా రామరాజు, వజ్రపు అప్పారావు పూలమాలలను వేసారు. రాజవొమ్మంగి జెడ్పి హైస్కూల్లో చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఇన్చార్జి హెచ్.ఎం పూలమాలలను వేసారు. ఈకార్యక్రమాల్లో పి.సత్యనారాయణ, సోమిరెడ్డి రాజు, జిలానీ, ప్రజలు పాల్గొన్నారు. బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడులో అల్లూరి విగ్రహానికి పాశెం శేషగిరి పూలమాలలను వేసారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



### నక్కపల్లి నూతన ఎంఈవో నరేష్

నక్కపల్లి, జూలై 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నక్కపల్లి ఎంఈవో కెనరేష్ తెలియజేశారు. ఇటీవల జరిగిన ఎంఈవోల బదిలీ ప్రక్రియలో భాగంగా నక్కపల్లి ఎంఈవో-1గా బదిలీపై వచ్చిన నరేష్ను ఎంఈవో కార్యాలయంలో పిఆర్టియు మండలశాఖ నాయకులు టివెంకటరమణ, పి శివాజీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నరేష్ ముందుగా ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తోడ్పడతానని తెలిపారు. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులంతా సమిష్టిగా కృషిచేసి మంచి ఫలితాలను తీసుకురావాలని అన్నారు. నాడునేడు పనులపై ప్రధానంగా దృష్టిసారించి ఆపనులను పూర్తిచేయాలన్నారు. ఉపాధ్యాయులంతా పాఠ్యప్రణాళికలు తగిన కృత్యాలు ఆధారంగా భోదించాలని తాను అన్నిపాఠశాలలను సందర్శిస్తానని సందర్శనాధికారులకు వాటిని విధిగా చూపించవలసి ఉంటుందని అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వం ఆదేశించిన మెనూప్రకారం ఖచ్చితంగా వండాలని అన్నారు. త్వరలో హెచ్ఎంలతో సమావేశం ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ ఆదేశించిన పలుఅంశాలను తెలియచేయనున్నట్లు ఎంఈవో నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రతినిదులు దవరశింగి సన్యాసిరావు, ఎన్విఎస్ఆచార్యులు, చోడిశెట్టి సత్యనారాయణ, సుందరరావు, సీహెచ్ప్రసాద్, రమేష్, రవి, గోపి, రమణ, శ్రీను, నాగేశ్వరరావు, నాగదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## అల్లూరికి ఘనంగా నివాళులు... తరలివచ్చిన ప్రజలు

నర్సీపట్నం, జూలై 4 ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సంధర్భంగా కెడిపేటలో ఉన్న ఆయన సమాదివద్ద ఉత్తరాంధ్రా కోస్తా జిల్లాలకు చెందిన క్షత్రియసేవాసంఘం సభ్యులు పలువురు ప్రజలు దర్శించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గొల్ల బాబూరావు సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు లాంటి విప్లవవీరుడుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని తన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని పిలుపుఇచ్చారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జిల్లాల విభజనలో భాగంగా పాడేరును జిల్లాకేంద్రంగా నామకరణం చేస్తూ అల్లూరిసీతారామరాజు జిల్లాగా తీర్చిదిద్దడం గొప్పచరిత్రగా అన్నారు. అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంతానికి భగవంతుడు లాంటివారని అన్నారు. ఉత్తరాంధ్రాకోస్తా జిల్లాలనుంచి తరలివచ్చిన క్షత్రియసేవాసంఘం సభ్యులు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన క్షత్రియసేవాసంఘం నాయకులు డివిసూర్యనారాయణరాజు, రాజాఅశోక్బాబు, కలిదండి సత్యనారాయణరాజు, చంటిబాబు, దత్తుడురాజు, అయినంపూడిమణిరాజు, పేరాజు, కల్లేపల్లి చినఅప్పలరాజు, శ్రీపతిరాజు, రైతునాయకులు రవిరాజు, అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లిదత్తుఅప్పలరాజు, అయినంపూడి శ్రీనురాజు, సురేష్రాజు, రవిరాజు పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్లో ఇద్దరు ఉద్యోగుల బదిలీలు

రాజవొమ్మంగి, జూలై 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు బదిలీలపై వెళ్ళిన్నట్లు మంగళవారం సిడిపిఒ ఎల్.దేవమణి తెలిపారు. చెరుకుంపాలెం సెక్టార్ సూపర్వైజర్ అన్నపూర్ణ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంకు బదిలీపై వెళ్ళారన్నారు. ఆఫీసు పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ దాసరి వీరబాబు సీనియర్ అసిస్టెంట్ (యుడిసి)గా ప్రమోషన్పై రంపచోడవరం ప్రాజెక్టుకు వెళ్ళారని అన్నారు. రాజవొమ్మంగి ప్రాజెక్టులో గల 101 అంగన్వడీ కేంద్రాలు 5సెక్టార్లుగా కొనసాగేవన్నారు. అధికారులు ఆదేశాలు ఇప్పుడు నాలుగు సెక్టార్లుగా కుదింపు జరిగిందన్నారు.

## బిజేపికి పేకేటి రాజీనామా - నేడు జనసేనలో చేరిక

నక్కపల్లి, జూలై 4 ప్రభాతవార్త



బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్రకార్యవర్గసభ్యులు మాజీసర్పంచ్ ఉద్దండపురం గ్రామానికి చెందిన పేకేటిరాజారావు మంగళవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. గ్రామసర్పంచ్, ఎంపీటీసీగా గొడ్డిచెర్లసొసైటీ అధ్యక్షులుగా ఇలాఎన్నో పదవులు చేసిన విషయం తెలిసిందే. గతకొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న పేకేటి బిజెపి రాష్ట్రనాయకత్వం తీరు సక్రమంగా లేకపోవడంతో ఆపార్టీలో ఇంకా కొనసాగకూడదని నిర్ణయించుకుని రాజీనామా చేసినట్లు రాజారావు స్థానిక విలేఖరులకు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వానికి పంపిస్తున్నానని అన్నారు. బిజెపికి రాజీనామా చేసిన పేకేటి జనసేనపార్టీలో ఆపార్టీరాష్ట్ర నాయకులు గెడ్డం బుజ్జి సమక్షంలో బుధవారం ఉద్దండపురంలో ఉన్న తన ఇంటి వద్ద జరిగే సభలో పార్టీలో చేరనున్నారు. రాజారావు మాట్లాడుతూ జనసేనపార్టీ గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు పనిచేస్తానని ఆ దశలోనే 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో పవన్కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చూడాలనే ఆశతో పార్టీలో చేరుతున్నానని చెప్పారు. బుధవారం జరగనున్న సభకు రాష్ట్రనాయకులు హాజరుకానున్నట్లు తెలియజేశారు.

## నాడు టిడిపి చేసిన అభివృద్ధి తప్ప..నేడు అల్లూరిని విస్మరించిన ప్రభుత్వం



### అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్

గొలగొండ జూలై 4, ప్రభాతవార్త

అల్లూరి స్మారకప్రాంతాలరు గురి ్తంచి నాడు టిడిపి పాలనలో వాటి అభివృద్ధికి కృషిచేసింది తప్ప .. నేడు వైసిపి పాలనలో చేసిని అభివృద్ధి ఏదంటూ అయ్యన్న తనయుడు చింతకాలయ రాజేష్ ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా తెలుగు యువత అధ్వర్యంలో భారీ బైకుర్యాలీతో ఎఎల్ పురం అల్లూరి పార్కుకు చేరుకోని అల్లూరి, గంటందోర సమాదుల వద్ద పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. పార్కుల్లో ఉన్న అల్లూరి తల్లి, అల్లూరి కాంష్య విగ్రహలకు పూలమాలలు వేసి, అక్కడే ఉన్న అల్లూరి నిలువెత్తు విగ్రహనికి పూలమాలవేసి స్మరించారు. స్మారక మందిరంతో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మన్యంలో అల్లూరి నడిపిన ఉద్యం స్పూర్తిని నేడు దిగజార్చే విదంగా ప్రభుత్వం జయంతి, వర్ధంతి తప్ప మరలా ఈ ప్రాంతాన్నే మరిచిందన్నారు. నాడు-నేడు అనిచెప్పుకోనే వైసిపి ప్రభుత్వం నేడు ఏందకు అల్లూరిని విస్మరించిదని ప్రశ్నించారు. గడచిన నాలుగు సంవత్సరాల్లో పార్కులో ఒక్క అభివృద్ధి పనైనా చేపట్టిందా అన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన ఆధునీకరణనే కాపాడలేకపోయిందన్నారు. పార్కును, సమాధులను ఆధునీకరించి, ఇక్కడ విశ్రాంతి చావిళ్ల వేయిస్తే వాటిపై ఉన్న గడ్డిని కూడా తిరిగి నేయించలేని స్దితిలో ప్రభుత్వం ఉందాన్నారు. ఇప్పటికే నాల్గున్నర ఏళ్లగడిచిందని ఇకనైనా పార్కును, స్మారప్రదేశాలను అదునీకరించాలని హితవుపలికారు. లేకపోతే ఏనిమిది నెలళల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని అనంతరం తామే అభివృద్ధిని పరుగులు పెట్టించి పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. పార్కులో నాడు వేసినవే నేడు నిదర్సంగా నిలిచాయని అన్నారు. స్మారక భవనంలో డాక్యూమెంటరీ పూర్తిగా మూలకు చేరిందని, పిల్లలకు ఇంతర ప్రాంతా సందస్సుకులకు అల్లూరి చరిత్ర తెలిసేలా ఉండేదన్నారు. జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గోన్న నాయకులు ఇచ్చి లక్షల హామీలు ఏమయ్యాయని ఒక్కటైనా కార్యరూపం దాల్చిందా అన్నారు. ఇప్పటికై ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా స్మారకా ప్రాంతాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. భారీగా సాగిన బైకు ర్యాలీ.. అల్లూరి జయంతి వేడుకలకు తెలుగు యువత తరపున భారీ మండలంలో అన్ని గ్రామాల నుంచి యువకులు బైక్ ర్యాలీలో పాల్గోని అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించారు. ఎఎల్పురం పార్కువకు సాగిన ర్యాలీలో విల్లవవీరుడు జోహర్లు అంటూ నినాదాలతో మారు మ్రెగింది. 300లకు పైగా బైకులతో ర్యాలీ చేపట్టడంతో క్యార్యకర్తలు అభిమానులు ఈ ప్రపాంత ప్రజలు పులకించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్, నర్సీపట్నం కౌన్సిలర్ దనిమిరెడ్డి మదు, మాజీ ఎంపిటీసి చింతల నారాయణమూర్తినాయుడు, కుర్చర్లపాటి రవివర్మ, సుర్ల బాబ్జి, గడ్డం సత్యనారాయణ, అదపురెడ్డి ప్రభాకరరావు, పెట్ల నారాయణమూర్తిభీమిరెడ్డ సత్యనారాయణ, కామిరెడ్డి గోవింద, బెల్లపు కొండలరావు, పైల ప్రసాద్, మండల తెలుగు యువత గెడ్డం ఆనంద్, పంచాయితీల నాయుకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

## వాలంటీర్ల పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం



### కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య వెల్లడి

కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామసచివాయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఏడు గ్రామవాలంటీర్ల పోస్టుభర్తీకై అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు కోరుతున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని బూదరాళ్ల గ్రామసచివాలయం పరిధిలోని క్లస్టర్6, క్లస్టర్23, అలాగే ఆర్.కొత్తూరులో క్లస్టర్18, కొండగోకిరిలో క్లస్టర్18, కినపర్తిలో క్లస్టర్16, చిట్టింపాడులో క్లస్టర్9, కంఠారంలో క్లస్లర్1 లకుగాను గ్రామవాలంటీర్లను నియమించనున్నట్టు ఎంపిడిఒ వివరించారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ద్వారా ఈనెల 6 నుంచి 10 సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఈనెల 11న ధరఖాస్తులను పరిశీలించి 12న మండలపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి, ఎంపికకాబడిన అభ్యర్థులకు 13న ధృవీకరణపత్రాలు జారీచేసి, ఈనెల 14న ఒకరోజు శిక్షణనిచ్చి, 15న విధుల్లో జాయిన్చేసుకోనున్నట్టు వివరించారు. మరింత సమాచారం కొరకు కొయ్యూరు ఎంపిడిఒ 9491461311 సెల్నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## ఎట్టకేలకు బాలారంలో మోగిన ఎయిర్టెల్ సెల్ఫోన్లు టవర్ను ప్రారంభించిన టిడిపి సర్పంచ్ అప్పలనరస, వైసిపి నేతలు

కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త



ఎట్టకేలకు మంగళవారం నుంచి మండలంలోని బాలారంపరిసరాల్లో ఎయిర్టెల్ సెల్ఫోన్లు మోగుతున్నాయి. బాలారం పంచాయితీ సర్పంచ్ అప్పన అప్పలనరస స్థానికులైన అప్పన ఆనంద్, వైసిపినేతలు బంటుబుజ్జి, లక్ష్మీరాజ్ తదితరులతో కలిసి మంగళవారం ఎయిర్టెల్ టవర్ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ అప్పనఅప్పలనరస మాట్లాడుతూ ఈ సెల్ టవర్ నిర్మాణంవలన సుమారు 6 పంచాయితీల ప్రజలకు సెల్సౌకర్యం కలుగుతోందన్నారు. దీనివలన యాధృచ్ఛికంగానే అత్యవరవైద్య, అగ్నిమాపక,పోలీసు సేవలు అందుబాటులోనికి వస్తాయని, గతంలో 108 వాహనానికి కాల్ చేయాలంటే సెల్నెట్వర్కులేక ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. కాని ఇకనుండి ఆ కష్టాలు ఎదురుకావన్నారు. ఇదిలా ఉండగా ఎయిర్టెల్ సెల్టవర్ నిర్మాణానికి సొంతంగా స్థలం కేటాయించడమేకాక, త్వరితగతిన సెల్టవర్ నిర్మాణం పూర్తికావడానికి కృషిచేసిన బాలారం సర్పంచ్ అప్పనఅప్పలనరసను ఈ ప్రాంతసెల్ వినియోగదాలు అభినందిస్తున్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు

చోడవరం, జూలై 4, ప్రభాతవార్త



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పలరాజు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్రిటీస్ ప్రభుత్వంపై పోరాటం చేసి వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు ఆశయాలు సాధిద్దామంటూ ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ఆయన యొక్క పోరాటాన్ని దృష్టిలో వుంచుకుని అల్లూరి జిల్లా అని పేరు పెట్టినందుకు మనకి గర్వంగా వుందని అదేవిధంగా మనం పోరాటం చేసి మన యొక్క ఆశయం సాధించాలని అప్పుడే అల్లూరి సీతారామరాజు యొక్క పోరాటానికి ఆశయం నెరవేరుతుందని అన్నారు. చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో అల్లూరి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నామాల నరసింగరావు, పత్తి సత్తిబాబు, జూరెడ్డి గోవింద, దొడ్డి రమణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 87వ వార్డులో అల్లూరి జయంతి వేడుకలు


గాజువాక, జులై4, ప్రభాతవార్త.



జీవీఎంసీ 87వ వార్డు పరిధి లక్ష్మీపురంలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యయ అతిధులుగా విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. ముందుగా అతిధులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో ఒక మహాశక్తి అల్లూరి అని ఇతను జరిపిన సాయుధ పోరాటం ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు అని అన్నారు. కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 75వ వార్డు టీడీపీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

గాజువాక, జులై4, ప్రభాతవార్త



మన్యం వీరుడు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని అలాగే స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం 75వ వార్డు టీడీపీ కార్యాయలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి, పులి వెంకటరమణారెడ్డి పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం 27ఏళ్లకే చావును ధైర్యముగా ఎదుర్కొన్న ధీశాలి అని మన్యం ప్రజలను ఒకటిగా చేర్చి భారతదేశ స్వాతంత్రం కోసం రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి స్పూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ జూలై 4, ప్రభాతవార్త



అల్లూరి పార్కులో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అల్లూరి సీతారామరాజు గంటందో సమాదులలపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. అల్లూరి 125 జయంతి సందర్భంగా ఉదయం 7గంటల 30 నిమిషాలకే ఎఎల్ పురం అల్లూరి పార్కుకు చేరుకోని తమ పార్టీ నాయకులు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పిటీసి సుర్ల వెంటక గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ.సర్పంచ్,జిల్లా ఎస్సిసెల్ విభాగ అధ్యక్షురాలు లోచుల సుజాతతో కలసి అల్లూరి, గంటందో, అల్లూరి తల్లి,అల్లూరి కాంస్య విగ్రహం, పార్కులో ఉన్న అల్లూరి నిలువెత్తు విగ్రహలకు పూలమాలు వేసి వివాళులు అర్పించారు. అనంతరం బయలుదేరి వెళ్ళారు. క్షత్రియ సంఘం వారి ఆధ్వర్యంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అల్లూరికి నివాళులు అర్పించారు. కొంగసింగిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహనికి కసవరాజు సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఇర్వహించారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి సుర్ల ఆదినారాయణ, పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపిర్తి పెద్దిరాజు, మండలయూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు,ఎఎసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ, సర్పంచ్లు పోలిరెడ్డి రాజుబాబు, యలమంచిలి రఘురామచంద్రరావు, పందిరి సత్యంనాయుడు, తోకల సంతోష్కుమార్, జాగు రామకృష్ణ, ఎంపిటీసిలు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ,కార్యర్సులు శ్రీనివాసరావు, రాజేష్ కార్యకర్తలు పాల్గోన్నారు.

## జాతీయ రహదారిపై రెండుచోట్ల ప్రమాదం



### ప్రమాదంలో రెండుకార్లు నుజ్జు -ఇద్దరికి తీవ్ర గాయాలు

చింతూరు జూలై 4 ప్రభాతవార్త

చింతూరు మండలంలో జాతీయ రహదారి ఎన్హెచ్ 30 పై రెండు చోట్ల మంగళవారం ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మండలంలోని విద్యానగరం-మద్దిగూడెం మలుపు వద్ద గిరిజన సాంప్రదాయాల్లో భాగంగా భూమి పండగ కోసం గ్రామస్తులు వాహనదారుల వద్ద చందాలకోసం చెక్పోస్టు ఏర్పాటు చేసుకోగా అక్కడ రెండు కార్లు ఆగి ఉన్నాయి. వాటిని తప్పించబోయిన టిప్పర్ డ్రైవర్ అక్కడ ఉన్న వృద్దురాలు, రెండు కార్లను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కార్లు నుజ్జు నుజ్జు అవ్వగా మడకం కన్నమ్మ అనే వృద్దురాలుకు కాలువిరిగింది. పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. అదే రహదారి పై చట్టి సమీపంలోని కూనవరం జంక్షన్ వద్ద టివియస్ వాహనాన్ని టిప్పర్ డీకొట్టగా రేపాక గ్రామానికి చెందిన సోయం సీతయ్య అనే వ్యక్తికి కాలు విరిగింది. దాంతో అతనిని 108లో చింతూరు సిహెచ్సికి తరలించారు.

## చింతూరు ఐటిడిఎలో ఘనంగా అల్లూరు జయంతి

### నివాళి అర్పించిన కలెక్టర్ సుమిత్కుమార్-పివో సూరజ్ గనోరె

చింతూరు జూలై 4 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎలో అల్లూరి సీతారామరాజు 126 జయంతిని ఘనంగా నిర్వహించారు.ఐటిడిఎ సమావేశ మందిరంలో అల్లూరి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ ,చింతూరు ఐటిడిఎ పివో సూరజ్ గనోరెలు పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి చింతూరు జూనియర్ కళాశాల ,డిగ్రీ కళాశాల నుండి విద్యార్ధిని విద్యార్థులు హాజరైనారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమములో భారత స్వాతంత్ర్య పోరాటములో అల్లూరి రగిలించిన పోరాట స్పూర్తి గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమములో ఐటిడిఎ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## 7వ తేదీన పాడేరు గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటిసంవత్సరం ప్రవేశానికి కౌన్సెలింగ్

పాడేరు,జూలై 4,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ పరిధిలో గల బాలికల గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ నిమిత్తం ఈనెల 7వ తేదీన పాడేరు ఎపిఆర్ బాలికల కళాశాల యందు రెండవ కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మొదటి కౌన్సిలింగ్లో సీట్లు పొందని విద్యార్థినులు తమ ఒరిజనల్ దృవపత్రాలలో ఉదయం 10 గంటలకు హజరుకావాలని పిఒ అభిషేక్ సూచించారు.

## గిరిజన యువత అల్లూరిని స్పూర్తిగా తీసుకోవాలి:టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు

పాడేరు,జూలై 4,ప్రభాతవార్త



మన్యం వీరుడు,విప్లవజ్యోతి అల్లూరిసీతారామరాజును స్పూర్తిగా తీసుకొని గిరిజన యువత ముందుకు సాగాలని అల్లూరి స్పూర్తితో గిరిజన హక్కులను,చట్టాలను పరిరక్షించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పిలుపు నిచ్చారు.అల్లూరిసీతారామరాజు 125వ జయంతి సందర్భంగా పాడేరు మండలం నక్కలపుట్టు జంక్షన్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు,టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు,టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి, జెఎసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.గంగరాజు, మండల తెలుగుయువత అధ్యక్షులు డుంబేరి విశ్వనాథం, పాపారావు, మనోజ్, మచ్చమ్మ, కొండమ్మ, సావిత్రి అల్లూరి విగ్రహానికి పూలదండులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిండంగి, నక్కలపుట్టు, సరిబయలు తదితర గ్రామాల నుంచి గిరిజనులు పాల్గొన్నారు.

## జిల్లా అగ్నిమాపక కేంద్రంలో అల్లూరికి ఘన నివాళులు



పాడేరు,జూలై 4,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు 125వ జయంతి పురస్కరించుకుని అగ్నిమాపక కార్యాలయంలో ఘనంగా అల్లూరి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరిసీతారామరాజు చిత్రపటానికి మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అల్లూరికి నివాళులు అర్పించిన వారిలో జిలా్ల ముఖ్యఅధికారి బి.లక్ష్మణస్వామి,పాడేరు కేంద్ర అధికారి కె.పి.నాయుడు,సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

కశింకోట,జూలై 4 ప్రభాతవార్త



స్వతంత్ర సంగ్రామ సమరయోధుడు,మన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఆసరా ఫౌండేషన్ ఇది మన బాధ్యత మరియు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు ఆద్వర్యంలో శ్రీ సూర్య అభయాంజనేయ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 125 మంది రక్తదానం చేసి అల్లూరి సీతారామరాజు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా కూర్మన్నపాలెంలో వరల్డ్ మెకానికల్ డే


గాజువాక, జులై4, ప్రభాతవార్త



కూర్మన్నపాలెంలో వరల్డ్ మెకానికల్ డే సందర్భంగా స్టీల్ సిటీ టూ వీలర్స్ మోటర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెదగంట్యాడలో స్టీల్ప్లాంట్ ఆసుపత్రి ప్రారంభం

గాజువాక, జులై4, ప్రభాతవార్త



పెదగంట్యాడ స్టీల్ప్లాంట్ ఆసుపత్రిలో స్టీల్ వైఎస్ఆర్టీయూసీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. అనంతరం మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ కోసం ఇల్లు భూములు సర్వస్వం కోల్పోయిన నిర్వాశితుల కాలనీలో గత 40సంవత్సరాల నుండి సరైన వైద్య సదుపాయాలు నిర్వాశితుల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రక్త పరిక్షలతో పాటు ఎక్సరే, ఈసీజీ, స్కానింగ్, ఈఎన్టీ వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. అలాగే క్రిటికల్ కండిషన్లో పేషంట్ను ఇక్కడ నుండే రిఫెరల్ సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గొందేశి అప్పలరెడ్డి, వాసా అప్పలరెడ్డి, పెద్దాడ కనకరాజు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి సీతారామరాజు 126వ జయంతి

చింతూరు జూలై 4 ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఆత్మవిశ్వసంతో ఎలా పోరాడారో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమములో అధ్యపకులు యస్యస్పివోజి హారతి,జి.వెంట్రావు,వై.పద్మా,శేఖర్,అప్పన్నమ్మ,శకుంతల,శైలజ,మౌనిక,గౌతమి తదితరులు పాల్గోన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**



డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు మన్యం వీరుడుజయంతి వేడుకలు మన్యం వీరుడు విప్లవజ్యోతి భారత జాతీయోద్యమానికి స్ఫూర్తి ప్రధాత, తెలుగువారి సాహసానికి ప్రతీక అయిన అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు ఘనంగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలిచి వారిలో చైతన్యం కలిగించి బాధల నుంచి భవిష్యత్తువైపు మార్గం చూపించిన మహనీయుడు అల్లూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు జాతీయసేవా పథకం అధికారులు డాక్టర్ వి రత్నభారతి, డా. పి. ఉమామహేశ్వరరావు డా. వి సుధీర్, ఎన్ఆరిస కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీవాణి తదితరలు పాల్గొన్నారు.

# గడప గడపుకు మన ప్రభుత్వం కార్యక్రమంలో టెక్కలి ఇంచార్జి కాయల వెంకటరెడ్డి



**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**

టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాలి మండలం, కొత్తపేట గ్రామం నందు బంగారమ్మ అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకుని టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్ధిని దువ్వాడ వాణి శ్రీనివాస్ నిర్వాహణలో టెక్కలి నియోజకవర్గం కొటబొమ్మాళి మండలంకొత్తపేట





సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కోటబొమ్మాళి మండల కన్వీనర్ జెసిఎస్‌లు సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనరుల, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ మెంబర్స్, గృహసారధులు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా కన్వీనర్లు కోకన్వీనర్లులు పాల్గొన్నారు.

# గీతంలో డిగ్రీ కోర్సుల ప్రవేశాలు

**రుషికొండ, జూలై 4, ప్రభాతవార్త**

జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2023-2024 విద్యా సంవత్సరం నుంచి 4ఏళ్ళ డిగ్రీ కోర్సులు ప్రారంభిస్తోందని విశ్వవిద్యాలయం ప్రవేశాలు విభాగం డైరెక్టర్ ఉదయ్ కుమార్ వెల్లడించారు విశాఖపట్నం, హైదరాబాద్, తెలంగాణాలో ప్రాంగణాలు కలిగిన గీతం ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ , లా, ఆర్కిటెక్చర్ మెడికల్, ఫారామెడికల్, ఫార్మశీ, నర్సిర్ ఫిజియోధెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సీ, బిఏ బికామ్, వంటి డిగ్రీ కోర్సులను అందిస్తోందని తెలిపారు. వివిధ స్కూల్స్ క్రింద (స్కూల్ ఆఫ్ సైన్స్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , స్కూల్ ఆఫ్ లా స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్) ఆఫర్ చేస్తున్న డిగ్రీ కోర్సులను నూతన విద్యావిధానానికి అనుగుణంగా నిపుణుల సహకారంతో ఉన్నతంగా రూపొందించామన్నారు. బహుముఖ కోర్సులు నిర్వహిస్తున్న గీతం వంటి విద్యాసంస్థలలో విద్యార్ధులకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. 4ఏళ్ళ డిగ్రీ కోర్సులలో ప్రవేశం పొందేవారు మేజర్ సబ్జెక్ట్ ఎంపికతో పాటు మైనర్ సబ్జెక్టులుగా తమకు నచ్చిన అంశాలను ఏ విధంగా చదివి ప్రయోజనం పొందవచ్చో ఆయన వివరించారు. వీటిలో ప్రవేశాలకు గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్-2023) నిర్వహిస్తున్నామని ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్ షిప్‌లను అందజేసినట్లే ఆయన వెల్లడించారు. ఈఏడాది గీతంలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించామని గీతం వెబ్‌సైట్ ద్వారా వివిధ కోర్సులలో ప్రవేశాలకు అర్హతలు కోర్సుల ఫీజు వంటి సమాచారంతో పాటు సిలబస్ సహితం పరిశీలించవచ్చునన్నారు.

# గీతంలో మైక్రో వాసుక్యులర్ వర్క్‌షాప్



**రుషికొండ, జూలై 4, ప్రభాతవార్త**

గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఓరల్ మేక్సి యోఫేషియల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో దంత వైద్యులకు మైక్రోవాసుక్యులర్ పై రెండు రోజుల వర్క్‌షాప్ ను నిర్వహించినట్లు విభాగం అధిపతి డాక్టర్ ఎన్ వి వి సత్యభూషణ్ తెలియజేశారు. చెన్నైకి చెందిన సవిత దంత వైద్య కళాశాల శాస్త్ర చికిత్స విభాగం నిపుణులు డాక్టర్ సెంధిల్ మురుగన్ డాక్టర్ కార్తీరవన్‌లు రిసోర్సు పర్సన్‌లుగా హాజరై ముఖానికి జరిగే శస్త్ర చికిత్స విధానాలను వివరించారు. తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి ఆపరేషన్ దియోటర్‌లో మంగళవారం దంత వైద్యులకు క్రింద దవడ, శాస్త్ర చికిత్స కాలిఎముకను ఆధారంగా చేసుకుని శాస్త్ర చికిత్స జరిపే విధానాలను నిపుణులు ప్రత్యక్షంగా చేసి చూపించారని విభాగం అధిపతి తెలిపారు. ఈసందర్భంగా వర్క్‌సాప్‌లో పాల్గొన్నవారికి గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు సర్టిఫికేట్‌లను అందజేశారు.

# అల్లూరి స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టం శెట్టి

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



అల్లూరి ఆదర్శాలను పూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా కలెక్టర్ కారా యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన, పోలీసు సూపరింటెండ్ అల్లూరి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలదండ వేశారు. అణచివేతకు గురవుతున్న గిరిజనుల పక్షంగా బ్రిటిస్ వారితో పోరాడారని స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గూర్చి మన్యం ప్రజలలో అవగాహన కలిగించి విప్లవం లేవదీశారని చెప్పారు. అదే లక్ష్యంతో అందరికీ ఉపయోగంగా ఉండే మన గ్రామం జిల్లా రాష్ట్రానికి ఏమైనా చేయాలన్నారు. పౌరులకు హక్కులను గూర్చి వారికి తెలియజేసి వారిలో స్వాతంత్రం పౌరులకు హక్కులత పాటు గా బాధ్యతలు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. పోలీసు సూపరింటెండెంట్ కె వి మురళికృష్ణ మాట్లాడుతూ సీతారామరాజు గిరిజన హకు ్కలను గూర్చి వారికి తెలియజేసి వారిలో స్వాతంత్ర కాంఠ రగిలించారని చెప్పారు. ఒక్కరూ మన్యంలో జరిగిన ఉద్యమం గూర్చి తెలుసుకొవాలన్నారు. అటువంటి మహాపురుషుల సేవలు దేశభక్తి స్మరించుకుంటూ వారి బాటలోనే డిఆర్‌ఓపి వెంకటరమణ, అడిషనల్ ఎస్పీ బి విజయభాస్కర్, అభిరాగ్‌సింగ్ రానా నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ ఏటిడబ్లుఓ నాగ శిరీష ఏబీసీడబ్ల్యుఓ సరేష్ గిరిజన సంక్షేమ పాఠశాలలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురంలో ఘనంగా అల్లూరి జయంతి

**ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త**



విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురష్కరించుకొనిమంగళవారం స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో తెలుగుదేశంపార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శప్రాయుడని, స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనివని, అల్లూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నవయస్సులోనే భారతదేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను అర్పించినటువంటి మహానుభావుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సోమనాపురం సుధాకర్, గుంజ శ్రీను, సూరిబాబు, లక్ష్మణరావు, రమ, అప్పారావు, మానేపల్లి గురజాపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమ చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరం

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**



చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామరమని విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.సియం త్రివిక్రమవర్మ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగర పోలీష్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్రపటానికి ఆయన పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం, స్వయం పాలనకోసం తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్‌పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని అన్నారు. భారతస్వాంతత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వలశక్తి అని కొనియాడారు. ప్రజల తరుపున పోరాడి వారిని చైతన్యపరిచి, స్వాతంత్ర్యపోరాటం వైపునడిపించి, భారతదేశం స్వాతంత్ర సిద్దికి కృషిచేసిన వారిలో అల్లూరి ఒకరని ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీతాభావాన్ని, దేశభక్తిని పురిగొల్పాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపితో పాటు నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, అర్మ్‌డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొని మన్యంవీరుడు, విప్లపోరాటయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులర్పించారు.

# ప్రతి ఒక్కరు గురువును ఘనంగా సన్మానించుకోవాలి



**జగదాంబ,జూలై 4,ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు గురువును ఘనంగా సన్మానించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రోటరీ విశాఖ పోర్ట్ సిటీ పూర్వ అధ్యక్షులు ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్యశర్మ ఆధ్యాత్మిక సభనుద్దేశించి పేర్కొన్నారు. అజ్ఞానమును తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే గురువును ప్రతి ఒక్కరు ఆశ్రయించాలన్నారు.జాతీయ రహదారి శ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో శ్రీగురుపాద సేవా సమితినిస్థాపించిఆధ్యాత్మిక ,లోకకళ్యాణ ఉత్సవాలను నిర్వహిస్తున్న పూజ్యశ్రీ బాలానంద శివాచార్యస్వామివారిని , మహానగర విశాఖలో నిస్వార్థంగాఆధ్యాత్మిక సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్‌ను గురుపౌర్ణమి సందర్భంగా ఘనంగా సత్కరించారు.అనంతరం సత్కారగ్రహీతలు శ్రీబాలానంద శివాచార్యస్వామి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్‌లు వారి స్పందనను తెలుపుతూ గురుపౌర్ణమి విశిష్టనతను, గురువు ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ విశాఖ పోర్ట్‌సిటీ పూర్వకార్యదర్శి సుధీర్‌చౌదరి, జిఎస్టీ వేణుగోపాల్, రాయల్, శ్రీగురుపాద సేవాసమితి సభ్యులు, మహిళాభక్తులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

## కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రిశ్యాంప్రసాద్



**జగదాంబ,జూలై 4,ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా దేశంలో పౌరహక్కుల ఉల్లంఘన యదేశ్చగా జరుతుందని మానవ హక్కుల కౌన్సిల్‌రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. హక్కులు ఉల్లంఘన జరిగిన బాధితులకు తమ కౌన్సిల్ అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందన్నారు. రామ్నగర్‌లోని కౌన్సిల్‌కార్యాలయంలో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల అలసత్వ వైఖరిపై ఆయన మండిపడ్డారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లను ఆశ్రయించినప్పటికీ బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేసారు. ఆ కమిషన్లకు నామమాత్రపు అధికారాలు ఉండడం వల్ల ప్రజలకు పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదన్నారు.మానవ హక్కుల కోర్టులను ఏర్పాటుచేయాలి న ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని ఆవేదనను వ్యక్తం చేసారు.ఈనెల 12న మానవ హక్కుల కౌన్సిల్ 24వ వార్షికోత్సవం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో దామోదర్ సంజీవయ్య న్యాయవిశ్వవిద్యాలయం వ్యవస్థాపక వైస్‌చాన్సలర్ ఆచార్య వై.సత్యనారాయణ, ప్రస్తుత వైస్ చాన్సలర్ డాక్టర్ సుధ, పలువురు న్యాయనిపుణులు, ఆచార్యులు పాల్గొంటారని తెలిపారు. విలేకరుల సమావేశంలో కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీరమణ, కార్యనిర్వాహక కార్యదర్శి రావాడ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రైనింగ్ మిషన్‌కు ఐఎస్ఓ సర్టిఫికేట్

**జగదాంబ,జూలై 4,ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర చేతుల మీదుగా ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రెయినింగ్ మిషన్‌కు ఐఎస్ఓ సర్టిఫికేట్ ప్రదానం చేసారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో హైమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్‌ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటిశివ, సన్‌గ్రీన్ సిఒఒ డాక్టర్ శృతి సమక్షంలో సర్టిఫికేట్ అందచేసారు. ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రెనింగ్ మిషన్‌ను అత్యంత క్వాలిటీ మేనేజ్మెంట్‌గా గుర్తిస్తూ ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికేట్‌ను డిప్యూటీ సిఎం రాజన్నదొర మిషన్ ఎండికి ప్రదానం చేసారు. ఈ కార యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, అరకు ఎంపి గొట్టేటి మాధవి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్‌గ్రీన్ సిఇఒ శృతి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు తమ సంస్థ కృషిచేస్తుందన్నారు. ఐటిడిఎ పరిధిలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో చక్కని గ్రీనరీ ఏర్పాటు చేసే అవకాశం తమ సంస్థకు లభించడంపట్ల ప్రభుత్వానికి, అధికారులకు అభినందనలు తెలిపారు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చిత్తశుద్దితో కృషిచేయాలని డాక్టర్ శృతి పిలుపునిచ్చారు.

# జగన్మోహనరెడ్డి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

## -జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



అనకాపల్లి రింగ్‌రోడ్డులో ఉన్న వైఎస్సార్సీపి కార్యాలయంలో వైఎస్సార్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయంచేస్తానని సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి పార్టీని మరింత బలోపేతంచేస్తాననిజిల్లాలో ఉన్న ఎమ్మెల్యేతతో ఎంపితో కలిసి పారీ బలోపేతానికికృషిచేస్తానన్నారు. అధికారంలో ఉండగా బిసిలను పట్టించుకోనిచంద్రబాబకు ఇప్పుడు బిసిలు గుర్తొచ్చారా అని ఎద్దేవా చేసారు. ముసలితనంలో ఉన్న మతిలేనిచంద్రబాబుని ప్రజలు నమ్మేస్తితిలో లేరన్నారు. ఎన్నికుట్రలు చేసినా రాన్ను 2024 ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ జగన్ సిఎం కావడం తథ్యమన్నారు. త్వరలో అనకాపల్లి వైఎస్సార్సీపి జిల్లా కార్యాలయం త్వరలో ప్రాంభిస్తామని ఇప్పటికే పనులు పూర్వతున్నాయని అప్పటివరకు సోదరుడు మంత్రి గుడివాడ అమర్నాథ్ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంద్రేగుల విష్ణుమూర్తి, అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు, మాడుగుల జడ్పీటిసి ఈర్లఅనూరాధ, జాజుల రమేష్, పలకరవి కొణతాల మురళీకృష్ణ, ఆళ్ళనాగేశ్వరరావు, పెద్దిశెట్టి గోవిందు, అధిక సంఖ్యలో వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

# బాలుడి అదృశ్యం



**ఆరిలోవ, జూలై 4, ప్రభాతవార్త**

బాలుడి అదృశ్యంపై ఆరిలోవ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదయింది. ఎఎస్ఐ చిన్నమ్మనాయుడు తెలిపిన వివరాలు మేరకు ఆరిలోవ కాలనీ ప్రగతినగర్‌లో నివాసముంటున్న ఎండీ అర్మాన్ అలీయాస్ బాబ్లర్ (13) అనే బాలుడు కనబడుటలేదని తండ్రి సాలెహా ఖాతార్ ఆరిలోవ పోలీసు స్టేషన్‌కు పిర్యాధి చేశారు. ఈ నెల 2వ తేదిన ట్యూషన్‌కు వెళ్ళిన అర్మాన్ ఇంటికి తిరిగి రాకపోవడంతోతన బంధువులకు, స్నేహితులకు సంప్రదించిన ఆచూకీ లభించలేకపోవడంతో పోలీసులకు పిర్యాధి చేశారు. బాలునికి మాటలు రావాని, నలుపు రంగు హాఫ్ ప్యాంటు, గ్రే కలర్ టీ - షర్ట్ ధరించినట్లు పిర్యాధిలో పేర్కొన్నారు. బాలుని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఆరిలోవ పోలీస్ స్టేషన్ నెంబర్ 7075477887కు సమాచారం అందజేయాలని పోలీసులు సూచించారు.

# క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన ముత్తంశెట్టి

**భీమునిపట్నం, జూలై 4, ప్రభాతవార్త**



చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సోమవారం జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి గాయపడడం జరిగింది. వారిలో ఒకరైన మధురవాడ స్వాతంత్ర్యనగర్‌కు చెందిన పి.సుమంత్ (14)ను గాయిత్రి హాస్పటల్‌లో పరామర్శించి ఓదార్చి తల్లిదండ్రులకు వైద్యపరంగా ఎలాంటి అవసరాలు అవసరమైన మీకు నేనున్నానని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి భీమిలి



నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు. అనంతరం డాక్టర్‌లతో మాట్లాడి విద్యార్థి ఆరోగ్యం పరిస్థితిని అందిస్తున్న చికిత్స విధానంపై ఆరా తీయడం జరిగింది. పరామర్శలో ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, పోతిన ప్రసాద్, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోమ్‌మినిస్టర్‌కు 'భారతీయం కార్యక్రమం' ఆహ్వానపత్రిక అందచేత

**జగదాంబ,జూలై 4,ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న 'భారతీయం కార యక్రమం' ఆహ్వాన పత్రికను, బ్రోచర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్‌మంత్రి తానేటి వనితకు కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో యాక్మి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రతాప్‌కుమార్ కలిసి అందచేసారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భారతీయతపై మరింత అభిమానం పెంపొందించవచ్చని హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాక్మి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులను తప్పనిసరిగా పర్యవేక్షించాలి

## పనులు వేగవంతంగా పూర్తిచేయాలి -అంగన్వాడీ రికార్డుల్లో అవకతవకలు ఉంటే కఠిన చర్యలు -మాతా శిశు సంక్షేమ శాఖ విశాఖ ఆర్జేదడి జి.చిన్మయిదేవి

**అనకాపల్లి, జూలై 4, ప్రభాతవార్త**



నాడు-నేడు పథకంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లోచేపడుతునన పనులను పర్యవేక్షకులు, సిడిపిఒలు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పర్యవేక్షించాలని మాతశిశు సంక్షేమ శాఖ విశాఖ ఆర్జెడి జి.చిన్మయిదేవి అన్నారు. మంగళవారం అనకాపల్లి శాఖకార్యాలయాన్ని ఆమెసందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని సిడిపిఒలతో ఆమె మాట్లాడారు.ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న నాడునేడు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని, పనుల్లో నాణ్యతను గమనించాలన్నారు. అలాగే సూపర్‌వైజర్లు తమ పరిధిఒని అంగన్వాడీ కేంద్రాలను తరచు ఫీల్డ్ విజిట్లు చేయాలని, అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోని నిర్వహించే వివిధ రికార్డుల్లో ఎటువంటి అవకతవకలు ఉండకూడదని,ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్లో రికార్డులు అన్ని ఎప్పటికప్పుడు పొందుపరచాలని,సంబంధించిన వివరాల నమోదులో తప్పులు లేకుండా ఉండాలన్నారు. గర్భినీ మహిళలకు అందచేస్తున్న పోషకాహార వివరాలు, ఎనిమియా, వైద్యపరీక్షల వివరాలు క్షుణ్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అడుగేస్తే 'అధికార'బాధ.. తప్పలేదు మనోవ్యధ

## నిధుల్లేక కక్కలేక, మింగలేక సతమతమైపోతున్న వైసిపి సర్పంచ్‌లు?

**కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త**

'కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు రోషం', 'ముందునుయ్యి, వెనకగొయ్యి' అన్నచందంగా గ్రామపంచాయితీలకు నిధులకులేక అధికారపార్టీ వైసిపి సర్పంచ్‌ల పరిస్థితి కక్కలేక, మింగలేకన్నట్టుగా ఉన్నట్టు తెలుస్తోంది. ఒకడుగు ముందుకేసి తమగోడు బహిరంగంగా చెప్పుకుందామంటే వైసిపిమండల,నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధుల బాధపడలేక, అలాగని గ్రామపంచాయితీప్రజలకు ప్రశ్నలకు సమాధానంచెప్పలేక మనోవ్యధ చెందుతున్నట్టు తెలుస్తోంది. మండలంలోని 33పంచాయితీల్లో సుమారు 24 పంచాయితీలకుపైగా వైసిపి గెలుచుకుంది. దీనితో ఎలాగూ రాష్ట్రంలో అధికారంలోఉన్నది కూడా వైసిపి కావున ఈ వైసిపి సర్పంచులుగల పంచాయితీలకు నిధులు కాస్త ఎక్కువగా ఉంటాయని ఆశించారు. ఇందుకు భిన్నంగా ప్రస్తుత పరిస్థితి ఉండటంతో పంచాయితీల్లో ప్రజలు విన్నవించిన ఏఒక్క సమస్యను పరిష్కరించలేక, కనీసం డ్రైనేజీలు కూడా పూడికతీత తీయించలేని పరిస్తితిని సర్పంచులు ఎదుర్కొంటున్నారు. వైసిపియేతర పార్టీ సర్పంచులు తమకు నిధులు లేవని, అందుకే పంచాయితీల్లో అభివృద్ధిపనులు చేయించలేక పోతున్నామని, పంచాయితీ ప్రజలకు ధీమాగా సమాధానం చెప్పుకునే పరిస్తితి ఉంది. కాని వైసిపిసర్పంచులు మాత్రం రాష్ట్రప్రభుత్వం తమకు నిధులు ఇవ్వలేదని, ఉన్నది ఉన్నట్టు చెప్పలేక తమ పార్టీ ప్రభుత్వంమీద ఆరోపణచేయలేక లోలోన సతమతమైపోతున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సర్పంచులు ఆందోళనబాటపట్టి, ఈనెల 3న ఛలో విజయవాడకు పిలుపునివ్వడంతో వైసిపి సర్పంచులు ఈ ఆందోళనకు వెళ్దామని లోలోన భావించినప్పటికీ, స్వపార్టీకి చెందిన ఎంపిపి, ఎమ్మెల్యేస్థాయి నాయకుల మాటను దిక్కరించలేక, వారు గీచిన గీతను దాటలేక వైసిపి సర్పంచులు లోలోన మదనపడిపోయిన్నట్టు తెలుస్తోంది. సర్పంచులు తలపెట్టిన విజయవాడ ఆందోళనకు ఏపి పార్టీలకు చెందిన ఎంతమంది సర్పంచులు హాజరవుతున్నారు? ముఖ్యంగా వైసిపి సర్పంచుల వైఖరి ఎలా ఉంది? అనే కోణంలో ఇంటలిజెన్సు అధికారులు కూడా దృష్టిసారించినట్టు తెలుస్తోంది. మరి ముమ్మందు నిధులలేమిపై వైసిపిసర్పంచులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో? వేచిచూడాల్సిందే.

# ఘనంగా క్రైస్తవ ఆత్మీయ సమావేశం

**జగదాంబ,జూలై 4,ప్రభాతవార్త**

'భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో క్రైస్తవ ఆత్మీయ సమావేశంను టిడిపికార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా విశాఖపార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఉరుకూటి దేవిడ్ మాట్లాడుతూ అపోస్తులుడైన తోమా భారతదేశానికి వచ్చి క్రీస్తు రక్షణ సువార్తను అందించి హతసాక్షులుగా ప్రభువు కోసం ప్రాణాలర్పించారన్నారు. కానీ ఇటీవలే మణిపూర్ ఘటన చాలా దారుణమైన పరిస్థితులు ఎదురయ్యాయని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. హాజరైన వారంతా అందరం ఐకమత్యంగా ఉండాలని సంఘీభావం తెలిపారు. ఈనెల 10వ తేదీన తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానక్యాదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళంలో భాగస్వాములు అవ్వడానికి, విశాఖపార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు హాజరవుతున్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, కైలాస్, ప్రభాకర్,తిమోతి, బొల్లవరపు చిన్ని, ఆంథోని, మణికుమార్, యెహోషువా, కుమార్, సాల్మన్, థామసస్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం, అచ్యుతాపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## బైక్ ర్యాలీ



నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండలంలోని వేంపాడు క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వేంపాడు నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిగింది. పెద్ద ఎత్తున క్షత్రియ సేవా సంఘం సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి షాకిచ్చిన కరెంటు బిల్లు



ఎస్.రాయవరం, జూలై 4, ప్రభాతవార్త

అతడొక సామాన్య రైతు. ఇంట్లో లైటు ఫ్యాన్ తప్ప వేరే ఇతర విద్యుత్ గృహోపకరణాలు వాడని సామాన్యుడు. ఈ నెల పదిహేను వేల రూపాయలు బిల్లు ఇవ్వడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. బాధితుడు అందించిన వివరాల ప్రకారం అనకాపల్లి జిల్లా, ఎస్ రాయవరం మండలం, కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలోని గుడివాడ పంచాయితీ శివారు కొత్తపోలవరం గ్రామానికి చెందిన పోకలపాటి కృష్ణంరాజు వ్యవసాయ పనులు చేసుకునే సామాన్య రైతు. 113343జి 106000244 నెంబరుతో ఆయనకు విద్యుత్ సర్వీసు కలదు. దానికి ఆయనకు వందరూపాయలు లోపు విద్యుత్ బిల్లు వచ్చేది. జూలై నెలలో మీటరు రీడరు రూ.15వేలు బిల్లు ఇవ్వడంతో ఒక్కసారిగా షాకు గురయ్యాడు. నిరక్షరాస్యుడైన కృష్ణంరాజు బిల్లు చూసి లబోదిబోమంటున్నాడు. వచ్చిన బిల్లు చెల్లించాలని అధికారులు తెలపడంతో ఏం చేయాలో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ గోపిని వివరణ కోరగా సదరు మీటరు రీడింగులు పూర్వాపరాలను పరిశీలించి, బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## వాడవాడల అల్లూరికి ఘన నివాళులు



నక్కపల్లి, జూలై 4 ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండలంలోని వేంపాడు, నెల్లిపూడి గ్రామాల్లో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు అయినంపూడి చిన్న పేరాజు (బాబు) మనిరాజు, కల్లేపల్లి నాగుల రాజు, కల్లేపల్లి చిన్న అప్పల రాజు (బాబ్జీ రాజు), అప్పలరాజు అయినంపూడి అప్పలరాజు, సురేష్ రాజు, రవిరాజు, జంబోరాజు, శ్రీరాజు, రామరాజు, సత్తిబాబు, మైనర్‌రాజు, క్షత్రియ సేవా సంఘం సభ్యులు ఉన్నారు.

## అట్టహాసంగా మన్యం వీరుడు అల్లూరి విగ్రహావిష్కరణ

### ఘనంగా నివాళులు.... తరలివచ్చిన ప్రజలు.....







నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వేంపాడు క్షత్రియ సేవా సంఘం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని అట్టహాసంగా పాయకరావుపేట శాసనసభ్యులు రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను మనమే కాదు మన ఎదుట ఎదుగుతున్న పిల్లలకి యువకులకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలా చెప్పినప్పుడే ఆయన స్ఫూర్తితో సమాజం కోసం ఆలోచించే తత్వం దేశం కోసం బ్రతకాలనే గుండె ధైర్యం ఆలోచనతో ముందడుగు వేస్తారని అన్నారు. బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించి వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. కాకినాడ జిల్లా తుని మాజీ శాసనసభ్యులు రాజా అశోక్ బాబు మాట్లాడుతూ అడవి బిడ్డలకు అండదండలుగా ఉంటూ ఎన్నో విధాలుగా ఆదుకున్న వ్యక్తి అన్నారు. ఈ సభలో గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు గెద్దం బుజ్జి, ప్రముఖ వ్యాపారవేత్త కలిదిండి సత్యనారాయణ రాజులు మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి వేంపాడు గ్రామానికి ఒక మంచి చరిత్ర ఉందని, ఆ చరిత్రలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పాయకరావుపేట ప్రాంతంలో కూడా సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తోట నగేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు లాంటి విప్లవ వీరుడును స్మరించుకోవడం మనందరి అదృష్టమని, తన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాల విభజనలో భాగంగా పాడేరును జిల్లా కేంద్రంగా నామకరణ చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాగా తీర్చిదిద్దడం గొప్ప చరిత్ర ని అన్నారు. అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంతానికి భగవంతుడు లాంటి వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సీతబాబు రాజు దత్తుడు రాజు, అయినంపూడి మనీ రాజు, పేర్రాజు (బాబుల రాజు), కల్లేపల్లి చిన్న అప్పల రాజు (బాబ్జి రాజు), కల్లేపల్లి నాగుల రాజు శ్రీపతి రాజు, రైతు నాయకులు రవిరాజు అయినంపూడి అప్పల రాజు, కల్లేపల్లి దత్తు అప్పలరాజు, అయినంపూడి శ్రీను రాజు, సురేష్ రాజు, రవి రాజు, జంబో రాజు, పిఏసిఎస్ నక్కపల్లి అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మాజీ ఎంపీపీ దారబాల ఆదిలక్ష్మి, మాజీ జడ్పీటీసీలు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, సర్పంచ్‌లు కురందాసు సింహాచలం, కే.సురేష్ రాజు, పొడగట్ల పాపారావు సీరం నరసింహమూర్తి, లోడగల చంద్రరావు, ఉప సర్పంచ్ వీసం రాజు, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగారు రాజు, పలువురు సర్పంచులు, సర్పంచులు, ఎంపీటీసీలు సేవా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పిడిఎస్ బియ్యం వేలంపాట రూ.13.80 లక్షలకు ఖరారు..! : తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్



నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల పలు 6ఏ కేసులో సీజ్ చేసిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా సరఫరా చేసే 60 టన్నుల బియ్యం రూ.13.80 లక్షలకు వేలం పాట ఖరారు చేసినట్లు స్థానిక తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్ తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం పలు కేసుల్లో సీజ్ చేసిన అక్రమ పిడిఎస్ బియ్యాన్ని స్థానిక పౌరసరఫరాల ప్రజా పంపిణీ వ్యవస్థ గోదాంలో భద్రపరిచిన విషయం తెలిసిందే! సీజ్ చేసిన బియ్యానికి 4న వేలం పాట నిర్వహించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశాల మేరకు స్థానిక సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ అప్పలనాయుడు, డాటా ఎంట్రీ ఆపరేటర్ లోవరాజుల పర్యవేక్షణలో స్థానిక తహశీల్దార్ అంబేద్కర్ మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి 60 మంది వరకు రైస్ మిల్లర్ల యజమానులు, బియ్యం వ్యాపారస్తులు పాల్గొనగా చోడవరంలో గల శ్రీ వాసవి స్టీమ్ అండ్ ఫోర్ మిల్ లైసెన్స్ డీలర్ పి.సందీప్ కిలో రూ 23 రూపాయల దరకు టెండర్ నమోదు చేయగా, అంతకుమించిన ధరకు ఏ ఒక్క పాటదారుడు టెండర్ దాఖలు చేయక పోవడంతో సందీప్‌కు పిడిఎస్ బియ్యాన్ని వేలం పాట ఖరారు చేసినట్లు తహశీల్దార్ అంబేద్కర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి నుంచి ఉత్తర్వు అందిన తర్వాత గోదాం నుంచి బియ్యం విడుదల చేస్తారని ఆయన తెలిపారు. ఈ వేలం పాటలో సివిల్‌సప్లై అప్పలనాయుడు, డాటా ఎంట్రీ ఆపరేటర్ లోవరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుక



మోతుగూడెం, జూలై 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంలో విప్లవజ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకను సిలేరు కాంప్లెక్స్‌ల చీఫ్ ఇంజనీర్ బోడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆత్మ విశ్వాసంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నారని అధునాతన ఆయుధాలు లేకున్నా ఆత్మవిశ్వాసంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి అతి పిన్న వయసులోనే బ్రిటిష్ వారి తుపాకీ గుళ్లకు అసువులు బాసారన్నారు. ఎస్.ఇ వెంకటేశ్వరరావు డిఈ బాలకృష్ణ ఏస్ఏఓ ప్రసాదు ఏఎస్ఓ రామకృష్ణ ఏఇ విజయ్ కుమార్, ఎఇ శివశంకర్ ఏఇ పవన్ సూరినీడు నాయుడు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

### అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న అల్లూరి విగ్రహానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్య ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. గిరిజన ప్రజలలో పోరాట స్ఫూర్తిని రగిలించిన విప్లవ వీరుడు అల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుష్పలత, చింతపల్లి, జికె వీధి ఎంపీపీలు అనూష దేవి బోయిన కుమారి, చింతపల్లి, జీకే వీధి జడ్పిటిసిలు బాలయ్య, శివరత్నం, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, సచివాలయ కన్వీనర్ పాంగి గుణబాబు, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, దామనాపల్లి సర్పంచ్ రామకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు జోగేశ్వరరావు, మీరా తదితరులు పాల్గొన్నారు.

## రాయపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



అడ్డతీగల, జూలై4, ప్రభాతవార్త

మంగళవారం రాయపల్లి సచివాలయం పరిధిలో ఎంపీడీవో కె.బాపన్న దొర ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.బాపన్న దొర మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ రకాల ధృవ పత్రలు పొందడానికి అర్హులైన లబ్ధిదారులం దరూ సద్వినియోగం చేసుకోవాలని అడ్డతీగల ఎంపీడీవో కె.బాపన్నదొర సూచించారు. ఈ కార్యక్రమం లో రాయపల్లి సచివాలయ పరిధిలో వాలంటీర్ల ద్వారా 850 టోకెన్లు వచ్చాయని వాటిలో సచివాలయ సిబ్బంది 759 సర్వీస్ రిక్వెస్ట్ చేయడమైనదని వీటిలో కుల ధృవీకరణ పత్రాల కోసం 390,ఆదాయ ధృవపత్రాల కోసం 364, సివిల్ సప్లై 1 వచ్చాయని తెలిపారు. 91 దరఖాస్తులు డాక్యుమెంట్స్ ఇవ్వని వారు వున్నారని అన్నారు. అనంతరం మంజూరు చేసిన ధృవపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఎంపీడీవో కె.బాపన్నదొర, సర్పంచ్ చెదల విశ్వనాథం, జగనన్న సురక్ష కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి రాఘవన్, ఈఓపిఆర్డి చిన్నబ్బులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. 5వ తేదీ తిమ్మాపు రం సచివాల యం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో కె.బాపన్న దొర తెలిపారు.

## సాలిక మల్లవరం రంగు రాళ్ళ క్వారీని సందర్శించిన స్టేట్ విజిలెన్స్ డిఎఫ్ఓ రవి శంకర్ శర్మ



గొలుగొండ, జూలై 4, ప్రభాతవార్త

రెండు నెలల క్రితం సాలికి మల్లవరం రంగురాళ్ల క్వారీలో జరిగిన అక్రమ తవ్వకాలపై స్టేట్ విజిలెన్స్ డిఎఫ్ఓ రవిశంకర్ శర్మ మంగళవారం విచారణ నిర్వహించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు లోకాయుక్తలో చేసిన ఫిర్యాదుతో లోకాయుక్త ఆదేశాల మేరకు విచారణకు వచ్చినట్లు రవి శంకర్ శర్మ తెలిపారు. క్వారీలో అక్రమంగా తవ్వకాలు జరిగిన విధానంపై విచారిస్తున్నట్లు చెప్పారు. క్వారీ ప్రాంతాన్ని సందర్శించి మట్టి తవ్వకాలు ఎంతజరిగాయి అన్నది పరిశీలించారు. అలాగే సాలికి మల్లవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్‌తోపాటు మరి కొంతమందితో మాట్లాడారు. ఆరోజు క్వారీలో అక్రమ తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులు, వినియోగించిన యంత్రాలు, ఎంత లోతు మేర తవ్వకాలు జరిపి మట్టి తరలించారు అన్న కొన్ని అంశాలపై పలు కోణాల్లో విచారణ జరిపారు. తవ్వకాలు జరిగిన రోజు అటవీ శాఖ సిబ్బంది కాపలా ఎందుకు నిర్వహించలేదు, స్ట్రైకింగ్ ఫోర్స్ గస్తీ సిబ్బంది విధులను ఎందుకు నిలిపారు కూడా ఈ విచారణలో ఆరా తీస్తున్నారు. ఇప్పటికే తవ్వకాలు జరిగి రెండు మాసాలు కావస్తున్న లోకాయుక్తలో మాజీ మంత్రి వేసిన పిటిషన్‌పై ఈ విచారణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి కె.వి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## జికెవీధిలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవం

### స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగిద్దాం : మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి



గూడెంకొత్తవీధి, జూలై 4 ప్రభాతవార్త

మండలంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విప్లవ వీరుడు, ఉద్యమ యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలం స్వర్గీయ కీర్తిశేషులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాంగి సత్యనారాయణ, నాజర్ వల్లి బౌడు రామ్మూర్తి, బౌడు రాజారావు, బేర రామలింగం పడల్ మాజీ చింతపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సొంటెంగి నీలమ్మ గార్ల జ్ఞాపకార్థంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆర్థిక సహాయంతో పికే గూడెం, నూతులు, బొడ్డమాను పాకలు గ్రామాలలో 126 మంది విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముక్కలి కళ్యాణి గుంట బుజ్జిబాబు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్స్ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాణాలు ఎక్కుపెట్టి బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించిన అల్లూరి సీతారామరాజు దేశానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘ సభ్యులు కొర్ర రాంబాబు,ఒంపూరు కృష్ణంరాజు టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే లక్ష్యంగా ఆర్థిక భరోసే ప్రామాణికంగా ప్రభుత్వ పాలన

### ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగడమే మా బాధ్యత -గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, జూలై 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జికెవీధి మండలం దుప్పలవాడ గ్రామ సచివాలయం పరిధిలోని దుప్పలవాడ, కాతరిగెడ్డ, పిల్లిగొంది గ్రామాల లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 182 గడపలను సందర్శించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి గడపలోనూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి మేము రుణపడి ఉంటామని ఎదురొచ్చి చెబుతున్న ప్రజానీకాన్ని చూస్తుంటే ఇటువంటి ముఖ్యమంత్రి ప్రభుత్వంలో శాసనసభ్యులుగా ఉన్నందుకు తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా నిలబడితే ఆ కుటుంబం అభివృద్ధి బాటలో పయనిస్తుందనే ఉద్దేశంతో పథకాల్లో ప్రతి లబ్ధిని మహిళల బ్యాంకు ఖాతాలకే దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జమ చేయడానికి ప్రజానీకం స్వాగతిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి గడపలో పూజిస్తున్న పరిస్థితి నేడు కనిపిస్తుందన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతిదీవెన పాటు గోరుముద్ద పథకాలతో పేద ఇంట్లో కూడా ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వచ్చిందని స్పష్టం చేశారు. విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి వెలుగులో తీసుకొచ్చారన్నారు. సంక్షేమ పథకాలే లక్యంగా అభివృద్దే ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలో ఉల్లాస్ ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ, గిరి, వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షులు మచ్చెల మత్స్యరాజు, వైస్ ఎంపీపీ దేముడు, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు అంజి, ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ, జీకేవీధి ఉప సర్పంచ్ రాంబాబు, సీలేరు ఎంపీటీసీ సాంబమూర్తి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గణేష్, రమణ, పిండి రామకృష్ణ, బలరాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు



నర్సీపట్నం, జూలై 4, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ పరిధిలో రామారావుపేట 8వ వార్డు నందు గల వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక జాతికి మాత్రమే నాయకుడు కాదు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల ఆశాకిరణమన్నారు. ఒక్క బెజవాడకే కాదు యావత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేద ప్రజల ఆశాజ్యోతి అని వంగవీటి మోహన రంగాకి ఒక్క కాపు కులంలోనే కాదు అన్ని కులాలలోనూ అభిమానులు ఉన్నారని మరీ ముఖ్యంగా కార్మిక సంఘాలలో అత్యధిక శాతం అభిమాన సంపాదించుకున్న వ్యక్తి రంగా అని కొనియాడారు. ప్రతిరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏదో ఒకచోట విగ్రహాలు నెలకొల్పి ఆరాధ్య దైవంగా చూస్తున్న ఏకైక వ్యక్తి వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి రాధా రంగా మిత్రమండలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ. నాయకులు మీసాల సుబ్బన్న, జనసేన నాయకులు పంచాడ హరినాథ్, పూడి చక్రవర్తి, అల్లాడ సురేష్, మారిశెట్టి రాజా, మోపాడ చిరంజీవి, తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు అప్పన రమణయ్య, నంగిన గొలుసు సత్యనారాయణ, వేమిశెట్టి, రాజేష్ బాలేపల్లి కృష్ణారావు, ఉగ్గిన గణేష్, యాదగిరి శేషు, ముత్యాల మోహన్, పరవాడ మోహన్, ముత్యాల సాయి, సూర్య భవాని శంకర్, పూర్ణచంద్రరావు తమ శ్రీరామ్ పరవాడ కళ్యాణ్, పరవాడ హర్ష, చామంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్



నర్సీపట్నం, జూలై 4, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో నవరత్న పథకాల ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర ఆధ్వర్యంలో 15వ వార్డులో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లడుతూ మున్సిపాలిటీలో జరిగే గడపగడపకు కార్యక్రమంలో ఆయా వార్డులో ఉండే. సమస్యల పరిష్కారానికి విధులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో 20 లక్షల రూపాయలు అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, తక్షణ అవసరాలు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులు వినియోగిస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారని చెప్పారు. నవరత్న పథకాల ద్వారా సంక్షేమం పథకాలు అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి వస్తున్నాయని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని రంగాల్లోనూ వారు అభివృద్ధి సాధించేందుకు నవరత్న పథకాలు దోహద పడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి శ్రీ రామకృష్ణ, తమరాన అప్పల నాయుడు, నర్సీపట్నం మున్సిపాలిటీ సచివాలయాలు కన్వీనర్ తమరాన శ్రీను, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏ శివ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, ముస్లిం సంచార జాతులు డైరెక్టర్ చోట, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి అర్పించిన మండల తెలుగు దేశం నాయకులు



చింతపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

మనం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండలం కేంద్రంలో హనుమాన్ జంక్షన్‌లో ఉన్న అల్లూరి విగ్రహంనకు పూలదండలతో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. మన్య ప్రాంతం ప్రజలకు అల్లూరి సీతారామరాజును స్మరించుకోవడం వరం లాంటిదని తెలిపారు. గిరిజనుల పక్షాన పోరాడి గిరిజనులకోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి, మండల తెలుగు దేశం అధ్యక్షుడు పూర్ణచంద్రరావు బిసి సేల్ అధ్యక్షుడు భూషణము, రీమల ఆనంద్, కాశిమ్ వల్లి, సోమేష్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కోటి మందికి రక్ష... జగనన్న సురక్ష



చోడవరం, జూలై 4, ప్రభాతవార్త

చరిత్రలో ఎక్కడ ఈ ఎన్నడు లేనివిధంగా ఒకేసారి రాష్ట్రంలో సుమారు కోటి మంది లబ్ధిదారులకు జగనన్న సురక్ష ద్వారా సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం చోడవరం సచివాలయం టు పరిధిలో వెంకటేశ్వర కల్యాణ మం డపంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు ఏదైనా ధృవపత్రం కావాలంటే రెవెన్యూ కార్యాలయం ప్రదక్షిణ చేయడంతో పాటు తాంబూలం ముట్ట చెబితే గాని ఆ సర్టిఫికెట్ చేతికి వచ్చేది కాదని అన్నారు. అని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ పరిస్థితికి చెల్లు చీటీ చెప్పడం జరిగిందని ఇంటి వద్దకే కావలసిన ధృవపత్రాలు, సంక్షేమ పథకాలు వాలంటరీ ద్వారా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొని యాడారు. కాబట్టి ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరేరు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రోజుకి ఒక నియోజకవర్గంలో 8 సమావేశాలు జరుగుతున్నాయని ఒక సమావేశంలో కనీసం 500 మంది లబ్ధిదారులకు కావలసిన ధృవపత్రాలు ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ విధంగా జిల్లాలో రోజుకి 60000 సర్టిఫికెట్లు అందిస్తుండగా రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల సర్టిఫికెట్లు ఒక రోజుకి అందిస్తున్నామని ఈనెబద్యంలో 15 రోజులు కాలంలో సుమారు కోటి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం సమస్యలు పరిష్కారానికి ఒక వేదికనీ చెప్పారు. ఇంకా ఎవరికైనా అవసరమైన సర్టిఫికెట్లు కావాలంటే వెంటనే సంబంధిత వాలంటరీ సంప్రదించాలని ఆయన కోరారు. అర్హులైన లబ్ధిదారులకు సురక్ష పథకం ఒక సంరక్షణ వంటిదని ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని చెబుతూ జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు దీవించి మరింత ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మొత్తం 619 వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి గాసులమ్మ, సర్పంచ్ బండి నూకలమ్మ, శ్రీను, తహశీల్దార్ తిరుమల బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, పలు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అవురువాడ ప్రజలకు 10 కోట్ల సంక్షేమ లబ్ధి : డిప్యూటీ సీఎం బూడి



మాడుగుల, జూలై 4, ప్రభాతవార్త

మాడుగుల మండలం అవురువాడ సచివాలయం పరిధిలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 10,11,80,346 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చడం జరిగిందని రాష్ట్ర డిప్యూ టీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మాడుగుల మండలం అవురువాడ సచివాలయం పరిధిలో రెండవరోజు శివారు గ్రామలైన టి.కొత్తపట్నం, తిరువాడ, అవురువాడ, అవురువాడ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. రెండు రోజులు గ్రామంలో పర్యటించిన మంత్రి 879 గృహాలను సందర్శించి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించారు. జగనన్న ఇల్లు పథకం ద్వారా 2,97,00,000 కోట్ల రూపాయలతో 165 గృహాలు మంజూరు చేశామని ఈ సందర్భంగా వెల్లడించారు. సచివాలయం పరిధిలోని 14 శివారు గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగు నీరు లక్ష్యంగా రూ.2.7 కోట్లతో మంచినీరు అందించేందుకు సర్వం సిద్ధం చేశామని సంబంధిత అధికారులు తెలిపారు. గ్రామాల్లో పర్యటించి పలు డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్ సమస్యలు, కల్వర్ట్ నిర్మాణం వంటి వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తిరువాడలో అసంపూర్ణంగా ఉన్న సామాజిక భవనాన్ని పరిశీలించారు. తదుపరి అంగన్వాడీ కేంద్రాలను మంత్రి పరిశీలించి చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజేసి, చిన్నారులకు అన్న ప్రసన చేయించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదించి ప్రభుత్వ పరంగా అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమం అనంతరం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజులి జయంతి సంధర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి రామధర్మజ, వైస్ ఎంపిపి టివి రాజారామ్, కే శ్రీనివాస్, ఎంపిడిఒ మీనా కుమారి, సర్పంచు కే త్రిమూర్తులు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవో నెం..3 పున్నరుద్ధరణ చట్ట బద్ధతకై ఉద్యమిద్దాం: టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి

పాడేరు, జూలై4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మన్యం వీరుడు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం టీడీపీ డివిజన్ నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల ఆకృత్యలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు మన్యం వీరుడు సాయుధ పోరాట యోధుడు అయన దేశ సేవ వీర పోరాటాలను అల్లూరి స్ఫూర్తితో గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్.3ను సాధించుకోవాలని ఉద్యమాలతోనే మన హక్కులు చట్టాలను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జీవో నెంబర్.3 పున్నరుద్ధరణ చట్ట బద్దతకై ఉద్యమించాలి స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పోరాడిన దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో పెదబయలు మండల టీడీపీ మహిళా అధ్యక్షులు కిముడు మహేశ్వరీ, టీడీపీ యువ నాయకులు త్రినాథ్, అరకు అసెంబ్లీ ఐటీడీపి కో-కన్వీనర్ ఉబ్బేటి శివ సాగర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



పాడేరు, జూలై4,ప్రభాతవార్త

ప్రముఖ స్వాంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళుల్పించారు. ఐటిడిఎ ప్రాంగణం లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, పరిపాలన అధికారి హేమలత పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు. ఐటిడిఎ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డి.వి.ఆర్.ఎం. రాజు, పరిశ్రమల శాఖ ఎ.డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా అల్లూరు సీతారామరాజు జయంతి



పాడేరు, జూలై4, ప్రభాతవార్త

జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా అల్లూరు సీతారామరాజు జయంతి నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చేసిన స్వాతంత్ర్య ఉద్యమాల వల్ల గిరిజన ప్రాంతాల హక్కులు గురించి పోరాటం చేసిన ఘనతను కొనియాడారు. ఐక్యసి కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి వీరత్వం యువతకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. చరిత్ర విభాగధిపతి ఇవి జయలక్ష్మి మాట్లాడుతూ అల్లూరు జీవిత గాథను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అద్యాపకులు ఏ.మురళీధర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ జి గౌరీ శంకర్రావు కుమారి సిహెచ్ అనిత రాధా కుమారి సిహెచ్ అచ్యుత్ వినీల డాక్టర్ పి శశికళ వారిజ విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మాధిపేట జనసేన యువతకు క్రికెట్ కిట్ అందజేసిన రాయపురెడ్డి



మాడుగుల, జూలై 4, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో జమ్మదపేట గ్రామ జనసేన యువతకు మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ క్రికెట్ కిట్ అందజేశారు. యువత క్రీడల్లో కూడా ఆసక్తి కనబరచాలని కోరారు. జనసేన పార్టీకి ఎన్నో విధాలుగా అండదండలుగా ఉన్న యువత ప్రోత్సహించే విధంగా క్రీడా పరికరాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే పలు పంచాయతీల్లో క్రికెట్ పరికరాలు కానీ వాలీబాల్ పరికరాలు కానీ ఎంతోమంది యువతకి అందించినందుకు జనసైనికులు రాయపరెడ్డి కృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల అవసరాల తీర్చేందుకే జగనన్న సురక్ష

### ఈ అవకాశాన్ని అందరూ వినియోగించు కోవాలి : పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, జూలై 4, ప్రభాతవార్త

ప్రజా అవసరాలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం దుప్పలవాడ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి హాజరై దరఖాస్తులు పెట్టుకున్న వారికి ధృవీకరణ పత్రాలను అందించారు. 374 అప్లికేషన్లు రాగా వారిలో 224 మందికి ధృవీకరణ పత్రాలను అప్పటికప్పుడే అందించడం జరిగింది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వమే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సర్పంచ్ కిల్లో ఉల్లాష్ ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్,పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ, గిరి, వ్యవసాయ సలహా మండలి మండలాధ్యక్షులు మచ్చెల మత్స్యరాజు, వైస్ ఎంపీపీ దేముడు, మండల కన్వీనర్ కృష్ణ మూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు అంజి, ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ, జీకేవీధి ఉప సర్పంచ్ రాంబాబు, సీలేరు ఎంపీటీసీ సాంబమూర్తి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గణేష్, రమణ, పిండి రామకృష్ణ, బలరాం, గోపాల్ పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు విప్లవవీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు అని ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని ఆయన మనకు స్ఫూర్తి అయినను కొనియాడారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ కేవలం 27ఏళ్ళ యుక్త వయసులోనే నిరక్షరాస్యులు నిరుపేదలు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని ఇటువంటి మహనీయ దేశభక్తి గల నాయకుని ఆదర్శ బాటలో మనందరం నడవాలని ఆయన అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి మాట్లాడుతూ పరాయిపాలన నుంచి మనలను విముక్తి చేయుట కొరకు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవవీరుడు మన్యంవీరుడు అల్లూరి అని జయంతి మనకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వినోద్ మూర్తి యాదవ్, చిక్కాల విజయబాబు, రాజమండ్రి నారాయణ విల్లు చక్రవర్తి ఈతలపాక సుజాత, పలిశెట్టి తాతాజీ, పి ఆదయ్య జాన్ కుట్లాకార్తిక్ గొర్లె అప్పారావు, ఒమ్మి పోలరావు, బుచ్చిరాజు, సీఎం రమణ, గొన్న ధర్మారావు ఉరుకుటి పైడిరాజు, గనగళ్ళ సత్య జనార్ధన్, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

7వ పేజీ తరువాయి

మంగళవారం నూతనంగా మంజూరైన పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ అర్హులు ఎవరైనా ఉండి సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా పార్టీలకు అతీతంగా అర్హుల అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఒక జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొరబాబు, ఎంపీటీసీ గోవ్, పంచాయితీ కార్యదర్శి పి.భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల పాలన తర్వాత 51 శాతం జనాదరణ ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్యం?

7వ పేజీ తరువాయి

సూచిస్తోంది ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి కేవలం 36శాతం ఓట్లు వస్తాయని కూడా ఈ సర్వే సూచిస్తోంది ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి కేవలం 36శాతం ఓట్లే వస్తాయని ఈ సర్వే వివరించింది. నాలుగేళ్ల క్రితం 2019అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కి 49.95శాతం ఓట్లు లభించాయి. టీడీపీ కి 39.17శాతం ఓట్లే వస్తాయని ఈసర్వే వివరించింది నాలుగేళ్ల క్రితం 2019అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి 49.95శాతం ఓట్లు లభించాయి. టీడీపీకి 39.17శాతం ఓట్లు దక్కాయి. అప్పటికి ఆంధ్రప్రదేశ్ లో ఏ ఎన్నికల్లో కూడా పాలకపక్షానికి దాదాపు 50శాతం ఓట్లు రాలేదు అలాంటి వైఎస్సార్ కాంగ్రెస్ 49.95శాతం ఓట్లు కైవసం చేసుకోవడం ఒ రికార్డు అయితే పై సర్వే ప్రకారం ఇప్పుడు ఏపీ పాలకపక్షానికి 51శాతం ఓటర్ల ఆమోదం లభించడం మరో ఘన విజయం సాధారణంగా ఎంతటి గొప్ప రాజకీయ పార్టీ అయినా నాలుగేళ్ళ అధికారంలో ఉన్న తర్వాత జనాదరణను స్వల్ప స్థాయిలోనైనా కోల్పోతుంది కాని ఇలాంటి సిద్ధాంతాలు అనవాయితీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వర్తించవని తెలుగునాట రుజువైంది. అలాగే అతి తక్కువ సీట్లతో ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన పూర్వపు పాలకపక్షం టీడీపీ రోజు రోజుకూ జనం మద్దతు పోగొట్టుకోవడం పాలకపక్షం పనితీరుకు సామర్థ్యానికి దర్పణం ప్రాంతీయ పక్షాలకు పార్లమెంటు కన్నా అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు! టౌమ్స్ నౌ-నవభారత్ ఈటీజీలు కేవలం 2024 పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఈ సర్వే నిర్వహించాయి ఈ లెక్కన మరో తొమ్మిది నెలల్లో లోక్‌సభతో పాటు ఏపీ శాసనసభకు జరిగే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ఓట్ల శాతం ఇంకా పెరిగే అవకాశాలే ఎక్కువ. దేశంలో ప్రాంతీయపక్షాలకు లోకసభ ఎన్నికల్లో కంటే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు సాధించడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ ఈ సూత్రానికి భిన్నంగా పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఏపీ పాలక పార్టీ 50శాతానికి మించి భిన్నంగా పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఏపీ పాలక పార్టీ 50శాతానికి మించి ఓట్లు సాధించబోతోందని ఈ సర్వే సూచిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటి నుంచి ప్రతి ఏటా ఏదో ఒక ప్రముఖ మీడియా సంస్థ జరిపించిన ప్రతి సర్వేలోనూ ఈ పార్టీ జనాదరణ ఉందనే సర్వేల ఫలితాలు తెలిపాయి ఇలా వరుసగా ప్రతి సర్వేలోనూ మెజారిటీ ప్రజల ఆదరణ పొందిన ఏకైక రాజకీయపక్షం కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే ఎప్పటి మాదిరిగానే జగన్ ప్రభుత్వ పాలనపోకడకే మద్దతు ఇవ్వడంలో మహిళలకు ముందున్నారని కూడా అనేక ఓ సీనియర్ పోల్స్ సర్వేలను తేల్చిచెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న వివిధ పథకాలు స్త్రీలకు గరిష్ట స్థాయిలో ప్రయోజనాలు అందించడమేగాక మహిళా సాధికారతకు దోహదం చేయడం దీనికి కారణం కొద్ది మంది పురుష ఓటర్లకయినా ఎప్పుడైనా తమ సామాజికవర్గం ఏమిటనేని స్పృహ ఉండవచ్చేమో గాని పాలకపక్షం సంక్షేమ కార్యక్రమాల వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని ఎక్కువగా అభిమానిస్తున్నారని కూడా వరుసగా అనేక సర్వేలు చెబుతున్నాయి.

## స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రత్యేక అధ్యాయం అల్లూరి: మాజీ మంత్రి ముత్తంశెట్టి

భీమునిపట్నం, జూలై 4, ప్రభాతవార్త

అచంచలమైన ఆత్మవిశ్వాసం, గుండెల నిండా దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యసాహసాలు, నేటి యువతకు స్ఫూర్తిదాయకమైన మార్గదర్శి అల్లూరి సీతారామరాజు అంటూ ఆయనపై ఉన్న భక్తిని కొనియాడిన ఆవంతి. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా ఆయన స్వగ్రామం అయిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి సుమారుగా ఘటించి విప్లవ వీరుడు అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లికార్జునరావు కేక్ కట్‌చేసి ఆ మహనీయుని అభిమానులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జయంతి వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే అవంతి మాట్లాడుతూ సమానరికారుం ఇచ్చి, విప్లవానికి ఆయువు పోసి, మార్గదర్శకంగా నిలిచిన త్యాగానికి మారుపేరు ఆయనే మన్యం ప్రజల ఆరాధ్యదైవం అల్లూరి సీతారామరాజు అని, దోపిడీలను అన్యాయాలను అరికట్టాలంటే తిరగబడటమే శరణ్యమని స్ఫూర్తిని రగిలించినవిప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, దేశచరిత్రలో లిఖితంగా లిఖించబడిన అంతటి పోరాట యోధుడు మన ప్రాంతంలో జన్మించడం ఇది మనందరి అదృష్టం. అల్లూరి అంటే భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి,ఆయన జరిపిన సాయుధ పోరాటంస్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి,దాని కోసం తన ప్రాణాలను అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు. సీతారామరాజు మొదట్లో సైద్ధాంతికంగా ఉంటూ నైతికస్థాయి, ఆధ్యాత్మిక ఖ్యాత శక్తులను పొందేందుకు వివిధ ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించి బ్రిటిష్ పాలకుల హింసను సహించని ఎన్నో చిత్రహింసలను గురిచేస్తుంటే తాలూకా బ్రిటిష్ పాలనపై అసంతృప్తి పెరిగి ఆదివాసుల, ఇతర నమ్మకస్తులను సమీకరించి వారిలో విప్లవ జ్వాలలు రగిలించి గొరిల్లా పోరాటాలు చేసేవారు. ఆనాటి వలస సామాజ్యవాద పాలకులకు స్థానిక ప్రజల అతిధి మన్యం వీరుని పేరు వినే బిరుదును ఇవ్వడం జరిగిందని, అన్ని కలిగియున్నా సాధారణ ఆటవీ జీవితం గడిపిన గొప్ప నాయకుడు అల్లూరి అని, అంతటివీరుడు మన తెలుగు వాడు కావడం అందుకు పుట్టిన నియోజకవర్గంలో నివసించడం గర్వకారణం ఉందని, నాడు ఆయన అందించిన స్ఫూర్తి నేటి తరం వరకు ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షకు స్ఫూర్తి నిచ్చిన దేశభక్తుని దేశానికి అందించిన సేవలను, వీర పోరాటాలను స్మరించుకునే ఈరోజు ఆయనను అనుకరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే ఆయన దేశానికి భక్తుడైన నేను ఆయనకు భక్తుడను అని మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలతో పాటు బర్లపేట రైతుల సమస్యలు కూడా కలెక్టర్ దృష్టిలో అవంతి శ్రీనివాసరావు పెట్టడం జరిగింది. కలెక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి ఎనలేని సేవలు అందించారని, మనమంతా ఆయన గ్రామాన్ని అభివృద్ధి చేసి డ్రైనేజ్, సిసిరోడ్లు వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడంతో పాటు నెలరోజుల్లో పూర్తి చేస్తామని ఆయన గ్రామంలో ప్రజలు చాలాకాలా వాంఛ ఆయన నరకాల బ్రిడ్జిని కూడా అవంతి శ్రీనివాసరావు కోరకతో త్వరలో పనులు ప్రారంభించి అది పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లాకలెక్టర్ మల్లికార్జునరావు మరియు ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు అల్లూరి సీతారామరాజు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ ప్యాకేజ్ స్టార్ హరిరామ జోగయ్య

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

పెన్ను పట్టుకునే శక్తి లేదు.. సరిగా మాట్లాడలేడు.. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద లేఖాస్త్రాలు సంధించడానికి సిద్ధమవుతుంటాడు.. అతడే సీనియర్ ప్యాకేజ్ స్టార్ హరిరామ జోగయ్య అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ హరిరామ జోగయ్యకు వయసు మళ్ళింది. నలుగురికి చెప్పాల్సిన వయసులో జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ ధ్రిల్లర్ భాషతో ఆయన రాసిన లేఖ తీవ్ర అభ్యంతరకరంగా ఉందని అన్నారు. ఎవరో రాసిన స్క్రిప్ట్ మీద డబ్బులు తీసుకుని జోగయ్య సంతకం పెట్టినట్లుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఎల్లో మీడియా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను మెప్పించడానికి రాసినట్లు ఉందని ఆయన విమర్శించారు. హరిరామ జోగయ్య పట్టిసీట్ కోసమే ఆశ్లీల భాషలో లేఖ రాశారని, దీనికి పవన్ కళ్యాణ్‌ను మెప్పించడానికి రాసినట్టు ఉందని ఆయన విమర్శించారు. హరిరామ జోగయ్య పట్టిసీట్ కోసమే ఆశ్లీల భాషలో లేఖ రాశారని, దీనికి పవన్ కళ్యాణ్ ఆజ్ఞాపించారని మంత్రి అమర్నాథ్ డిమాండ్ చేశారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీని ముందేసి బయటకు వచ్చిన తర్వాత చిరంజీవి మీద తప్పుడు విమర్శలు చేసిన జోగయ్య నమ్మకద్రోహి అని ఇలాంటి వ్యక్తి భూమికి భారమని అమర్నాథ్ అన్నారు.

## ఈపీడీసీఎల్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయం ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి.చంద్రం ఎవిఐ సూర్యప్రతాప్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎండి పృథ్వీరాజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరిచి, వారిలో జాతీయతా భావాన్ని దేశభక్తిని పురిగొల్పాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అర్జిరామకుమార్ వి విజయలలిత, డి. సుమన్ కళ్యాణి ఓ సింహాద్రి జె శ్రీనివాసరావు, ఎం రవీంద్ర పి శ్రీనివాస్ జనరల్ మేనేజర్లు కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పార్టీ నేతలు ఉమ్మారెడ్డి, వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ళ అప్పిరెడ్డి వరదు కళ్యాణి, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు ప్రసంగించారు. అల్లూరే మనకు స్ఫూర్తి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ వలన పాలకులకు వ్యతిరేరంగా ఆదివాసీల హక్కులకోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు ఆయన చేసిన పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించాలి ఇంతి ఘన చరిత్ర కల్గిన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరిని తరతరాలవారు. స్మరించుకునేలా మనందరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగింది. అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల్ని కాపాడుటంలోనూ వారికి అన్నిరకాలుగా అండదండలు అందించడంలో మన ప్రభుత్వం ముందుంది. గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశాం, వారి ఆధీనంలో ని పోడు భూముల వ్యసాయాన్ని ఎవరూ ఆటంకపరచకుండా వ్యవసాయ పట్టాల్ని ఇచ్చాం. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అల్లూరి లాంటి కారణజన్ములు చాలా అరుదుగా పుడతారు అలాంటివారిని స్మరించుకోవడం మన అదృష్టమని చెబుతూ వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నాను. పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశచరిత్రలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు వింటేనే ప్రతి ఒక్కరిలో పోరాట స్ఫూర్తి రగులుతుంది బ్రిటీషు పాలకులను ఎదిరించి పోరాడిన వీరుడు యోధుడు మన అల్లూరి ఈ సందర్భంగా అల్లూరి కి ఘనమైన నివాళులర్పిస్తున్నాను. మాజీ ఎమ్మెలీస డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోథులు విప్లవకారుడు తెలుగుజాతీ ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు 126 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు ఆ మహాభావుడ్ని తలుచుకోవడమే తెలుగువారి గొప్పదనాన్ని ప్రపంచానికి చుటుతున్నట్లు గా మనం భావించాలి అక్షరజ్ఞానం తెలియని అటవీజనాన్ని కూడా స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చేసిన మహాపురుషుడు అల్లూరి తెలుగువారి చరిత్రలో అల్లూరి త్యాగానికి ప్రత్యేకస్థానం ఉంది ఎమ్మెల్సీ వరదు కళ్యాణి మాట్లాడుతూ అల్లూరిని స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమంపై జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పేందుకు గర్విస్తున్నాను అని అన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభయలు నందింగం సురేష్, ఎమ్మెల్సీ మెండితోక అరుణ్‌కుమార్, పార్టీ ఎస్టీ విభాగ అధ్యక్షుడు హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై టమాటాల విక్రయం

7వ పేజీ తరువాయి

సరఫరా చేశారు. ఒక్కో టాస్కెట్‌లో 25 కిలోల టమాటా ఉంటుంది. ఎంవిపీ కాలనీ బజారుకు 160, నరసింహనగర్ బజారుకు 100, మర్రిపాలేనికి 60, పెందుర్తికి 130, మధురవాడకు 80, గాజువాక 40 బాస్కెట్లు అందించారు. సీతమ్మధార, పెదవాల్తేరు, కంచరపాలెం బజార్లకు మంగళవారం సెలవు కావడంతో వాటికి ఇవ్వలేదు. పరిమితంగా టమాటా ఇచ్చినందున ముందుగా వచ్చిన కొనుగోలుదారులకు మాత్రమే ఇస్తారని, ప్రతి ఒక్కరు ఆధార్ నెంబర్ ఇవ్వాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులు తెలిపారు. బజారుకు ఆలస్యంగా వచ్చి టమాటా ఇవ్వలేదని వివాదాలకు దిగవద్దని కోరారు. ఇదిలా వుండగా రైతుబజార్లలోనే రాయితీ లేకుండా కిలో రూ. 86 చొప్పున అమ్ముతున్నారు. బయట మార్కెట్లలో కిలో రూ. 100 నుంచి రూ. 120కి విక్రయిస్తున్నారు.

## నగరంలో జివిఎంసీ కమిషనర్ సుడిగాలి పర్యటన

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మంగళవారం నగరంలో దత్తయిలాండ్ బీచ్ రోడ్డు లోని స్విమ్మింగ్ పూల్ ఎంవిపి హనుమంతవాక జంక్షన్, హెచ్‌బి కాలనీ ఎస్వీవోస్ కాలనీ మురళినగర్ మ్యారియట్ హోటల్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలో దత్తయిలాండ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. బీచ్‌రోడ్‌లోని స్విమ్మింగ్ పూల్‌ను సందర్శించి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు తదుపరి గిరిప్రదక్షిణ రోడ్లను పరిశీలించి పారిశుద్ధ పనులు వేగవంతం చేయాలని రోడ్లపై పేపర్ ప్లేట్లు అతక్కుని ఉన్నాయని వాటిని నీటితో తడిపి హెయిర్ ప్రెషర్‌తో తొలగించి మునుపటి రోడ్డు వల్లే ఆకర్షణీయంగా ఉండేవిధంగా చూడాలని జోనల్ కమిషనర్లును ఆదేశించారు.

## పవర్ ఫుల్ 'టాస్క్‌ఫోర్స్'

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

ప్రశాంత విశాఖే లక్ష్యంగా అసాంఘిక శక్తుల అటకట్టించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. విశాఖలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఫుల్ పవర్స్‌ను అందిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖను టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి విస్తరించింది. విశాఖ పోలీస్ కమిషనరేట్ అంతా టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తెచ్చింది. ఈమేరకు హోంశాఖ తాజాగా ఉత్తర్వులిచ్చింది. ఇప్పటివరకు సిటీలో ఏ ప్రాంతంలోని కేసులను అక్కడే నమోదు చేసి దర్యాప్తు చేసేవారు. ఇకపై దర్యాప్తు అంతా టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలోనే జరగనుంది. విశాఖపట్నంలో ఇటీవల ఎంపీ ఎంవివి సత్యనారాయణ భార్య, వైఎస్సార్సీపీ నేత, బిల్డర్ గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవీ) కిడ్నాప్ ఉదంతం కలకలం సృష్టించింది. మరో బిల్డర్ కిడ్నాప్ కూడా పరిస్థితి తీవ్రతను తెలియజేసింది. మరోవైపు అరకు జిల్లా పరిధిలో గంజాయి సాగును ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసినా.. ఒడిశా నుంచి గంజాయి అక్రమ రవాణా సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని భావించింది. అసాంఘిక శక్తులపై కేసులు నమోదు చేయనున్న టాస్క్‌ఫోర్స్ ఇప్పటివరకు ఏ ప్రాంతంలోని కేసులను అక్కడి పోలీస్ స్టేషన్లో నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కేసుల దర్యాప్తు విచారణ, శిక్షలు పడేలా చేయడం మొదలైన ప్రక్రియలో కొంత సమన్వయ లోపం కనిపిస్తోంది. ఇక నుంచి విశాఖలో ఏ ప్రాంతంలో అసాంఘిక శక్తులపైన అయినా సరే టాస్క్‌ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు అస్కారం ఏర్పడింది. రౌడీలు, ఇతర అసాంఘిక శక్తుల కట్టడి బాధ్యత టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపడతారు. రౌడీలు, ఇతర అసాంఘిక శక్తులు, గంజాయి, అక్రమ రవాణాదారులు, విక్రేతలు, ఈవ్ టీజర్లు, మహిళలపై వేధింపులకు పాల్పడేవారు.. ఇలా అన్ని తరహా కేసులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపడతారు. అందుకోసం టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్కు, అదనపు అధికారులు, సిబ్బందిని కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది. కేంద్ర హౌంశాఖ ఉత్తర్వులతో విశాఖ సిటీ టాస్క్‌ఫోర్స్ పవర్ ఫుల్‌గా మారింది.

## కస్టమైజ్ ఫీచర్ ప్రారంభం ద్వారా వ్యక్తిగత ఉత్పత్తులను పరిచయం చేసిన ఆమోజాన్

విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త

భారతదేశంలోనే మొదటిసారి ఆమేజాన్ ఉచిత సెల్ఫ్ సర్వ్ ఉత్పత్తి కస్టమైజేషన్ ఫీచర్ మీ ఉత్పత్తి కస్టమైజ్ చేయండి. ఇప్పుడు 76వివిధ శ్రేణుల్లో నుంచి 10వేలకి పైగా ఉత ్పత్తులు విస్తృతం శ్రేణిలో లభిస్తుంది. కస్టమర్స్‌కు విజువల్ డిజైన్ సాధనాలను అందించే ఊహాత్మకమైన అనుకాలీకరణ అనుభవాన్ని ఈ మెరుగుపరచబడిన ఫీచర్ అందిస్తుంది. అంతిమ ఉత్పత్తిని చూడటానికి ఇంటరాక్టివ్ ఉత్పత్తి ని చూడడానికి ప్రివ్యూ ఆప్షన్ కూడా లభిస్తుంది. విండో బ్లైండ్స్, బ్లాంకెట్స్, హోమ్ డేకార్, వాల్ ఆర్ట్, సైనేజ్ ఫర్నిచర్ ఎన్‌గ్రేవ్డ్ పెన్, నెక్లెస్, దుస్తులు, వాటర బాటిల్ , జువెలరీ ఆర్గనైజర్ వంటి వి ఎన్నో వాటిని తమసృజనాత్మక అవసరాలు ప్రకారం కస్టమర్స్ తమకు అనుకూలంగా తయారు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుంది. వైస్ ప్రెసిడెంట్ కంట్రీ మేనేజర్ కంజ్యూమర్ బిజినెస్ మనీష్ తివారీ ఆమేజాన్ ఇండియా ఇలా అన్నారు.సెర్చ్ ఫలితాలు పై పర్సనలైజ్ ఇట్ ఉత్పత్తి పేజీలు పై కస్టమర్స్ కస్టమ్ ఉత ్పత్తులను గుర్తించవచ్చు, కస్టమర్ ఫీచర్ పేజీని ఇక్కడి తనిఖీ చేయండి.

## అల్లూరికి నివాళులర్పించిన ఎంపిపి, అధికారులు

కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త



మన్యంవీరుడు అల్లూరిసీతారామరాజు జయంతి సంధర్భంగా మండలంలోని మంప, రాజేంద్రపాలెం అల్లూరిస్మారకమందిరాలవద్దకు స్థానిక నేతలు, అధికారులువెళ్లి అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులోభాగంగా మంగళవారం ఎంపిపి బడుగురమేష్‌బాబు, ఎంపిడిఒ లాలంసీతయ్య, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, తదితరులు రాజేంద్రపాలెం అల్లూరి స్మారకమందిరం వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాటస్ఫూర్తిని మరొక్కసారి గుర్తుచేసుకున్నారు.

## అధికారికంగా అల్లూరికి నివాళులు అర్పించిన ఆర్‌డిఓ హెచ్‌డి జయరాం



గొలుగొండ జూలై 4, ప్రభాతవార్త

ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌డి జయరాం పాల్గొని ఎంపిపి గజ్జలపు మణికుమారితో కలిసి అల్లూరి, గంటందోర సమాధుకలు దర్శించి జయంతి వేడుకలు నిర్వహించారు. సమాధులపై అధికార లాంచనాలతో పూలమాలలు వేసి జయంతి వేడుకలు రెవెన్యూ సిబ్బందితో కలిసి జరిపారు. పార్కులో అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించి స్మాకర మందిరంలో స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారితో సమావేశమయ్యారు అనంతరం సిబ్బంతో మాట్లాడారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తుదన్నారు. కార్యక్రమంలో తహశీల్ధార్ జి అనందరావు, ఆర్ఐలు నాగరాజు, సర్వేర్ చిన్నిబాబు, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్సులు సిబ్బంది పాల్గొన్నారు. అల్లూరికి నివాళులు అర్పించి బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మిడి గణేష్ ఆధ్వర్యంలో అల్లూరి పార్కులో సమాదులపై పూలు ఉంచి స్మిరించారు. మండల బిజెపి నాయుకులు పాల్గోన్నారు.

## శ్రీగీతా ప్రచారసమితి స్వర్ణోత్సవాలు

### నేటి నుంచి కోటి విష్ణుసహస్రనామ పారాయణ, వేద సభ

### -5 నుంచి 14వ తేదీ వరకు

జగదాంబ, జూలై 4, ప్రభాతవార్త

కోటి విష్ణుసహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు అధ్యక్షులు చావలివిశ్వేశ్వరరావు, కార్యదర్శి పి.వనజాదేవి తెలిపారు. ఈ కోటి విష్ణుసహస్రనామ పారాయణ ప్రతీరోజు ఉదయం పది గంటల నుండి 1 గంట వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 10 రోజులపాటు నిరంతరాయంగా జరుగుతాయని తెలిపారు. ఈనెల 15వ తేదీ శనివారం కార్యక్రమాలు లక్ష తులసిపూజ, వేదసభ, పండిత సన్మానం ఉదయం 8 గంటలకు విశ్వరూప శ్రీకృష్ణ పరమాత్మకు లక్ష తులసి పూజ, ఉదయం 9 గంటలకు 20 మంది రుత్వికులచే వేదసభ, పండితులకు సన్మానాలు, వేద ఆశీర్వచనం, 12.30 గంటలకు మహాప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వేద సభలో పాల్గొనే 20 మంది రుత్వికులకు ఒక్కొక్కరికి 5 వేలు చొప్పున సంభావనలు ఇవ్వడానికి నిర్ణయించినట్టు తెలిపారు. భక్తులు తమ స్వహస్తాలతో వేద పండితులను సన్మానించి,వారి ఆశీర్వచనాలు పొందుట అంటే స్వయంగా ఆ బ్రాహ్మ దేవుని దీవెనలు పొందినట్టే. ఎంతో అరుదుగా జరిగే ఇటువంటి విశేష వేద పఠన కార్యక్రమం విన్నా,పాల్గొన్న సర్వపుణ ్యప్రదం, ఈ సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. భక్తజనులందరు గీతా భవనం వారు అతివైభవంగా నిర్వహిస్తున్న ఈ రెండు కార్యక్రమాలకు విచ్చేసి జయప్రదం చేయాలని అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, కార్యదర్శి ఎం.వనజాదేవి కోరారు.

## ఏకలవ్య పాఠశాలను చింతపల్లి వైటిసిలో నిర్వహించాలి

### అభిప్రాయసేకరణలో అధికారులు, ప్రజాప్రతినిధులతో తల్లిదండ్రులు



కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త

గతకొన్ని రోజులుగా సాగుతున్న ఏకలవ్యపాఠశాల నిర్వహణపై భవన సమస్యకొరకు మంగళవారం నిర్వహించిన అభిప్రాయసేకరణలో పాల్గొన్న తల్లిదండ్రులు ఏకలవ్య పాఠశాలను చింతపల్లి వైటిసిలోనే నిర్వహించాలని కోరారు. స్థానికంగా ఏకలవ్య పాఠశాలకు భవనసమస్య ఉన్నందున భవనాల నిర్మాణం పూర్తయ్యేవరకు ఏకలవ్యను తాళ్లపాలెంనకు తరలించాలని భావించడంపై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ-పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, భవనాల నిర్మాణం పూర్తయ్యేవరకు ఏకలవ్యపాఠశాలను చింతపల్లి వైటిసిలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్, ఏకలవ్యపాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ విఠల్, గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పీడీఎస్‌వో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులతో ర్యాలీ

### తహశీల్దారు కార్యాలయం దగ్గర నిరసన

చోడవరం, జూలై 4, ప్రభాతవార్త

పీడీఎస్‌వో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చోడవరంలో స్కూలు విద్యార్థులతో ఫోర్ రోడ్స్ నుంచి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేసి అనంతరం తహసీల్దారు కార్యాలయం దగ్గర నిరసన చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో జిల్లా నాయకుడు సియాద్రి రుద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేసి విద్యారంగాన్ని అటు కేంద్రం, ఇటు రాష్ట్ర కలిపి నాశనం చేస్తున్నాయి. అలాగే 3,4,5 తరగతులను విలీనం పేరుతో వున్న హైస్కూల్లో కలిపి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుంది. గత ఏడాది వేలాది ప్రాథమిక పాఠశాలలను మూసి వేయడం కూడా జరిగింది. మన ప్రాంతంలో వున్న గవరవరం, లక్కవరం తదితర ఉన్నత పాఠశాలలో విలీనం ప్రక్రియ జరిగిపోయింది. అలాగే పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్ఈ సిలబస్ బైజూస్ ట్యాబ్‌లు సెమిస్టర్ పద్ధతి పరీక్ష ఇలా అనేక అస్తవ్యస్త విధానాలు ప్రవేశపెడుతూ విద్యార్థులను ఉపాధ్యాఉలను గందరగోళ పరుస్తున్నారు. మరో పక్క హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచడం లేదు. హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు ఎక్కడ నిర్మించడం లేదు. జిల్లాలో అన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది డీజిల్ సెస్ పేరుతో బస్సు పాస్ ధరలను కూడా పెంచేశారు. అనకాపల్లి, విశాఖ ఉమ్మడి జిల్లాలో 419 నుంచి ఉపాధ్యాయులను బదిలీ పేరుతో తీసేసి ఏజెన్సీ ప్రాంతాల్లోకి పంపించారు. రాష్ట్రంలో ఖాళీగా వున్న 40వేల డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం లేదు. విద్యారంగం ఇంత అస్తవ్యస్తంగా ఇంత వినాశనానికి గురి కావడానికి ప్రభుత్వాలు విధానాలే కారణం. విద్యా నానాటికీ పేద విద్యార్థులకు దూరం కనబడుతుందని కావున విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు.

## పేటలో ఘనంగా వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకలు



పాయకరావుపేట, జూలై 4 ప్రభాతవార్త

స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి వేడుకలు కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు జగతాశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా జివిఆర్ నగర్ సమీపంలోగల వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పలువురు రాజకీయ ప్రముఖులు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా వంగవీటి మోహన్‌రంగా చేసిన సేవలను కాపునాడు రాష్ట్రఉపాధ్యక్షులు జగతాశ్రీనివాస్ మాజీ గ్రంధాలయ సంస్థచైర్మన్ తోటనగేష్, వైసిపినాయకులు గూటూరుశ్రీనివాస్ కొనియాడారు. రంగా ఒకకాపుకులానికేకాక అన్ని కులాలను కలుపుకుని రాజకీయాల్లో అగ్రనేతగా ఎదిగారన్నారు. కాపులు కూడా రాజకీయంగా ఎదగాలంటే అన్నిసామాజిక వర్గాలను కలుపుకుని అందరికీ న్యాయం జరిగే విధంగా వ్యవహరించి ముందుకు వెళ్ళాలని అప్పుడే కాపులకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ళ వరహాలబాబు, జగతాశ్రీను, జివివిసత్యనారాయణ, కర్రిశ్రీను, మద్దూరి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## అల్లూరి' స్మారక మందిరాల అభివృద్ధి నిధులు అదృశ్యం

### 'జయంతి' ముగింపులో అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు 'పడాల'

కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు స్మారకమందిరాల అభివృద్ధి నిమిత్తం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విడుదలచేస్తున్న నిధులు అదృశ్యమవుతున్నాయని, దీనివలన స్మారక మందిరాలవద్ద అరకొర అభివృద్ధి పనులు మాత్రమే జరుగుతున్నాయని అల్లూరిసీతారామరాజు యువజనసంఘం రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఆరోపించారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రాజేంద్రపాలెంలో సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామలవరలక్ష్మి, ప్రధానకార్యదర్శి మాకాడబూర్గులయ్య నేతృత్వంలో, స్థానిక సర్పంచ్ పీటాసింహాచలం ముఖ్యఅతిధులుగా పాల్గొనగా అల్లూరి శతజయంతి ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. రాజేంద్రపాలెం స్మారకమందిరంవద్ద మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ రాజేంద్రపాలెంలోని స్మారకమందిరంయొక్క స్థలం కొంత ఆక్రమణకు గురైందని ఆరోపించారు. గతంలో మండలంలోని రాజేంద్రపాలెం, మంప అలాగే గొలుగొండ మండలంలోని కృష్ణదేవిపేట స్మారకమందిరాలతో ప్రజలు మమేకమై ఉండేవారని, కాని ఇప్పుడు స్మారకమందిరాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ప్రజలు రాకపోకలు సాగితేనే స్మారకమందిరాలు కళకళలాడుతాయని, తద్వారా గత చరిత్ర అందరికీ తెలుస్తుందని, కావున స్మారకమందిరాలకు ప్రజలు వచ్చేలా వాటిని ప్రభుత్వం ఉద్యానవనంగా తయారుచేయాలని కోరారు. రాజేంద్రపాలెం, మంప స్మారకమందిరాల వద్ద ఇద్దరులేక ముగ్గురుచొప్పున ఔట్‌సోర్సింగ్ వర్కర్లను నియమించడానికి జిల్లాకలెక్టర్, ఐటిడిఎపిఒ సూత్రపాయంగా అంగీకరించారన్నారు. స్మారకమందిరాల నిర్మాణం చేపట్టింది తొలుత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావేనని ఆయన గుర్తుచేసారు. స్మారమందిరాల అభివృద్ధిపనుల నిమిత్తం విడుదలైన నిధులు ఏమేరకు ఖర్చుకాబడ్డాయో? ఎంతవరకు దుర్వినియోగమయ్యాయో? ఉన్నతాధికారులు నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందన్నారు. రాజేంద్రపాలెం స్మారకమందిరంవద్ద 20 అడుగుల నిలువెత్తు అల్లూరి నిలువెత్తువిగ్రహం ఏర్పాటుచేయనున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో లక్కాకుల బాబ్జీ, కాకరచిన్నారావు, కందుకూరి వెంకటేశ్వరావు, రేవళ్లరవి పాల్గొని, అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## పురందేశ్వరి నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం

### ఆపార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ ఎన్ఇఆర్



రణస్థలం, జూలై 4, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కానుందని ఆపార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా నిమితులైన పురందేశ్వరీకి ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు బిడ్డగా రాజకీయం పయనం ప్రారంభించి కేంద్ర మంత్రిగా పురందేశ్వరీ ప్రజలకు ఎనలేని సేవలంచారని ఆయన అన్నారు. ఆమె బీజేపీలో అందరికీ ఆమోదం ఉన్న నాయకురాలని, మాటల్ని సూటిగా పొదుపుగా వాడుతూ వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండే మహిళా నేతగా పేరుందని ఆయన అన్నారు. అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించడం ఆమె ప్రత్యేకతని ఆయన అన్నారు. పురందేశ్వరీ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆయన ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. పురందేశ్వరీ నాయకత్వంలో పార్టీలో చేరికలు జరుగుతాయని విశ్వసిస్తూ ఆమెను రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షులు జేపి నడ్డాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి

లావేరు, జూలై 4, ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల అశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కొనియాడారు. మంగళవారం దివంగత వంగవీటి మోహనరంగా 76వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి ఆశయాలకు ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, ఎంపిటీసీ ఇనపకుర్తి సతీష్, పలువురు సర్పంచ్ ప్రతినిధులు లంకలపల్లి గోపి, దేశెట్టి తిరుపతిరావు, నాయకులు పాశపు ముకుందరావు, పైడి దామోదరరావు, శటికం రాంబాబు, ఇనపకుర్తి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో అల్లూరి జయంతి వేడుకలు

విజయనగరం రూరల్, జూలై 4, ప్రభాతవార్త



విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని దాసన్నపేట విద్యుత్ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈపీడీసీఎల్ ఎస్ఇ ఎం.లక్ష్మణరావుఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు విప్లవ పంచాను ఎన్నుకుని మన్యం లో బ్రిటీషు వారి దోపిడీని ఎదుర్కొని, గిరిజనులకు అండగా నిలిచి, వారిని ఎంతగానో చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎం.దీపిక, ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి : ఘనంగా అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

సీతంపేట, జూలై 4, ప్రభాతవార్త



అల్లూరి సీతరామరాజు పోరాటపటిమను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ డిప్యూటి సిఎం, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం సీతం పేటలోని బస్‌స్టాండ్ ఆవరణ లో నూతనంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతరామరాజు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అల్లూరి సీతరామరాజు 126వ జయంతి సందర భ్ంగా పాలకొండ శాసనసభ్యురాలు వి.కళావతి ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ధర్మాన క్రిష్ణదాస్ హాజరై మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన వారిలో అల్లూరి సీతరామరాజు పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యమ్రంలో ఐటిడిఎ పీవో కల్పనకుమారి, మండల ఎంపిపి బి ఆదినారాయణ, ఏఎంసి డైరెక్టర్ హెచ్ మోహనరావు, జెడ్‌పిటిసి సవర లక్ష్మి, వైస్ ఎంపిపి కుండంగి సరస్వతి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సేవలను పొందండి

సీతంపేట, జూలై 4, ప్రభాతవార్త



జగనన్న సురక్ష పదజికం ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించు కోవాలని ప్రత్యేఖాధికారి ఎస్ సింహాచలం అన్నారు. మంగళవారం మండలంలోని కొండాడ పంచాయతీ పరిధిలోని కొండాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదజికాల సమస్యలకు సత్వర పరిష్కారం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియో గించుకోవాలని సూచించారు. ఎంపిడివో కె సత్యం, డిటి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడమే జగనన్న సురక్ష

బలిజిపేట, జూలై 4, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు నేరుగా అందించాలనే ఉద్దేశ్యంతో వారికి కావాల్సిన ధృవీకరణ పత్రాలు, విద్యార్థులకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని అంపావల్లి, వంతరాం గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగింది.

## ప్రజలవద్దకే అధికారులు... వెంటనే సమస్య పరిష్కారం

కురుపాం, జూలై 4, ప్రభాతవార్త



ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమమని కురుపాం మండలా ధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. మంగళ వారం కురుపాం మండలం గుజ్జువాయి గ్రామ పంచాయతీ గుజ్జువాయి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి సరపంచ్ బిడ్డిక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి పద్మావతి మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలు తెలుసుకుని అధికారులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ బి.సత్యనారాయణ సమక్షంలో రైస్ కార్డులు పది, కుల, ఆదాయం, 127 కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సురక్షిత మైన పథకానలు అందిస్తున్న ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డిను ప్రజలందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మం డలంలోని వీం నారాయణం, వెంకట రమణ పేట గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిపాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్మమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ సాధుబాబు, వీరనారాయణం సర్పంచ్ ఎం.సరోజని, ఎంపిటిసి బి.లక్ష్మి, వైస్ సర్పంచ్ పురుషోత్తం నాయుడు, వైసిపి నేతలు వెంకటరావు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిట్లో అధికారులు, వాలంటీర్లు, రథసారధులు

పాచిపెంట, జూలై 4, ప్రభాతవార్త



ప్రజల ముంగిట్లో అధికారులు వాలంటీర్లు, గృహ సారథులు వచ్చి వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎంపిపి ప్రతినిధి పి.వీరమనాయుడు అన్నారు. మండలంలో పి.కోనవలస గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వైఎస్సార్‌పార్టీ వైఎసా ్ర ర్ పార్టీ అధ్యక్షులు జి.ముత్యాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీలకు కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి అని అన్నారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల పరిషత్ అధికారిణి పార్వతి, వైఎస్ ఎంపిపి ధనుంజయ, పి.కోనవలస సర్పంచ్ ప్రతినిధి జి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నగర పంచాయితీ సమస్యలు పరిష్కారానికి చర్యలు

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

నెల్లిమర్ల, జూలై 4, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అభయం ఇచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేటలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమానికి జె.సి మయూర్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామారావు నగరపంచాయతీకి సంబంధించిన పలు సమస్యలను జె.సి దృష్టికి తీసుకొచ్చారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పేరును నెల్లిమర్ల –జరజాపుపేట నగరపంచాయతీగా మార్పు చేయాలని కోరారు. అలాగే నిర్మాణం పూర్తయిన అర్బన్ పిహెచ్‌సి భవనాన్ని ప్రారంభించాలని రైతుభరోసా కేంద్రం అర్బన్‌లో కూడా ఏర్పాటు చేయాలని ఏపి టిట్కో గృహాలకు లబ్దిదారులు చెల్లించిన రెండు కోట్ల పది లక్షల రూపాయలను తిరిగి వాపస్ చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. వీధి దీపాలు, బోర్లు మరమ్మతు, పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్ కింద కాలువల్లో పూడిక తీసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రామారావు కోరారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కోసం సేకరణ చేసిన స్థలాన్ని చదును చేసేందుకు నిధులు మంజూరు చేయాలని జె.సిని కోరారు. ఇందుకు స్పందించిన జె.సి సమస్యలు నివేదికను తయారు చేసి తన వద్దకు తీసుకురావాలని కమీషనర్ బాలాజీ ప్రసాద్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిలవాసు, జె.సి.ఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, చైర్‌పర్స న్ బంగారు సరోజని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, గ్రామ పెద్దలు నల్లిశ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, మాత సంధ్య, కనకల హైమావతి, అధికారులు మెప్మా సిఎంఎం గోవిందరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి తాజాగా మంజూరైన సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.

**మండలంలో....**

మండలంలో బొప్పడాం, చంద్రంపేట గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష సభలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపిపిలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొని అర్హులందరికీ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రోతు వెంకటరమణ, వాల్లె అప్పలనాయుడు, కోట్ల పైడినాయుడు, బెల్లాన రామారావు, అంబళ్ల కిరణ్‌కుమార్, బొంతు పురుషోత్తంనాయుడు, ఎంపిడిఓ జి.గిరిబాల, తహశీల్దార్ రమణరాజు, ఇఓపిఆర్‌డి హెచ్.భానుజీరావు, డిప్యూటీ తహశీల్దార్ డి.శైలజ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

బాడంగి, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకల ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

దత్తిరాజేరు, జూలై 4, ప్రభాతవార్త

మండలంలోని రాజుల రామచంద్రపురం లో అల్లూరి సీతారామరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేరిచర్ల కొండబాబు రఘు, గ్రామ పెద్దలు సీతారామరాజు చిత్రపటానికి అర్చకులు ద్వారా పూజ చేసే పాలాభి షేకం పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలు దురాగతాలకు వ్యతిరేకంగా వృత్తి ఎగసేపడిన ఉద్యమ కెరటం అల్లూరి సీతారామరాజు భారత స్వతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు మన్యం వీరు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజల హక్కుల కోసం స్వతంత్ర్యం కోసం పోరాడిన 27 ఏళ్ళ వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణం త్యాగం చేసిన మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

విజయనగరం టౌన్, జూలై 4, ప్రభాతవార్త



ఆకలితో ఏ కుటుంబం అలమటించరాదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెత్సా మూర్తి అన్నారు. సంఘం కార్యాలయంలో 108 మంది పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారులు మాటూరు మురళీకృష్ణ, నూకరత్నం పాల్గొని బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంఆ సంఘాలకు రూ.పది వేల రూపాయలు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్‌గుప్తా, కోశాధికారి విజ్ఞపు వెంకట శ్రీనివాసరావు, ఉపేంద్ర, కందుల సంతోషి, గుంపిన నారాయణరావు, గూడూరు నరసింగరావు, ఏ.వి.ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం : ప్రిన్సిపాల్ రావాడ

గజపతినగరం, జూలై 4, ప్రభాతవార్త

రక్తదానం మహాదానమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 11 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నివాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ ఇటువంటి కార్యక్రమాలు తలపెట్టడం మంచి పరిణామన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి భారతదేశ ప్రజల్ని విముక్తి చేయడం కోసం అల్లూరి వీరమణం పొందారన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ అల్లూరి ఆశయాలని ముందుకు తీసుకుపోవడం కోసం ఆయన స్పూర్తితో ఎస్ఎఫ్ఐ అనే పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు సాయి, కూర్మారావు, మండల కమిటీ సభ్యులు లోకేష్, వినయ్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రతి విద్యార్థి పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుంది : ఎమ్మెల్యే

రామభద్రపురం, జూలై 4, ప్రభాతవార్త



స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అమ్మఒడి కార్యక్రమాన్ని బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆవిష్క రించారు. మండల విద్యా శాఖాధికారి తిరుమల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మఒడి రామభద్రపురం మండలానికి ప్రభుత్వం దాదాపు 27 కోట్ల రూపాయలు వెచ్చించిందని ప్రతి తల్లికి అమ్మఒడిలో 15 వేల రూపాయలు ఖాతాలో ప్రభుత్వం వేస్తున్నదని, అంతేకాక జగనన్న విద్యా కానుక కింద యూనిఫాం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్ట్, షూస్ అందజేసిందని, అలాగే ఎనిమిదోతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేయడంతో పాటు, ప్రతి తరగతికి ఐపిఫ్‌బోర్డులను మంజూరు చేసిందని నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కోట్లాది రూపాయలతో భవన సదుపాయం కలగజేస్తుందని, ఒక్క రామభద్రపురం జిల్లాపరిషత్‌లోనే 30 భవనాలను దాదాపుగా రెండు కోట్లు వెచ్చించి నిర్మించడం జరిగిందని, మధ్యాహ్నభోజన పథకంలో విన్నూతమైన మార్పులు తీసుకురావడం జరిగిందని సభకు వివరించారు. మండల అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతింజు పాఠశాలకు హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని, తల్లిదండ్రులుగా మీరు ఆ బాధ్యతని తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గల రొంపల్లి, బూసాయివలస, పాతరేగ, ఆరికతోట, కొట్టెక్కి, రామభద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల తరపున కె.రామేశ్వరరావు సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం అమ్మఒడి చెక్కును ఎమ్మెల్యే వెంకట చినఅప్పలనాయుడు తల్లిదండ్రులకు అందజేశారు.

## విప్లవజ్యోతి అల్లూరి

గరుగుబిల్లి, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామంలో విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహ రాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొసమే తన ప్రాణాల ర్పించిన మహాయోధుడు, భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహా జ్వాలశక్తి అని, మన్యం వాసులు కష్టాలను కడతీర్చడానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కొవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేసిన వీరుడని కేవలం 27ఏళ్ల వయస్సులోనే నిరక్షరాసులను నిరుపేదలను, అమాయకులను ఆయన అనుసరులతో కలిపి చాల పరిమిత వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యమని మహాశక్తిని ఢీకొన్న యోధుడని, అలని ఆశయాలు సిద్దాంతాలు ఇప్పటి తరం అచరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు ఎం.పద్మ, ఎం.మురళి, కోడైరెక్టర్ ఎం.నూకంనాయుడు, జట్టు సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు వంగర ఆశాలు సంఘీభావం



వంగర, జూలై 4, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరు కేక మహా పాదయాత్రకు వంగర మండల ఆశావర్కర్లు సంఘీ భావం తెలిపారు. మంగళవారం వంగరలో సంఘీభావ నిధిని సిఐటియు జిల్లా కార్యదర్శి సి.హెచ్ రామ్మూర్తి నాయుడుకి ఆశాకార్యకర్త, నాయకులు అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఊర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు కోట్ల అంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరుతుందన్నారు. ఇంతటి బహుళ సార్ధక ప్రాజెక్టు మన రాష్ట్రానికి తలమానికమని, రాష్ట్ర విభజన సందర్భంగా సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఉపయోగపడుతుందని, మన రాష్ట్రానికి జీవనాడిగా పిలబడుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం నిరంతం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం తక్షణమే పునరావసం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా లీడర్లు వెంకటలక్ష్మి, రూపవతి, జయమ్మ, తులసి, రుక్మిణి, గౌరమ్మ, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

కొత్తవలస, జూలై 4, ప్రభాతవార్త



వియ్యంపేటలో పిహెచ్‌సి సిబ్బందికి, ఆశవర్కర్స్‌కి నెలవారి సమీక్ష సమావేశం వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పిహెచ్‌ఎస్ జగదాంబ తెలిపారు. వర్షకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫయిడ్, వాంతులు, విరోచనాలు ప్రభలుతున్నాయని, ప్రజలందరికీ కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఇంటి ముందు పిరసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, టైర్లు, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు లేకుండా చూడానలి, సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలతో సమన్వయంతో ఆశయ వర్కర్స్, ఎ.ఎన్.ఎం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒలు నరసింహరావు, తిరుపతిరావు, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వరరావు. హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, ఎం.ఎల్.హెచ్‌పిలు, ఎ.ఎన్.ఎం, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

పార్వతీపురం, జూలై 4, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం ప్రజల కోసం పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామ రాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతి ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించిందన్నారు. 1897వ సంవత్సరం జులై 4వ తేదీన విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించిన అల్లూరి సీతారామరాజు, కుటుంబ పరిస్థితులరీత్యా వివిధ పట్టణాల్లో విద్యాభ్యాసం చేశారన్నారు. దేశయాత్రలో భాగంగా దేశంలోని వివిధ ప్రదేశాలను సందర్శించిన ఆయన మన్యంలో అమాయకులైన గిరిజనులపై బ్రిటీషు అధికారులు సాగిస్తున్న దురాగతాలను, దమనకాండను చూసి చలించిపోయారని, గిరిజనులలో ధైర్యాన్ని నింపి బ్రిటీషువారికి వ్యతిరేకంగా పోరాడటానికి దళాన్ని తయారుచేసి, తక్కువ వనరులతో ఎంతో బలమైన బ్రిటీషు సైన్యాన్ని ఎదురించిన దేశాలి అల్లూరి అని తెలిపారు. అసంబద్ధమైన బ్రిటీష్ చట్టాలకు వ్యతిరేకంగా, అమాకులైన గిరిజనుల హక్కల కోసం పోరాటం జరిపి, గిరిజనుల జీవితాలలో మార్పు కోసం పాటుపడిన అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎం.రమేష్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీరామూర్తి, రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సంక్షేమమే సీఎం ధ్యేయం

గరివిడి, జూలై 4, ప్రభాతవార్త

అర్హులైన చిట్టచివరి లబ్దిదారు వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను చేరువ చేసి ప్రజల మోముల్లో చిరునవ్వులు చిందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని వైసీపీ ఎంపిపి జి.రఘురామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని కోనూరు గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఉపన్యసిస్తూ ప్రతీ పౌరుడు అవసరాలు తీర్చడమే సురక్ష ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ప్రజావసరాలు తీర్చడంలో జగనన్న సర్కార్ ముందుంటుందన్నారు. ప్రజల ముంగిటను సేవలందించేందుకు పాలక అధికారుల బృందం రావడం చరిత్రపుటల్లో లిఖించాల్సి పరిణామమని రామకృష్ణంరాజు అభివర్ణించారు. జగనన్న సురక్షను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. 11 రకాల సేవల్ని ఈ సందర్భంగా ప్రజలకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూడి శ్రీరాములునాయుడు, డిసిసిబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, సచివాలయ సిబ్బంది, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు సురక్ష ప్రాధాన్యతను వివరించారు.

# అర్హులందరికీ సకాలంలో పథకాలు అందాలి

సాలూరు, జూలై 4, ప్రభాతవార్త



సాలూరు పట్టణ పరిధిలో ఉన్న 3,4 సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం మున్సిపల్ కమిషనర్ హెచ్. శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అంతేకుండా లబ్దిదారులు అందరికీ సకాలంలో పథకాలు వినియోగించుకోవాలన్నారు. అలనంతరం డిప్యూటీ సిఎం చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. చైర్పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, గిరి రఘు, గొర్లె జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత

దత్తిరాజేరు, జూలై 4, ప్రభాతవార్త



మండలంలో గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత వెంటాడుతుంది. ఇక్కడ పనిచేసిన సచివాలయ ఉద్యోగులు బదిలీపై వెళ్లి పోవడంతో ఆ ఖాళీలను ఎవరు రాకపోవడంతో ప్రభుత్వ పథకాలు జగనన్న సురక్షత కార్యక్రమంలో సిబ్బంది లేకపోతే ప్రజలకు అందాల్సిన సేవలు నిలిచిపోతాయని పబ్లిక్‌టాక్ ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉన్నా బాగున్నామని ప్రజలు అంటున్నారు. వంగ దత్తి పెదమానాపురం సచివాలయాలు ఒక్కరే పంచాయతీ కార్యదర్శులు మిగతా 14 సచివాలయాలను ఇన్‌చార్జి కార్యదర్శి కావడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పనులు సాగుతున్నాయని ప్రజలు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.కృష్ణాపురం సచివాలయానికి వెల్ఫేర్ అసిస్టెంట్ దత్తిరాజేరు సచివాలయానికి గ్రేడ్ 5 సెక్రటరీ పెదకాద సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బదిలీపై వెళ్లారు. ఆ ఖాళీలకు ఎవరు జాయిన్ అవ్వలేదని కార్యాలయంలో గుసగుసలు ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి ఉన్న ఖాళీలను భర్తీ చేసేలాని ప్రజలు కోరుతున్నారు.

# భవన నిర్మాణాల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశం

వీరఘట్టం, జూలై 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాధాన్యతా భవనాలనిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని చిట్టిపుడి వలసలో నిర్మాణంలో ఉన్న విలేజ్ హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రాన్ని వండువ గ్రామంలో నిర్మాణం పూర్తి గ్రామ సచివాలయాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మేలు కోరి గడప వద్దకే సేవలు అందించాలన్న దృక్పథంతో అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిర్మిస్తున్న భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని, జరిగిన మేరకు బిల్లులు చెల్లింపు జరుగుతుందని అన్నారు. సిమెంట్ కొరత లేదన్న పరిస్థితి రాకూడదని, అత్యవసర సమయంలో స్థానికంగా సిమెంట్ కొనుగోలు చేసి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన నిర్మాణ సామాగ్రిని ముందస్తుగా సిద్ధం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డి.కళ్యాణచక్రవర్తిని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు క్యూరింగ్ పనులపై శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి అయ్యే విధంగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కల్పనాకుమారి, తహశీల్దార్ వంగర సత్యన్నారాయణ, గ్రామ సచివాలయం కార్యదర్శులు నల్ల శివ, మణికంఠ, భవానీశంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా జగనన్న సురక్ష అమలు చేయాలి : డిఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్

వీరఘట్టం, జూలై 4, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని డిఆర్‌డిఏ పిడి పి.కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని దశమంతపురం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ప్రతి గ్రామంలో వారం రోజులు ముందుగానే వలంటీర్లు ఇంటింటికి తిరిగి అర్హత కలిగి, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తిస్తారన్నారు. అలాగే ఆదాయ, కుల, జనన, మరణ ధృవపత్రాలు కావలసిన వారిని గుర్తించి వారికి శిబిరాల్లో అందజేయడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ వంగర సత్యన్నారాయణ మాట్లాడుతూ 140 సర్వీస్ టోకెన్ జనరేట్ చేయడం జరిగిందని ఇందులో భాగంగా 84 కులధృవపత్రాలను, 50 ఆదాయ ధృవపత్రాలతో పాటు రైస్‌కార్డు, లేట్ డెత్ సర్టిఫికెట్లు, హౌస్ హోల్డ్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వావిలపల్లి ఉషారాణి, సర్పంచ్ ప్రతినిధి వావిలపల్లి వేణుగోపాల్‌నాయుడు, సచివాలయ కార్యదర్శి కర్రిసునీల్‌కుమార్, వీఆర్వో గుంట్రెడ్డి రాజేంద్రప్రసాద్ సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవం

రేగిడి, జూలై 4, ప్రభాతవార్త



స్థానిక రేగిడి ఆమదాలవలస శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవం కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మన్యం వీరుడు, పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని గుర్తు చేశారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధించగలమని నమ్మి, దాని కొరకే తన ప్రాణాల్నర్పించిన యోధుడు అలాగే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవకారుడు అని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి తాను చూపిన ధైర్య సాహసాలకు గాను అతనిని మన్యం వీరుడు అంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

# సైకోపోయి సైకిల్ వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు : మాజీ మంత్రి కోండ్రు

రాజాం, జూలై 4, ప్రభాతవార్త



రాజాం నియోజక వర్గంలో టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథ బస్సు యాత్ర ఈ నెల 7వ తేదీన ప్రారంబం కానుందని మాజీ మంత్రి, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ వెల్లడించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం కుంటుపడిందని, ప్రతి రంగంలోనూ విఫలం అయిందన, ఒక అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని చెప్పిన జగన్మోహనరెడ్డి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నియోజక వర్గంలో ఉన్న టిడిపి కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఎల్.కోట, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గురుపౌర్ణమి ఉత్సవాలను షిర్డి సాయి ఆలయాల్లో భక్తులు నిర్వహించారు. మండల కేంద్రం ఎల్.కోట తో పాటు గొలజాం,తలారి గ్రామాల్లో గల ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . భక్తులకు అన్నసమారాధన నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఎల్ కోట ఆలయంలో అక్కాజోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా గొలజాం గ్రామంలో శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సాయి బాబాక ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ఆరు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. అలాగే పలువురు గురువులను సత్కరించరు. సాయంత్రం సాయి నాధుని ఉత్సవ విగ్రహం ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, జూలై 4, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని పాఠశాలల్లో నాడు నేడు పనులు జరుగుతున్న కారణంగా విద్యార్థుల భద్రత పై దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులకు కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని పాఠశాలల్లో సెప్టిక్ ట్యాంకు, సంప్ ట్యాంకు, పునాదులు కోసం తవ్విన గోతులు,ఐరన్ రాడ్లు తదితర నిర్మాణ సామగ్రి , మెట్లు, పై అంతస్తు నిర్మాణం తదితర చోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అటువంటి చోట రక్షణ చర్యలు చేపట్టలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన నాడు నేడు పనులపై కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్షసమావేశం నిర్వహించారు. తరగతి గదుల మరమ్మతులు, కిచెన్ షెడ్‌లు, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతు పనులు ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అంశాలపూ మండలాలవారీగా సమీక్షించారు. నిధులు సిద్ధంగా ఉన్నప్పటికి పనులు వేగంగా జరగకపోవడం వల్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిధులకు కొరత లేవదని, జిల్లాలో పాఠశాలల వద్ద ఇప్పటికే సుమారు పది కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వాటిని త్వరగా ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ లింగేశ్వరరెడ్డి, డివిఇఓ ఆర్.సురేష్‌కుమార్, ఐసిడిఎస్ పిడి. శాంతకుమారి, సిడిపిఓలు,సూపర్‌వైజర్లు, ఎంఇఓలు, మండల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తా : ఆనంద్‌తో రామ్మోహన్‌నాయుడు



కంచిలి, జూలై 4, ప్రభాతవార్త

కంచిలి నుంచి రైల్వే గేటు మీదుగా గొల్లకంచిలి, బొగాబెణికి వెళ్లే రహదారిలో రైల్వేగేటు వద్ద అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపి రామ్మో హన్‌నాయుడు అన్నారు. మంగళవారం మకరాంపురం పంచాయతీ పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్దిల ఆనంద్, మద్దిల డొంబురు, మాదిన రామారావులు వినతిపత్రం అందజేశారు. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు రైల్వే గేటు వద్ద గంటల సమయం నిరీక్షించాల్సి వస్తుందని ఈ గేటు వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ గేటు మీదుగా గొల్లకంచిలి, పురుషోత్తపురం, రామచంద్రాపురం, బొగాబెణి, జెన్నాఘాయి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని గేటు వేయడం వలన పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కావని అత్యవసర సమయంలో వైద్య సేవల కోసం వెళ్లేందుకు అత్యవసర వాహనాలు కూడా ఉండిపోవల్సి వస్తుందని అన్నారు. దీనిపై ఎంపి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్‌బాబు స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి అండర్ బైపాస్‌కు కృషి చేస్తూ వంద శాతం వచ్చేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మకరాంపురం సర్పంచ్ ప్రతినిధి తమరాల శోభన్‌బాబు, మాదిన రామారావు, టి.వి.రమణ, తమరాల కృష్ణారావు, జగదీష్ పట్నాయక్, మద్దిల ఆనందరావు, మద్దిల భాస్కరరావు, పపున్, మర్రిపాటి పూర్ణ, రమేష్, పైల సూర్యనారాయణరెడ్డి, సనపల కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి స్టోర్‌ను ప్రారంభించిన టాటా స్టార్‌బక్స్

సరుబుజ్జిలి, జూలై 4, ప్రభాతవార్త

టాటా స్టార్‌బక్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఒక కొత్త స్టోర్ ప్రారంభించింది. దాని స్టోర్లను దేశవ్యాప్తంగా 45 నగరాలకు విస్తరించింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్‌బక్స్ మార్కెట్‌ల వృద్ధికి కంపెనీ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను హైలెట్ చేస్తూ, భారతదేశంలో 350 స్టోర్‌లతో స్థానిక కమ్యూనిటీలకు సేవలందిస్తున్న బ్రాండ్‌కు ఈ నూతన స్టోర్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఒక దశాబ్దానికి పైగా భారతదేశంలోని మా విలువైన కస్టమర్లకు సేవలందిస్తున్నందుకు అవపారమైన గర్వంతో, ఇప్పుడువైబ్రెంట్ కోస్టల్ సిటీ, విశాఖపట్నంలో మొదటి స్టార్‌బక్స్ స్టోర్‌ను ప్రారంభించడం తమకు చాలా ఆనందంగా ఉందని సుశాంత్ డాష్, సీఈఓ టాటా స్టార్‌బక్స్ ప్రైవేటు లిమిటెడ్ అన్నారు. టాటా స్టార్‌బక్స్ భారతదేశంలో దాని దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యానికి కట్టుబడి ఉంది. మేము ప్రణాళికబద్ధంగా విస్తరించడం కొనసాగిస్తున్నందున దేశ వ్యాప్తంగా కొత్త మార్కెట్‌లకు స్టార్‌బక్స్ ఆనందనాన్ని తీసుకువస్తున్నామని చెప్పారు.

# రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే జగనన్న సురక్ష : చైర్మన్ చిన్న శ్రీను

గుర్ల, జూలై 4, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రలో ప్రజా సంక్షేమార్థం జగనన్న సురక్ష అనే వినూత్నమైన కార్యక్రమాన్ని అమలు చేశారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ చిన శ్రీను పేర్కొన్నారు. మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో ఎస్.ఎస్.ఆర్.పేట, గూడెం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పాలనలో ప్రజల వినతలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించడం ఏ ఒక్కరూ మిగిలిపోకుండా చూడాలన్నదే కార్యక్మమం లక్ష్యమన్నారు. అరుహలైందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ది చేకూర్చే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా సచివాలయ వారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. 11 రకాల సర్టిఫికేట్లను అక్కడికక్కడే అందించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు అందని వారు వివిధ రకాలుగా సర్టిఫికేట్ల పొందని వారికి లబ్ది చేకూర్చ విధంగా ఈ సువర్ణ అవకాశాన్ని సిఎం జగన్ కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాని కార్యదర్శి కె.వి సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# రానున్నది టీడీపీ ప్రభుత్వమే

కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త



రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని టెక్కలి నియోజకవర్గం శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహానాడులో ప్రకటించిన టీడీపీ మినీ మేనిఫెస్టో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. కలిసిన వారిలో హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజా సత్యన్నారాయణ, కురుడు పంచాయతీ సీనియర్ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

**అల్లూరి పోరాటాలు స్ఫూర్తిదాయకం.........**

మన్యం వీరుడు, విప్లవధీరుడు అల్లూరి పోరాటాలు ఎంతో మందిని స్ఫూర్తిని కలిగించాయ ని కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్ తెలుగుదేశం కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి ధైర్య సాహసాలు గూరించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీడీపీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

**ప్లేట్లు వితరణ..........**

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు మండలం హరిశ్చంద్రపురం పంచాయతీకి చెందిన హనుమంతు అప్పలరాజు, హనుమంతు శేషగిరిరావు వంద భోజనం ప్లేట్లును అందించారు. అలాగే టెక్కలి మేజర్ పంచాయతీకి చెందిన మామిడి రాము వంద భోజనం ప్లేట్లు వితరణ గావించారు.

# ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష

కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త



గ్రామసచివాలయాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతున్నప్పటికి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరింత లబ్ధి చేకూరాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపిపి రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. మంగళవారం మండలం చిట్టివలస పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సచివాలయాలకు వచ్చి తమ సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్కరోజా రామకృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఎంఇఓ ఎల్.వి.ప్రతాప్, విఆర్వో కూర్మారావు, తదితరులు ఉన్నారు.

# 187 పశువులకు వ్యాధి నివారణ టీకాలు

కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త



మండలం కురుడు రైతు భరోసా కేంద్రం పరిధిలోని పాకివలస, పొన్నానపేట, వీరరాఘవపురం తదితర గ్రామాల్లో 187 పశువులకు గొంతువాపు మరియు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేసినట్లు కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనంతరావు, నారాయణరావు, రైతులుపాల్గొన్న వారిలో ఉన్నారు.

# అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు

కవిటి, జూలై 4, ప్రభాతవార్త



అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డిదని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలం జగతి గ్రామంలో జగనన్న సురక్ష పథకాల పంపిణీపై ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్తు రామారావు మాట్లాడుతూ అర్హతే కొలమానంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అలానే విద్య, వైద్యం ముఖ్యమంత్రి జగనన్నకు రెండు కళ్లు అని అందుకే నిత్యం శ్రమిస్తున్నారని ఘంటాపథంగా చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అందని ధృవపత్రాలను జగనన్న సురక్ష పథకం ద్వారా ఇంటిముంగిటకే ధృవపత్రాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్ స్థానికసర్పంచ్ పూడి వరప్రసాద్, మండల రిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజీ, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహు, ఎంపిడిఓ సూర్యనారాయణ, డిటీ రామచంద్రరావు, పలువురు వైసీపీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్

కవిటి, జూలై 4, ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి అండగా అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ నిలిచింది. మంగళవారం నాడు మండలం వరక గ్రామానికి చెందిన మజ్జి శ్యాంతో పాటు భార్య సుమారు మూడేళ్ల కాలంగా కిడ్నీ వ్యాధితో బాధలు అనుభవిస్తున్నారు. నేటివరకు ప్రభుత్వ సహాయం అందలేదు. దీంతో మంగళవారం నాడు అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ 3వేలు, తెలుకల శ్రీధర్ 2వేలు, టెంక మనోజ్ వెయ్యి రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మజ్జి సిద్ధు, లలిత బిసాయి, సునీత రౌళో, మజ్జి ప్రవీణ్, గోపిలు పాల్గొన్నారు.

# గిరిపుత్రుల జీవితాల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరికి జోహార్లు

కొత్తూరు, జూలై 4, ప్రభాతవార్త



గిరిపుత్రుల జీవితాల బాగు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అల్లూరి ఆశయాలను సాధిద్దామని వాటి కోసం పోరాడుదామని ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ చైతన్యవేదిక జిల్లా, మండల నాయకులు నిమ్మక అప్పన్న, సవర సురేష్‌లు అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని నూతన పంచాయతీ కారిగూడ పరిధి గ్రామం దిగువ దొండ మానుగూడ గిరిజనగ్రామంలో అల్లూరి సీతారామరాజు 126 జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి, తన ప్రాణాలు సైతం అడ్డు పెట్టి జీవితాంతం దేశ ప్రజల కోసం పోరాడారని నిజాయితీతో నిబద్ధతతో నిత్యం ప్రజలతో మెలిగేవాడని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు బాటలో గిరిజన యువకులు నడవాలని ఆదివాసీ గిరిజన నాయకులు పిలుపునిస్తూ ఆయనకు ఘన నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గిరిజనులు సవర మోహనరావు, సవర ఆది, సవర రవికుమార్, సవర దుర్గారావు, సవర జగ్గారావు, సవర నూకరాజు, సవర కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో 11 రకాల ఉచిత సేవలు

జలుమూరు, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని కరవంజ,పెద్దదూగాం సచివాలయపరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం అందుబాటులోకి తీసుకు వచ్చారని పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురోతో 11 రకాలు సేవలను ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. కరవంజి సచివాలయంలో 47, పెద్దదూగాం సచివాలయంలో 166కి 165 సర్టిఫికేట్లును ఎమ్మార్వో బి.సత్యం, ఎంపిడిఓ ఎల్.వి.అప్పారావు ప్రజలకు పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి వానగోపి, ధర్మాన జగన్, సర్పంచ్ తర్ర మాధవి, భాస్కరరావు, బుక్కా లక్ష్మణరావు, కరవంజి సర్పంచ్ నేతాజీ, తదితరులు పాల్గొన్నారు.

5-7 Pg 9 cheli :Layout 1 7/5/23 12:03 AM Page 1



# ఆ బరువు వల్లేనట !



కాలంలో పాటు మన బాధ్యతలు జాబితా పెరిగిపోయింది. ఇంటా, బయటా, ఒత్తిడితో కూడుకున్న పనులెన్నో చేయాల్సి వస్తోంది. అలాంటి వాటిల్లో నిలబడి పనిచేయడం కూడా ఒకటి. దీంతో వచ్చే సమస్యల్ని అధిగమించాలంటే...

**ఎక్కువ సేపు నిలబడితే...** ఒకప్పుడు ఏవైనా వండాలంటే. పొయ్యి దగ్గర కూర్చుని చేసేవారు. కానీ, ఇప్పుడేమో అన్నీ మాడ్యులర్ కిచెన్‌లు.. వీటితో సౌకర్యం మాటెలా ఉన్నా ఎత్తుమీదున్న పొయ్యి దగ్గర రోజూ కనీసం రెండు మూడు గంటలైనా నిలబడాలి. విధులకు వెళ్లేటప్పుడు బస్సులూ, రైళ్లలోనూ, పని ప్రదేశాల్లోనూ కూడా ఇదే పరిస్థితి. ఇలా గంటల తరబడి నిలబడటం వల్ల దీర్ఘకాలంలో అనేక అనారోగ్యాల ముప్పు ఉందంటున్నాయి అనేక అధ్యయనాలు. ముఖ్యంగా స్త్రీలలో మూత్ర సంబంధిత సమస్యలు, వెరికోస్‌వెయిన్స్, కాళ్లు ఉబ్బడం, పాదాలూ, వెన్ను, నడుం నొప్పులు కనిపిస్తాయట. అందుకే అరగంట పాటు నిలబడి పనిచేయాల్సి వస్తే ఒకే భంగిమలో ఉండొద్దు. అటూ ఇటూ నడవండి.

**కూర్చుంటే హాయిగా ఉన్నా..** మెత్తని కుర్చీల్లో కూర్చోవడం, పరుపుల మీద పడుకోవడం సౌకర్యంగా ఉంటుంది. కానీ, దీన్నే అలవాటుగా మార్చుకుంటే శరీరాకృతి మారడమే కాదు.. నడుం, వెన్ను నొప్పులు వేధించొచ్చు. అందుకే ఎక్కువ కూర్చున్నా, నలుచున్నా శరీరం నిటారుగా ఉండేలా చూసుకోవాలి. విధుల్లో ఎక్కువసేపు కూర్చోవాల్సి వస్తే.. విరామంలో కాళ్లూ, చేతులూ కదిపేలా చిన్న చిన్న వ్యాయామాలు చేయడం ప్రతి అరగంటకోసారి సీటు నుంచి లేచి నడవాలి.

**వెంట తీసుకెళ్తున్నారా ...** గడప దాటి బయట అడుగు పెట్టాలంటే వెంట హ్యాండ్ బ్యాగు ఉండాలనుకునే అమ్మాయిల కాలం ఇది. కానీ, ఆ బ్యాగు బరువు ఎప్పుడైనా గమనించారా? మొబైల్, ట్యాబ్, ఛార్జర్, సన్ గ్లాసెస్, మేకప్ సామగ్రి, వాటర్ బాటిలో.. ఇలా కనిపించినవన్నీ ఇందులో పెట్టేయడం మనలో చాలామందికి అలవాటు. ఈ బరువంతా కనీసం ఒకటి రెండు కేజీలైనా ఉంటుంది. పైగా దీన్ని ఒకే భుజంపైనా మోస్తుంటారు. ఈ ఒత్తిడి, బరువు వల్ల మెడ, వెన్ను, తల నొప్పులు తప్పక పోవచ్చు. దీర్ఘకాలంలో ఇది శరీరాకృతిని దెబ్బతీస్తుంది. భుజం నొప్పి, చెయ్యి లాగడంతోపాటు నరాలు, రక్తనాళాలు, పక్కటెముక ఒత్తిడికి గురవుతాయట. అందుకే అవసరానికి మించినవేవీ అందులో ఉంచొద్దు. వీలైనంత తేలిగ్గా వాటిని తీసుకెళ్లడం, బ్యాక్‌ప్యాక్‌లపై ఆధారపడటం మంచిది. ❑

# అంతర్జాతీయ స్థాయిలో యానిమేటర్‌గా..



**ముంబయిలోని గ్రాఫిక్ స్టుడియోల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఒక్కరూ అవకాశం ఇవ్వలేదు. ఇది మగవాళ్ల రంగమన్నారు. నీ వయసు సరిపోదన్నారు! ఇరవైఏళ్ల క్రితం మాట ఇది. కట్ చేస్తే.. ఆమె చేసిన సినిమాలు ఆస్కార్‌కూ నామినేట్ అయ్యాయి. ఇప్పుడామె అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యానిమేటర్. చారువీ అగర్వాల్.. ఆమె విజయ కథనం తెలుసుకుందాం.**

గ్రాఫిక్ పనితనం లేకుండా ఒక భారీ బడ్జెట్ సినిమాని ఊహించగలమా? అద్భుతమైన ప్రపంచాన్ని మన కళ్లముందు ఆవిష్కరించే ఈ కళకు మూలం సృజనాత్మకత. చారువికి ఈ నైపుణ్యం చిన్నతనంలోనే అబ్బింది. తండ్రి సివిల్ ఏవియేషన్ ఉద్యోగి. ఆయన ప్రోత్సాహంతోనే చిత్రకళపై పట్టుసాధించింది. చిన్నప్పుడు గోడలమీద పిచ్చి గీతలుగీస్తూ ఉంటే నాన్న ముచ్చటపడేవారు. అవి కూడా కళాఖండాలే అన్నట్టు పొగిడేవారు. అమ్మా నాన్నలిద్దరూ కలిసి బొమ్మలు వేసేవారు. దాంతో నాక్కూడా ఆ కళపై ఇష్టం పొగిడేవారు. నాన్న ఉద్యోగరీత్యా చండీగఢ్, కశ్మీర్, గువాహటి వంటి ప్రాంతాలు తిరిగినప్పుడు అక్కడ సంస్కృతి. కళలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. నాన్నకి నేను ఆర్కిటెక్ట్ అవ్వాలని కోరిక. అయినా నేను ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ డిగ్రీలో చేస్తానంటే కాదనలేదు. తర్వాత కంప్యూటర్ యానిమేషన్‌లో మాస్టర్స్‌కి కెనడా వెళ్లా. షెరిడన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ నిరాశే. ఇది మగవాళ్ల రంగం కావడం. నాది చిన్న వయసు కావడంతో అవకాశాలు ఇవ్వలేదు. చివరికి అవకాశం దక్కినా రాత్రుళ్లు పని చేయాల్సివచ్చేది. సమావేశాల్లో అయితే అంతమంది మగవాళ్లలో నన్ను వింతగా చూసేవారు. ఇబ్బందిగా ఉండేది' అనే చారువీ ప్రస్తుతం అంతర్జాతీయ యానిమేటర్‌గా తన ప్రత్యేకత చాటుకుంటున్నారు.

**సొంత స్టుడియోతో.....** చిత్రకళలో వివిధ మాధ్యమాలని లోతుగా అర్థం చేసుకున్న అనుభవంతో సొంతంగా యానిమేషన్ స్టుడియోనే పెట్టారు. చారువీ. 'సమస్యను చూసి భయపడకుండా.. వాటిని స్వీకరించడం నేర్చుకున్నా విమర్శలు పట్టించుకోవడం మానేశా. ఎవరో ఇచ్చే అవకాశాల కోసం ఎదురుచూడకుండా 2009లో గుడ్‌గావ్‌లో యానిమేషన్ అండ్ డిజైన్ స్టూడియో 'చారువీ డిజైన్ ల్యాబ్స్' ప్రారంభించా. మొదట చిన్నచిన్న ప్రాజెక్టులే వచ్చాయి. రెండు మూడేళ్లకి మా వర్క్ నచ్చడంతో పెద్ద ప్రాజెక్టులు వచ్చాయి. మా ప్రాజెక్టుల్లో హనుమాన్ చాలీసా ప్రతిష్టాత్మకమైంది. ఏడు భాషల్లో యానిమేటెడ్ సిరీస్‌ను రూపొందించాం. చాలీసాకి దృశ్యరూపం ఇవ్వడం అంత తేలికకాదు. ఇంతవరకూ ఎవరూ చేయలేదు కూడా. దాన్నే సవాల్‌గా తీసుకుని చేశా. ఈ సిరీస్ ఆస్కార్‌కు నామినేట్ అయింది. ఎడిన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లోనూ ప్రదర్శించారు. అత్యధికంగా 23 లక్షలమంది వీక్షించిన తొలి సిరీస్‌గానూ పేరుతెచ్చుకుంది. ఈ విజయానికి గుర్తుగా ఢిల్లీసిటీ వాక్‌లో హనుమాన్ ఎగ్జిబిషన్ పెట్టా. 26,500ల లోహపు గంటలు అమర్చి 25 అడుగుల ఎత్తు హనుమాన్ శిల్పాన్ని చేశా. మరో మంచి ప్రాజెక్ట్ గౌతమబుద్ధుని జీవితంపై 230 నిమిషాల యానిమేటెడ్ సినిమా. 3డి, మోషన్ గ్రాఫిక్స్, రియల్ ఫొటోగ్రఫీ, డ్రోన్ షాట్స్ వంటివెన్నో ఇందులో కనిపిస్తాయి. అలా అంతర్జాతీయ స్థాయి సినిమాలకూ డిజటల్ ఆర్ట్‌వర్క్స్, 3డి, 2డి యానిమేషన్ వంటి సదుపాయాలు అందిస్తున్నా. టివి కమర్షియల్స్, గేమ్ డిజైన్స్‌నీ రూపొందిస్తున్నా అనే చారువీ ప్రతిభకి మెచ్చి న్యూయార్క్‌లో 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా ఎట్ 60' ఫెస్టివల్‌లో ప్రపంచం గర్వించదగ్గ యానిమేటర్‌గా గుర్తించి సత్కరించారు. అద్భుతమైన చిత్రకళతో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో రెండుసార్లు చోటు దక్కించుకున్నారు. ఎవరేమన్నా ఆగిపోవద్దు. మీరు చేయాలనుకున్నది చేయండి. చేస్తూనే ఉండండి గుర్తింపు అదే వస్తుంది అంటారు చారువీ. ❑





# పోషకాల పప్పులు !

**ఎన్ని రుచులున్నా పప్పుతో చేసిన వంటకాల ప్రత్యేకతే వేరు. అయినా సరే? పప్పేనా అంటూ చిన్నచూపు చూస్తుంటాం. కానీ వీటిల్లోని పోషకాల గురించి తెలిస్తే మాత్రం ఔరా అనక మానం అవేంటో తెలుసుకుందాం..**

**కంది పప్పు..** ముద్దపప్పు, మామిడికాయపప్పు, సాంబారు.. ఇలా ఏ రకం వంటకానికైనా చక్కటి రుచి తెస్తుంది కందిపప్పు. దీన్నికాస్త దోరగా వేయించి వండితే సరి. ఈ పప్పులో దొరికే ఫోలిక్ యాసిడ్ మహిళలకు అవసరమైన కీలక విటమిన్, ముఖ్యంగా గర్భిణుల్లో పిండం ఎదుగుదలకు, ఆరోగ్యానికీ ఇది ఎంతో అవసరం. ఈ పప్పుని రోజూ



తినడం వల్ల మేలు చేసే ప్రొటీన్లూ, కొవ్వులూ, కార్బొ హైడ్రేట్‌లూ శరీరానికి అందుతాయి. తక్షణ శక్తినీ అందిస్తాయి. కొన్ని రకాల గుండె వ్యాధులనూ, క్యాన్సర్లతో పాటు టైప్-2 డయాబెటిస్‌నూ అదుపులో ఉంచే శక్తి దీనికి ఉందంటున్నాయి అధ్యయనాలు.

**పెసరపప్పు:** స్వీటే చేయాలన్నా, దోశ వేసుకోవాలన్నా.. చారే పెట్టుకోవాలన్నా పెసరపప్పుని మించింది లేదు. ఇందులో అధిక మోతాదులో ఫైబర్, తక్కువ మొత్తంలో కెలోరీలు లభిస్తాయి. అలానే దీనిలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలూ తగినన్ని లభిస్తాయి. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి.

**సెనగపప్పు:** తాలింపుల్లో పచ్చళ్లల్లోనూ ఎక్కువగా వాడే ఈ పప్పు శాకాహారులకు చక్కని ప్రొటీన్ ఆధారం. అలానే కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఇది మధుమేహాన్నీ అదుపులో ఉంచుతుంది. ❑

**చెలి చిట్కా**

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాలంటే వంటసోడాలో నీళ్ల కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# ఆ మాత్రలతో కుంగుబాటు !

**గర్భనిరోధక మాత్రలు** వాడే మహిళల్లో కొందరికి మూడ్ స్వింగ్స్ కనిపించడం సహజం. దాంతో చాలామంది వాటిని తీసుకోవడం ఆపేస్తారు. అయితే అదేం పట్టించుకోకుండా వాటిని వాడుతూ పోతే అది కుంగుబాటుకు కారణమవతుందనీ ముఖ్యంగా చిన్నవయసు మహిళల్లో ఈ లక్షణాలు మరీ ఎక్కువనీ స్వీడన్‌లోని ఉపాసల యూనివర్సిటీ నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈస్ట్రోజన్ ప్రొజెస్టరాన్‌లతో తయారయ్యే ఈ ట్యాబ్లెట్లు అండాశయం నుంచి అండం విడుదలను అడ్డుకోవడంతోబాటు శుక్రకణాలు గుడ్డుని చేరుకోకుండానూ ఆపుతాయి. అందుకే ఇవి నూటికి తొంభై తొమ్మిది శాతం గర్భం దాల్చకుండా చేస్తాయి. అంతేకాదు, నెలసరిలో అధిక రక్తస్రావం, పాలీసిస్టిక్ ఓవరీస్, ఎండోమెట్రియాసిస్.. వంటి సమస్యల్నీ ఈ పిల్స్ నివారిస్తాయి. అయితే తాజాగా చేసిన అధ్యయనంలో యుక్తవయసులో ఉన్న మహిళల్లో ఈ ట్యాబ్లెట్ల వల్ల డిప్రెషన్ పెరుగుతున్నట్లు గుర్తించారు. కాబట్టి వీటిని వాడేవాళ్లు తమ మూడ్ స్వింగ్స్‌ని ఓ కంట కనిపెట్టుకుంటూ డిప్రెషన్ ఛాయలు కనిపిస్తే వెంటనే వాడటం ఆపేయడమే ఉత్తమమని సూచిస్తున్నారు. ❑



# జుట్టుకు, చర్మానికీ, మంత్రం !

జుట్టుకు, సౌందర్య పరిరక్షణలో భాగంగా శిరోజాలకు, చర్మ సంరక్షణకు వేర్వేరు ఉత్పత్తులను వాడుతుంటాం. మార్కెట్లో సైతం వాటికి సంబంధించిన సౌందర్య ఉత్పత్తులు విడిగానే లభ్యమవుతాయి. అయితే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను మాత్రం అటు చర్మ సౌందర్యాన్ని, ఇటు కురుల ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు ఉపయోగించవచ్చు. మరి అవేంటో తెలుసుకుందాం ...

**కొబ్బరి నూనె....** సాధారణంగా కొబ్బరి నూనెను మనం శిరోజాల సంరక్షణకి ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటాం. అది జుట్టుకి పోషణనిచ్చి దృఢంగా అయ్యేలా చేస్తుంది. అయితే దీన్ని మనం చర్మ సంరక్షణ కోసం కూడా ఉపయోగించవచ్చు. దీనిలో యాంటీవైరల్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలుంటాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి మేనికి మెరుపునిస్తాయి.





**అవకాడో....** ఆరోగ్యాన్నిచ్చే అవకాడో అందాన్ని సైతం పెంపొందిస్తుంది. ఇది చర్మంలోని ఫ్రీరాడికల్స్‌ని బయటకు పంపిస్తుంది. దీనిలో ఉన్న మాయిశ్చరైజింగ్ గుణాలు జుట్టుకి, చర్మానికి పోషణనంది స్తాయి. రోజూ సగం అవకాడో ముక్కను ఆహారంగా తీసుకోవడం ద్వారా చర్మం, కురులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

**గ్రీన్ టీ ....** గ్రీన్ టీలో సౌందర్యాన్ని పరిరక్షించే ఎన్నో అద్భుతమైన గుణాలున్నాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఫ్రీరాడికల్స్ కారణంగా చర్మం, వెంట్రుకలు పాడవకుండా ఇవి కాపాడతాయి. అలాగే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. వయసు ప్రభావం కారణంగా.. చర్మంపై ముడతలు రాకుండా, సాగిపోకుండా చేస్తాయి. కురుల విషయానికి వస్తే జుట్టు రాలిపోవడానికి కారణమైన డై హైడ్రో టెస్టోస్టిరాన్ ప్రభావాన్ని గ్రీన్ టీ తగ్గిస్తుంది. ఫలితంగా వెంట్రుకలు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది.

**ఆలివ్‌నూనె...** ఆలివ్‌నూనె చక్కటి ఆరోగ్యాన్నివ్వడమే కాదు. సౌందర్యాన్ని సైతం పెంపొందిస్తుంది. ఇది జుట్టుకి పోషణనిచ్చి మృదువుగా, పట్టులా మారేలా చేస్తుంది. దీనిలో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు చార్మన్ని అతినీల లోహిత కిరణాలు నుంచి రక్షిస్తాయి, అలాగే వృద్ధాప్య ఛాయలు మీద పడకుండా చేస్తాయి.

**తెనె...** సౌందర్యాన్నందించే సహజ సిద్ధమైన పదార్థాల్లో తేనె కూడా ఒకటి. దీనిలో గ్లూకోజ్ ఫ్రక్టోజ్, ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు, ఆవశ్యక విటమిన్లు, ఖనిజ లవణాలున్నాయి. ఇవి ఆరోగ్యాన్నేకాదు. అందాన్ని కూడా పరిరక్షిస్తాయి. ఇది కురులకు కండిషనర్‌లా పని చేస్తుంది. చర్మం పిహెచ్ విలువను సమతుల్యం చేసి ముడతలు రాకుండా కాపాడుతుంది. అయితే దీనికోసం సహజసిద్ధమైన తేనెను ఉపయోగించడం మంచిది. ❑



# కోడిగుడ్డుకు కలిపి..

- మనం ఇంట్లో సాధారణంగా ఆమ్లెట్ వేస్తుంటాం. ఒక్కోసారి రెండు మూడు గుడ్లు కలిపి వేసినా అట్టు చిన్నదిగా వస్తుంది. దానిలో మైదాపిండి కలిపి వేస్తే పొంగుతుంది. అంతే కాకుండా చాలా సేపు అలాగే ఉంటుంది కూడా.
- కొంత మంది గుడ్డు అట్టు వేసేముందు ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలతో పాటు ఉప్పుకరుగుతుందని నీటినీ కలుపుతుంటారు. బదులుగా కాసిని పాలను జోడించండి ఆమ్లెట్ పొంగుతుంది.



- కోడిగుడ్లు సొనలో కొద్ది కుంకుమ పువ్వు కలపండి చూడటానికే కాదు రుచి కూడా అద్భుతంగా ఉంటుంది.
- నీటిలో కొద్దిగా ఉప్పు వేసి కోడిగుడ్లను ఉడికించండి. ఆపై వెంటనే చల్లనీటిలో వేస్తే పై పెంకు సులువగా వచ్చేస్తుంది.
- త్వరగా పాడవొద్దని గుడ్లని ఫ్రిజ్‌లో పెడుతుంటారా? కొన్నిసార్లు సరిగా ఉడకకపోవడం చూస్తుంటాం కదా! అతి చల్లదనమే కారణం. వండే రెండు గంటల ముందు బయటకు తీయండి. చక్కగా ఉడుకుతాయి. ❑

# పన్నీర్ హాల్వా

**కావలసినవి :** ఫనీర్‌తురుము-500 గ్రాములు బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష-30 గ్రాము చొప్పున నెయ్యి - పావు కప్పు, పాలు-200 మిల్లీలీటర్లు, కోవా-200 గ్రాములు కుంకుమపువ్వు-1/4 టీస్పూన్, బెల్లంకోరు-100 గ్రాములు, ఏలకుల పొడి61/4 టీస్పూన్, పిస్తా- గార్నిషింగ్ కోసం

**తయారీ :** ముందుగా బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్షలను 1 టేబుల్ స్పూన్ నేతిలో దోరగా వేయించి పెట్టుకోవాలి.

- అనంతరం సగం నెయ్యి వేసి.. పనీర్ తురుమని దోరగా వేయించాలి. అందులో పాలు పోసి.. గరిటెతో తిప్పుతూ ఉడికించాలి.



- పాలు దగ్గర పడగానే. కోవా, పువ్వు వేసుకుని గురిటెతో బాగా తిప్పాలి.
- అనంతరం బెల్లం కోరు, ఏలకుల పొడి వేసి.. తిప్పుతూ ఉండాలి.
- దగ్గర పడే సమయానికి మిగిలిన నెయ్యి కూడా వేసి కాసేపు గరిటెతో అటు ఇటు తిప్పి చివరిగా నేతిలో వేగిన బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్షలను వేసి కలపాలి.
- సర్వ్ చేసుకునేముందు పిస్తా ముక్కలు వేసిసర్వ్ చేసుంటే భలే రుచిగా ఉంటుంది. పన్నీర్ హాల్వా. ❑

# సేవతో తరించాలి

ఆధ్యాత్మికం



**కోటి జన్మల పుణ్యఫలం** ఉంటేనే మానవ జన్మ ప్రాప్తిస్తుందని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు సమాజం మీద ఆధారపడి జీవిస్తున్నాం. దీన్నే సంఘ రుణమంటారు అది తీర్చుకోవలసిన బాధ్యత ఉంది. అందుకుగానూ సేవాగుణం, సత్ప్రవర్తన అవసరం. 'విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత'- అన్నట్టు భక్తితో చేసిన సేవ కొంచెమైనా కొదువ కాదు. మనం తీర్చుకోవాల్సిన రుణాల్లో ముఖ్యమైంది తల్లి దండ్రుల రుణం. వారికి వృద్ధాప్యంలో అన్నవస్త్రాలు ఇచ్చినంతలో సరిపోదు. మనోవాక్కాయకర్మలతో తల్లిదండ్రులపట్ల భక్తి ప్రపత్తులు చూపించాలి. మాంసం అమ్మి బతికే ధర్మవ్యాధుడు, తన వృద్ధికి కారణమైన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో చేసిన సేవ కౌశిక మహర్షికి కనువిప్పు కలిగించింది. సమాజంలో అనాథలు, అభాగ్యులు, రోగులు వంటి విధివంచితుల సేవ మన కర్తవ్యమని తుకారాంజీ జీవిత చరిత్ర బోధపరుస్తుంది. అందరూ అసహ్యించుకున్న కుష్ఠురోగికి దయతో సేవ చేసిన గాంధీ మహాత్ముడు మనకు ఆదర్శప్రాయం. ఇదంతా భక్తితో చేయాల్సిన సేవ దైవంగా భావించి తరించాలి. అందుకే మానవ సేవే మాధవసేవ అంటారు. పురాణేతిహాసాలు కూడా అదే నిజమని నిరూపిస్తున్నాయి. ❑

# ఎలాంటి పుస్తకాలిస్తున్నారు..

**చిన్నారుల్లో సృజనాత్మకత పెరగాలన్నా,** మెదడుకు చురుకుగా పలురకాల అంశాలపై ఆలోచించగలిగే శక్తిని పెంచాలన్నా పుస్తకపఠనం తప్పనిసరి. ఈ అభిరుచిని పెంపొందించడంలో తల్లిదండ్రులు బాధ్యతవహించాలి. అలాగే బాల్యం నుంచి పిల్లలకు వయసుకు తగ్గట్లు పుస్తకాలను ఎంపిక చేసి అందిస్తే వారిలో పఠనంపై మరింత ఆసక్తి పెరుగుతుంది. పిల్లలకు మూడేళ్లు నిండేసరికి రంగురంగుల బొమ్మలతో కథలను చెప్పే పుస్తకాలెక్కువగా ఆకర్షిస్తాయి. వాటిని అందించడమే కాకుండా దగ్గరుండి ఆ బొమ్మల గురించి వివరంగా తేలికగా అర్థమయ్యేలా పెద్దవాళ్లు విడమర్చి చెప్పాలి. జంతువులతో చెప్పే కథలేఎక్కువగా వారికి ఆసక్తిని కలిగిస్తాయి. అలాకాకుండా పుస్తకాలు చేతికిచ్చి వాళ్లే చూస్తారులే అని వదిలేస్తే అర్థంకాక పక్కన పడేస్తారు. కథలు చెప్పడం కోసం వారికి కొంత సమయాన్ని కేటాయించాలి. పిల్లలు దానికోసం ఎదురు చూసేలా ఉండాలి. నాలుగో ఏట తర్వాత పిల్లల మెదడులో అద్భుతమైన కల్పన కలిగేలా పౌరాణిక కథలను ఎంపిక చేయాలి. ఆయా పాత్రల్లో చిన్నారులు లీనమయ్యేలా తల్లి దండ్రులు చదివి వినిపించాలి. ఈ వయసులో సునాయాసంగా అర్థమయ్యేవాటిపైనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు.

**అభిరుచికి తగ్గట్లు..** చిన్న వయసులోనే వారికి ఎటువంటి వాటిపై ఆసక్తి ఉందో గుర్తించొచ్చు. దాన్నిబట్టి కూడా పుస్తకాల ఎంపిక ఉండాలి. కొందరు పిల్లలు అడవులు, జంతువులంటే ఇష్టపడితే కొందరు పదేళ్లు నిండకుండానే అంతరిక్షం, రాకెట్లు అంటూ కబుర్లు చెబుతుంటారు. మరికొందరు వాహనాలంటే అమితంగా ఆసక్తి చూపిస్తుంటారు. కొందరు పిల్లలు చిన్నప్పటి నుంచి ప్రపంచంలో జరిగేవన్నీ తెలుసుకోవానుకుంటారు. వీరి అభిరుచిని బట్టి దానికి సంబంధించిన పుస్తకాలను పరిచయం చేయాలి. వాటి గురించి మరింత సునాయాసంగా అవగాహన కలిగించడానికి ప్రయత్నించాలి. దాంతో వారి అభిరుచితోపాటు కెరియర్‌ను ఎంచుకోవడంలోనూ ముందుంటారు.



**దయ...** పిల్లలందరికీ స్కూల్ స్థాయి కొచ్చేసారికి సామాజిక సేవలందించేవారి స్ఫూర్తి కథనాలు. ప్రముఖుల జీవిత చరిత్రలను చదివేలా చేయాలి. ఆసక్తి కనబరచక పోయినా లేదా సమయం లేకపోయినా తల్లిదండ్రులు కనీసం కాసేపైనా వాటిని చదివి పిల్లలకు వినిపించడం మంచిది. అప్పుడే వారిలో ఎదుటివారిని ప్రేమించడం, పేదలపై దయ చూపడం, దానం వంటివన్నీ నేర్చుకుంటారు. జీవితానికో లక్ష్యం ఉండాలనే విషయాన్ని తెలుసుకుందాం. అలాగే అమ్మాయిలకు యుక్తవయసుకు వచ్చేముందు నెలసరి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కలిగించే పుస్తకాలను అందించాలి. ❑

## రోటరీ జిల్లా రీజనల్ చైర్మన్‌గా కృష్ణమూర్తి రెడ్డి



ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త

రోటరీ జిల్లా రీజనల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు. రోటరీ గవర్నర్‌గా ఆర్.వి.సుబ్బారావు, మాజీ గవర్నర్ భాస్కరరావు చేతులు మీదుగాబాధ్యతలు స్వీకరించారు. ఆయన కార్యవర్గంలో కృష్ణమూర్తిరెడ్డిని శాంతి విభాగంలో నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు ఎల్.సత్యన్నారాయణ, ఎంవి.ప్రసాద్, పట్టాభిరామయ్య, జి.వి.రామారావు, తదితరులు పాల్గొన్నారు. తనకు పదవిలో నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు ఇచ్చిన బాధ్యతను సమాజ సేవకు వినియోగిస్తానని చెప్పారు.

## ఆకట్టుకున్న చిన్నారి రాహిత్య గాత్రం

ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త



జగన్నాధపురం సత్యసాయిబాబా మందిరంలో నిర్వహించిన గాత్రకచేరిలో చిన్నారి రాహిత్య గాత్రం అందరినీ ఆకట్టుకుంది. ఆలిండియా కళారంగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ సహకారంతో తిప్పన ధనుంజయరెడ్డి మృదంగం, చలపరాయి చాణక్య వాయిద్యం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ సాహు, భైరాగినాయుడు, వినోద్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు దనవతి, సారధిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా 11 రకాల ధృవపత్రాలు



ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త

జగనన్న సురక్ష శిబిరాల ద్వారా నెల రోజుల పాటు ఉచితంగా 11 రకాల ధృవపత్రాలు పొందవచ్చని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పురుషోత్తపురంలో నిర్వహించిన శిబిరంలో పాల్గొన్నారు. అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరాలని చెప్పారు. ధరఖాస్తుదారులకు టోకెన్ నెంబరు ఇచ్చి ఇంటివద్దకే ధృవపత్రాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, సాలిన ఢిల్లీరావు, తహశీల్దార్ గురు ప్రసాద్, కమిషనర్ రమేష్, బలివాడ ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లీ, సుగ్గు ప్రేమ్‌కుమార్, సయ్యద్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకున్న ధాతృత్వం

ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త



ఒరిస్సా జగపూర్ గ్రామానికి చెందిన దున్న లోహిత్ అనే అబ్బాయి తలసేమియా వ్యాధితో బాధపడుతు న్నాడు. తండ్రి ధర్మారావు పితాతాళి క్రితిక ఇన్‌స్టిట్యూట్ నుంచి టర్కీలో జీమాంట్ కంపెనీలో ఉపాధి కోసం వెల్లారు. కుమారుని అనారోగ్య పరిస్థితి మేనేజ్‌మెంట్‌కు తెలియజేయడంతో కంపెనీలో పనిచేస్తున్న తోటి కార్మికులు విరాళాలు పోగు చేసి 14.32లక్షల రూపాయలు కుటుంబానికి ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ సాడి షన్ముఖరావు చేతుల మీదుగా అందజేశారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి



ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త

న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ఐఎఎల్ కార్యవర్గ సభ్యులు నాగరాజుపాత్రో డిమాండ్ చేశారు. ఈ మేరకు కోర్టు బయట బార్ అసోసియేషన్ సభ్యులు నినాదాలు చేశారు. డెత్ బెనిఫిట్, మ్యాచింగ్ గ్రాంట్ 30కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం ఎప్పటికప్పుడు చెల్లించాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలని పరిహారాన్ని 10లక్షల రూపాయలకు పెంచాలని, కోర్టు ఆవరణలో మౌళిక వసతులుకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ప్రసాద్, రంగారావు, బైరాగి, ఎస్ఎల్.నారాయణ, కామేష్, రమణయ్య, జగ్గారావు, వరలక్ష్మి, గిన్ని సీతయ్య, దక్కత కృష్ణమూర్తి, గోవిందు, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపటియాలో భవిష్యత్తుకు భరోసా

మందస, జూలై 4, ప్రభాతవార్త



మండలంలో బెల్లుపటియా గ్రామపంచాయతీ బెల్లుపటియా గ్రామంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆధ్వర్యంలో భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబునాయుడు లాంటి సమర్ధుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని, పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, సిర్ల కృష్ణ, ముడిమించి నవీన్‌కుమార్, తలగాన రాజశేఖర్, పులారి వీరాస్వామి, దువ్వు జగన్నాయకులు, కర్రి అర్జున్, మద్దిల నవీన్‌కుమార్, తమిరి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలసలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ఆముదాలవలస, జూలై 4, ప్రభాతవార్త



చిట్టివలస గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్ ఫ్రీ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామ వైఎస్సార్ ప్రతినిధి అచ్చుతారావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.రామారావు, గ్రామస్తులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది, సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

## జగనన్న పాలనలోనే మెరుగైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

### వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, జూలై 4, ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం, దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానం సాధించిందని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. మంగళవారం ఆమదాలవలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబుకు అనుభవం ఉంది. రాష్ట్ర విభజన జరిగి రాజధానిని కోల్పోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మి 2014లో గెలిపిస్తే 2014లో 9.2 శాతం ఆర్థిక వృద్ధితో దేశంలో 7వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని 2019 కల్లా 5.42 వృద్ధితో దేశంలో 22వ స్థానానికి దిగజార్చిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని దీనికి కారణం చంద్రబాబు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేసి కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించలేక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని రవికుమార్ అన్నారు. మూడేళ్లలో రాష్ట్రంలో తలసరి ఆదాయం 35 శాతం పెరిగిందని, 2018-19లో తలసరి ఆదాయం రూ.1,50,000 ఉండి రాష్ట్ర జిఎస్‌డిపి 6.3 లక్షల కోట్లతో 22వ స్థానంలో ఉండగా 2021-22లో తలసరి ఆదాయం రూ.2,10,000కు పెరిగి, రాష్ట్ర జిఎస్‌డిపి 7.5 లక్షల కోట్లుకు పెరిగి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని, ఇది నీతి ఆయోగ్ నివేదిక చూస్తే ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని రవికుమార్ అన్నారు. సంక్షేమ పథకాలు ఇచ్చి రాష్ట్రాన్ని మరో శ్రీలంకగా జగన్మోహన్‌రెడ్డి మార్చేస్తున్నారని, మొదటి మూడు సంవత్సరాలు మాయమాటలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు రోడ్ల మీద తిరిగి జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తానని ప్రజలను నమ్మబలుకుతున్నారని చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు. ప్రజలు చంద్రబాబు మోసపు మాటలను గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, రుప్ప దుర్గారావు, భాస్కర్, సంతోష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదలందరికీ పథకాలు

పలాస, జూలై 4, ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 1వ సచివాలయం పరిధిలో మొగిలిపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రజలందరూ జగనన్న సురక్ష ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సేవలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు రక్ష



ఆముదాలవలస, జూలై 4, ప్రభాతవార్త

జగనన్న సురక్ష వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం అన్నారు. మండలంలో శ్రీనివాసాచార్యులపేట గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సరుక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ధృవీకరణ పత్రం కావాలన్నా క్షణాల్లో గ్రామ సచివాలయాల ద్వారా అందించే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా 11 సేవలను ఉచితంగా అందించేందుకు జనగన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలను ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతి, పంచాయతీ కార్యదర్శి బి.నాగరాజు, మాజీ ఎంపీటీసీ గురుగుబెల్లి ప్రభాకరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి జయంతి

ఆముదాలవలస, జూలై 4, ప్రభాతవార్త



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గంలో బిజెపి నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ సూర్పనాయుడు, మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, సంపతిరావు రామారావు, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

## నందిగాం ఉన్నత పాఠశాలకు సౌండ్ బాక్స్ సిస్టం పంపిణీ



నందిగాం, జూలై 4, ప్రభాతవార్త

నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అసెంబ్లీ హాల్‌కు అవసరమైన సౌండ్ బాక్స్ సిస్టంను అందజేశారు. మంగళవారం నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1985-90లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందజేసిన సౌండ్ బాక్స్ సిస్టంను బ్యాచ్ పూర్వ విద్యార్థి నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తితో పాటు పంది ఫాల్గుణరావు, సీరపు కంటయ్య,మల్ల రామకృష్ణలు 15వేలరూపాయలు విలువ చేసే సౌండ్ బాక్స్ సిస్టంను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

సోంపేట, జూలై 4, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాసు మాట్లాడుతూ బ్రిటిష్‌పాలకుల కబంద హస్తాల నుంచి మాతృభూమిని కాపాడేందుకు అల్లూరి సాగించిన పోరాట స్ఫూర్తిని మననం చేసుకోవాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో టెక్కలి ఇన్‌చార్జ్ వెంకటరెడ్డి



కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామంలో బంగారమ్మ అమ్మవారి ఆలయంలో టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాయల వెంకటరెడ్డి దర్శనం చేసుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి శ్రీనివాస్ నిర్వహణలో కొత్తపేట సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటబొమ్మాళి మండల కన్వీనర్, జెసిఎస్‌లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గృహసారథులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో మెడికో అంత్యక్రియలు

పలాస, జూలై 4, ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని పెసరపాడులో మెడికో పాలవలస చైతన్య అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, బంధువులు అశ్రునయనాలన తో నిర్వహించారు. కారణాల కోసం పోలీసులు విచారణ చేపట్టారు. మనస్థాపంతో నెల్లూరులోని నారాయణ హాస్టల్‌లో బలవన్మరణానికి పాల్పడిన మెడికో చైతన్య మృతదేహానికి నెల్లూరులోని జీజీ హెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. మెడికో చైతన్య మృతితో స్వగ్రామం పెసరపాడులో విషాదఛాయలు అలముకున్నాయి. మెడికో మృతదేహం రెండు రోజుల తర్వాత పెసరపాడుకు చేరుకోవడంతో శోకసంద్ర మైంది. చైతన్య మృతదేహాన్ని చూసిన బంధువులు, గ్రామస్తులు గొల్లుమన్నారు. కుటుంబ సభ్యులు, బంధు వుల రోధనలు ఆకాశాన్నంటాయి. పెసరపాడు కన్నీటి సంద్రమైంది. కుమార్తె మృతదేహాన్ని చూస్తూ తల్లి జ్యోతి గుండెలవిసేలా రోధించింది. మరో ఎనిమిది నెలల్లో హౌస్ సర్జన్‌పూర్తి చేసి డాక్టర్‌గా వస్తుందనుకున్న కూతురు శవంగా రావడంతోఆ తల్లి షాకయ్యింది. వైద్యవృత్తిని చేపట్టి పలువురికి ప్రాణం పోస్తుందనుకున్న కుమార్తె ప్రాణం పోగొట్టుకుని విగతజీవిగా మారడంతో తల్లడిల్లిపోయింది. మెడికో చైతన్య చివరి మజిలీలో వందలాది మంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అమర్‌రహే.. అమర్‌రహే చైతన్య అమర్‌రహే అని నినదిస్తూ శవాన్ని ఊరేగింపుగా శ్మశాన వాటికకు తరలించారు. కుటుంబ సభ్యులు, బంధువులు బాధాతప్త హృదయాలతో హైందవ సంస్కృతి, సంప్రదాయం ప్రకారం మెడికో చైతన్యకు అంత్యక్రియలు నిర్వహించారు.

## చిన్నారి గుండె ఆపరేషన్‌కు చేయూత అందించిన భగత్‌సింగ్ ట్రస్ట్



కొత్తూరు, జూలై 4, ప్రభాతవార్త

హిరమండలం మండలం అక్కరాపల్లి గ్రామానికి చెందిన సవిరిగాపు భవానీ తిరుపతిరావుల కుమారుడు 14 నెలల వయసు కలిగిన విహాన్ కొంత కాలంగా గుండె జబ్బుతో బాధ పడుతున్నాడు. కన్న కొడుకు కంటి ముందు కనబడుతుంటే తట్టుకునే శక్తి లేక ఆయా తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణణాతీతం. ఇదిలా ఉండగా సవిరిగాపు తిరుపతిరావు భవానీల కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న కొత్తూరుకు చెందిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తక్షణమే స్పందించి అక్కరాపల్లి చేరుకుని విహాన్ తల్లిదండ్రులను కలిసి వివరాలు అడిగి తక్షణమే వైద్య ఖర్చుల కోసం రూ.75 వేల భారీ ఆర్థికసాయాన్ని అందించినట్లు ట్రస్టు సభ్యులు ప్రభాతవార్తకు తెలిపారు. పెద్దమొత్తంలో సాయం అందించిన ట్రస్టు సభ్యులకు విహాన్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఇదే మండలం గులుమూరు గ్రామానికి చెందిన గొర్లె సింహాచలం, పద్మావతిల కుమారుడు జగదీశ్వరరావుకు ప్రమాదవశాత్తు వెన్నుపూస విరిగిపోవడంతో కడుపు నుంచి కింది భాగం వరకు పూర్తిగా స్పర్శ లేక మంచం నుంచి కదల్లేని పరిస్థితి. భగత్‌సింగ్ ట్రస్ట్ సభ్యులు అందిస్తున్న సాయం గురించి తెలుసుకున్న ఆయన ట్రస్ట్ సాయం కోరగా రూ.25 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్టు సభ్యులు అందించారు. వీటితో పాటు పార్వతీపురం మన్యం జిల్లా సింగిడి గ్రామానికి చెందిన గణేష్‌నాయక్ దేవాలయంలో అర్చకులుగా జీవనం సాగిస్తున్నారు. ఆయనకు సొంత ఇల్లు లేకపోవడంతో పాటు ముగ్గురు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. గణేష్‌నాయక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న సంగతిని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు రూ.10వేల సాయం చేస్తూ ట్రస్టు సభ్యులు తమ మానవత్వాన్ని మరో మారు చాటుకున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పారు. అనంతరం బాధిత కుటుంబాలకు భగత్ సింగ్ చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బోరుభద్ర పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



సంతబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి ఓపి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో డాక్టర్, స్టాఫ్ నర్సుల సేవలు, విధులపై అసహనం వ్యక్తం చేశారు. బాధ్యతగా సేవలు అందించకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావులు విజ్ఞప్తి మేరకు జగనన్న ఇల్లు స్థలం పట్టాలు ఇచ్చిన స్థలంలో సదుపాయాలు లేవని, సచివాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి అర్హత గల లబ్ధిదారులకు జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వీరు సబ్‌కలెక్టర్‌ని కోరారు. దీనిపై సబ్‌కలెక్టర్ స్పందించి త్వరలో సమస్య పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.


# శ్రీకాకుళం వార్త



25


## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సోంపేట, జూలై 4, ప్రభాతవార్త



మండలంలోని యర్రముక్కాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండలంలోని యర్రముక్కాం మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బైపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో పాఠశాలలో 8 ఏళ్ల పాటు ఉపాధ్యాయులుగా పని చేసి పదోన్నతిపై వెళ్లిన జి.నాగేశ్వరరావు, బదిలీపై వెళ్లిన నాగమణిలను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు విదా ్యబుద్ధులు నేర్పించడంలో వారి కృషి వెలకట్టలేనిదన్నారు. సర్పంచ్ ఈశ్వరి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరి, ఎంపీటీసీ సరోజిని, పిఎంసి చైర్మన్ స్రవంతి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బాబూరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

## అన్ని దానాల్లో గొప్పది అన్నదానం



టెక్కలి, జూలై 4, ప్రభాతవార్త

పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఏర్పడ్డ తెలుగుదేశం పార్టీ నిర్ణయంలో భాగంగా టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మరియు టీడీపీ ఎన్ఆర్ఐ వింగ్ వారి సహాయ సహకారాలతో టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, దాతలు సహాయ సహకారంతో టెక్కలి ఇందిరాగాంధీ జంక్షన్‌లో 2వ రోజు అన్నా క్యాంటీన్ వద్ద ప్రజలకు రుచిగా భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

పలాస, జూలై 4, ప్రభాతవార్త



కాశీబుగ్గ రోటరీ నగర్ సమీపంలో పురుషోత్తపురం రెవెన్యూ పరిధి సూదికొండ 51/1లో ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్లు గుర్తించామని పలాస రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆక్రమణ స్థలంలో తహశీల్దార్ ఎల్.మధుసూధనరావు ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం గుర్తించామన్నారు. ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన విక్రయాలు చేపట్టినా ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు విఆర్వో షేక్ జబ్బార్ తదితరులు ఉన్నారు.

## వైకాపా పాలనలో అంతా అరాచకాలే... రాబోయేది చంద్రన్న పాలన

### ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్



కంచిలి, జూలై 4, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో వైకాపా పాలనలో అంతా ఆరచకాలే జరుగుతున్నాయని జిల్లా ఎంపి రామ్మోహన్ నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబు అన్నారు. మంగళవారం కంచిలి మండలంలో మకరాంపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. లక్షలాది రూపాయలతో మండపం, చెరువు గట్లు, రోడ్లు, బోరుబావులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పనులకు ఎంపి ల్యాడ్స్, పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అంతా అస్తవ్యస్తంగా పరిపాలన సాగిందని చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. లోకేష్ చేపట్టిన యువగర్జనకు స్పందన లభిస్తుందని ఎక్కడ సమావేశం నిర్వహించినా వేల సంఖ్యల్లో లోకేష్ సభకు వచ్చి లోకేష్ ప్రసంగానికి మంత్రముగ్ధులవుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ముందస్తుగా చెప్పిన మేనిఫెస్టోలో మహిళలకు, యువకులకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, ఉచిత గ్యాస్ ఇస్తున్నారని దీని వలన ప్రజలందరూ ఇబ్బందుల్లేకుండా ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో వారి నాయకులకే వెళ్తుందని అన్నారు. రామ్మోహన్‌నాయుడు, అశోక్ వచ్చిన సందర్భంగా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారని అన్నారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మకరాంపురం సర్పంచ్ ప్రతినిధి తమరాల శోభన్‌బాబు, మాదిన రామారావు, టి.వి.రమణ, తమరాల కృష్ణారావు, జగదీష్ పట్నాయక్, మద్దిల ఆనందరావు, మద్దిల భాస్కరరావు, పపున్, మర్రిపాటి పూర్ణ, రమేష్, పైల సూర్యనారాయణరెడ్డి, సనపల కామేష్, తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532242

**ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : శ్రీ సవర పురుషోత్తం, తండ్రి. వల్లవయ్య, పెట్టువ, కిల్లోయి పోస్ట్, పంచాయితీ మరియు గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా. హామీదారు : శ్రీ సవర పురుషోత్తం, తండ్రి. వల్లవయ్య,
2) లోన్ పేరు మరియు అకౌంట్ నెంలు. : హెచ్ ఎల్ ఖాతా నెం.30636871008 & టాప్ అప్ ఖాతా నెం.36109384249
3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.26.06.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.2,57,473/- (అక్షరాల రెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.27.06.2023 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను. ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.
4) డిమాండు నోటీసు తేది : 27.06.2023 ఎన్‌పిఏ తేది : 01.10.2022
5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-సి భాగం-1 : లేవు

భాగం-2 : శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, హంసరాలి గ్రామం & పంచాయితీ, పెట్టువ, పెట్టువ వీధి, సర్వే నెం.102/8, డి.నెం.1-30 వద్ద గల 136.00 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భవనం శ్రీ సవర పురుషోత్తం, తండ్రి. వల్లవయ్య గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1073/2008, తేది,11.12.2008 ప్రకారం హద్దులు : తూర్పు : సవర కొనియ యొక్క ఆర్.సి.సి. భవనం, పడమర : పంచాయితీ సిసి రోడ్డు, దక్షిణం : సవర కృష్ణ యొక్క ఇల్లు, ఉత్తరం : సవర లక్ష్మణ యొక్క స్థలం.

పైన చెప్పబడిన ఋణగ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా వారి నుండి ఇంటి ఋణం పొంది ఉన్నారు. సదరు ఇంటిఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 04.07.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మందస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

5-7Pg10:Layout 1 7/5/23 12:21 AM Page 1




## ఐసిసి టాప్‌రికార్డు సాధించిన
# చమరి ఆటపట్టు!



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోవన్డే సిరీస్‌లో రెండుసెంచరీలు బాది శ్రీలంక మహిళల జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌లోకి దూసుకువెళ్లింది. ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలోనే వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలిశ్రీలంక మహిళాక్రికెటర్‌గా చరిత్రసృష్టించింది. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్గఆ నిలిచింది. ఇంతకుముందు సనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి శ్రీలంక మహిళా క్రికెటర్‌గా రికార్డు సాధించింది. ఓవరాల్‌గా ఈఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్‌గా నిలిచింది. అంతకుముందుసనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌ను దక్కించుకున్నాడు. భారత క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్ 716పాయింట్లతోను, స్మృతి మంధాన 714 పాయింట్లతోనూ ఒక్కోస్థానం కిందకువెళ్లి వరుసగా ఆరు ఏడు స్థానాల్లో నిలిచారు. ఇక బౌలింగ్ విభాగంలో సోఫీ ఎకిల్‌స్టోన్ 751 పాయింట్లతో టాప్‌లో ఉంది. భారత స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ 617 పాయింట్లతోను, ఆల్‌రౌండర్ దీప్తిశర్మ 751పాయింట్లతో వరుసగా ఎనిమిది, పది స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో హేలీ మాథ్యూస్ వెస్టిండీస్ క్రికెటర్ 382 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. దీప్తిశర్మ 322 పాయింట్లతో ఆరోస్థానంలో నిలిచింది. టి20 ర్యాంకింగ్స్‌లో తాహిలా మెక్‌గ్రాత్ 807 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతుండగా స్మృతి మంధాన 722 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌పరంగాచూస్తే దీప్తిశర్మ 729 పాయింట్లతో ఒకస్థానం ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకుంది.

## బెయిర్‌స్టో స్టంపౌట్‌పై
# ప్రధానుల సంవాదం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో స్టంపౌట్ వివాదం ఇంగ్లండ్ ఆసీస్‌జట్లమధ్య పెద్దచిచ్చుపెట్టింది. ఇరుదేశాల మాజీలు, ఫ్యాన్స్ విడిపోయి దుమ్మెత్తిపోసుకున్నారు. ఇపుడు ఇరుదేశాలప్రధానులు ఈఘటనలపై స్పందించాల్సి న పరిస్థితి ఏర్పడింది. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ తమ ఆటగాళ్లను కొనియాడారు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించి సాధించే విజయం తమకు అవసరం లేదని తెలిపిన బెన్‌స్టోక్స్ వ్యాఖ్యలను రిషిసునక్ మెచ్చుకున్నారు. బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఆసీస్ తరహాలో విజయం సాధించాలని అనుకోమని ఈప్రకటనలో వెల్లడించింది. దీనిపై ఆసీస్‌ప్రధాని అంథోని అల్బనీస్ ఘాటుంగా స్పందించారు. తమ జట్టుకు అండగా నిలిచి ప్రశంసలు కురిపించారు. అదే ఆసీస్‌పూర్వవైభవాన్ని గుర్తుచేస్తూ విజయాలు సాధిస్తూనే ఉంది. వాళ్లు విజేతలుగా తిరిగిరావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. విజేతలుగా తిరిగి వచ్చే మా ఆటగాళ్లకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఆసీస్ మహిళల జట్టు అద్భుత విజయం సాధించిందని పేర్కొన్నారు.

## బెయిర్‌స్టో ఔట్‌పై
# ట్రావిస్‌హెడ్ సంచలనం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌ను బెయిర్‌స్టోరనౌట్ బాగా వేడెక్కించింది. ఇంగ్లండ్ ఆసీస్ మాజీ దిగ్గజాలుకూడా తమతమ జట్లకు మద్దతుగా వాదనలు చేసారు. రెండుదేశాలప్రధానుల మధ్య కూడా సంవాదం నెలకొంది. ఆసీస్‌స్టార్‌ట్రావిస్ హెడ్‌షాకింగ్ సమాచారం ప్రకటించాడు. ఇలా ఔట్‌చేయాలనిముందుగా బెయిర్‌స్టోనే ప్రయత్నించాడని అన్నాడు. ఇంగ్లీష్‌మీడియా అంతా కలిసి బెయిర్‌స్టోను అన్యాయంగా ఔట్ చేసారని, ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని తెగ గొడవ చేస్తున్నారన్నాడు. అయితే అసలు దీనంతటికీ కారణం బెయిర్‌స్టోనే అని ట్రావిస్ హెడ్ మాటలు వింటే అర్థం అవుతోంది. బెయిర్‌స్టో ఔట్ అయినపుడు ట్రావిస్ హెడ్‌వెళ్లి ఆతడితో ఏదో మాట్లాడాడు. అదేమిటో ఇంటర్వ్యూలో చెప్పిన హెడ్ సంచలనం సృష్టించాడు. యాషెస్ తొలిటెస్టులో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, తనను బెయిర్‌స్టో ఇలాగే ఔట్‌చేసేందుకు ప్రయత్నించాడని హెడ్ చెప్పాడు. బెయిర్‌స్టో ఇలా ఔట్ అవగానే తనకు అదేవిషయం గుర్తువచ్చిందని హెడ్ అన్నాడు. తొలిటెస్టులో బెయిర్‌స్టోతనను ఇలాగే ఔట్‌చేస్తానని బెదరించాడని అన్నాడు. ఈ క్రమంలోనే జానీ బెయిర్‌స్టోతో తన సంభాషణలు బయటపెట్టాడు. ఔట్‌అయినందుకు జానీ అంత సంతోషంగా లేదని, అప్పుడు తాను గత వారం జరిగిన ఘటనను ఆతనికి గుర్తుచేసానని ఓవర్ అయిపోవడంతో నేనుక్రీజువదిలి ముందుకొచ్చానని, అంతలోనే ఔట్‌చేస్తారనే భయంతో మళ్లీ బ్యాట్‌ను క్రీజులో పెట్టేశానన్నాడు. అపుడు జానీనీ చూసి ఇపుడు కూడా వికెట్లు కూల్చి ఔట్ అంటావా అని అడిగానని, కచ్చితంగా అదే చేస్తా అంటూ నన్ను వెదిరించి ఆవలి ఎండ్‌కువెళ్లాడని హెడ్ పేర్కొన్నాడు. ఇపుడు అదే తరహాలో బెయిర్‌స్టోను ఔట్‌చేస్తే అందరూ పెద్ద తప్పు అంటున్నారని విమర్శించారు. అదే మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌ను అలెక్స్‌క్యారీలాగే బెయిర్‌స్టో ఔట్‌చేయడానికి ప్రయత్నించిన విడియోకూడా బయటకు వచ్చింది. ఇదంతాచూసిన ఫ్యాన్స్ అందుకే బెయిర్‌స్టోను ఆసీస్ అలా ఔట్‌చేసిందని అంటున్నారు.

## ఎమర్జింగ్ ఆసియాకప్‌కు
# భారత్ జట్టు ఎంపిక



**న్యూఢిల్లీ:** ఏసిసి మెన్స్‌ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2023కి భారత్ జట్టును ప్రకటించారు. వన్డేఫార్మాట్‌లోనిర్వహించే ఈ టోర్నీకి జూనియర్ క్రికెట్‌కమిటీ 15 మంది సభ్యులతోకూడిన ఇండియా ఏ జట్టును ఎంపికచేసింది. మరో నలుగురికి స్టాండ్‌బై ప్లేయర్లుగా అవకాశం ఇచ్చింది. ఎనిమిది దేశాలమధ్య ఇండియా ఏజట్టుకు యశ్‌ధుల్ కెప్టెన్‌గా ఉంటాడు. అభిషేక్‌శర్మ వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తెలుగు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డికి కూడా జట్టులో చోటు లభించింది. ఈ టీమ్‌కి సితాంషుకొటక్ హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. జులై 13నుంచి 23వరకూ శ్రీలంకలోని కొలంబోలో ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారుచేసారు. ఇందులోగ్రూప్‌బిలో భారత్‌తోపాటు నేపాల్ యుఎఇ, పాకిస్థానేజట్లు, శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఓమన్ ఎ జట్లు గ్రూప్‌ఏలో ఉన్నాయి. ఇరుగ్రూపులలో తొలిరెండుస్థానాల్లో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. భారత జట్టులో సాయిసుదర్శన్, అభిషేక్‌శర్మ, నికన్‌జోస్, ప్రదోష్‌రంజన్‌పాల్, యశ్‌ధుల్, రియాన్‌పరాగ్, నిశాంత్‌సంధు, ప్రభ్‌షిమ్రన్‌సింగ్, ధ్రువ్‌జురెల్ మానవ్‌సుతార్, యువరాజ్‌సింహ్‌దోడియా, హర్షిత్‌రాణా, ఆకాశ్‌సింగ్, నితీష్‌కుమార్‌రెడ్డి, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా హర్ష్‌దూబే నేహాల్ వధేరా, స్నెల్‌పటేల్, మోహిత్ రేద్కార్‌లు ఉంటారు. కోచింగ్ సిబ్బందిగా సితాంశు కొటక్, సాయిరాజ్ బహూతులే, మునిష్ బాలిలు వ్యవహరిస్తారు.

## బలమైన జట్లపై గెలిస్తే
# ఆ కిక్కేవేరు
### వన్డే వరల్డ్‌కప్‌పై సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించిన కౌంట్‌డౌన్‌మొదలయింది. టోర్నీకి ముందే అన్ని వేదికల్లోను హోటల్‌రూమ్‌లు బుక్ అయ్యాయి. సుమారు పదిరెట్లు ఎక్కువధరకు అమ్ముడుపోయాయి. భారత్‌పాకిస్థాన్‌మ్యాచ్‌రోజున మరింతగా ధరలు పెరిగాయి. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో 2011 వరల్డ్‌కప్ హిస్టరీ రిపీట్‌చేయాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈటోర్నీలో బలమైన ప్రత్యర్థి జట్లను ఎదుర్కోనడం టీమిండియాకు కలిసొస్తుందని గవాస్కర్ అన్నాడు. మెగా టోర్నీలో ఆస్ట్రేలియా లమైన జట్టుతో ఆడటం టీమిండియాకు మేలుచేస్తుందని, ఇదే జట్టుతో లీగ్‌దశ చివరిలో తప్పక గెలవాల్సి న పరిస్థితుల్లో తలపడితే ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని అన్నాడు. ఈపరిస్థితుల్లో బలమైన టీమ్‌లతో స్టార్టింగ్‌లోనే ఆడటం కలిసొస్తుంది. ఒకవేళ ఆసీస్‌తోమ్యాచ్‌లో ఓడితే మిగిలిన మ్యాచ్‌ల్లోప్రణాళికలు మార్చి గెలిచే వీలుంటుంది. అందుకు అనుగుణంగా వ్యూహాలు అమలుచేసేందుకు వ్యవధి ఉంటుందని గవాస్కర్ అన్నాడు. 1983 ప్రపంచకప్‌లో ఇదే జరిగిందని, భీకర వెస్టిండీస్‌తో తొలిమ్యాచ్ ఆడామని, ఆమ్యాచ్‌లో విండీస్‌ను ఓడించామని అన్నాడు. ఆ ప్రభావం మాపై ఎంతో ఉందని, మాకు ఆత్మవిశ్వాసం పెరిగి అదేజోష్‌లో కప్పును కూడా గెలిచామన్నాడు. ఇపుడు టీమిండియా ఆసీస్, పాక్‌పై గెలిస్తే ఆనాటిసీన్ మళ్లీ రిపీట్ అవుతుందని గవాస్కర్ చెప్పాడు.

# యాషెస్‌లో మూడు టెస్టులకు ఓలిపోప్ దూరం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండుటెస్టుల్లో బోల్తాపడిన ఇంగ్లండ్ జట్టుకు మరో షాక్ తగిలింది. జట్టు వైస్‌కెప్టెన్ ఓలిపోప్ కుడిభుజం నొప్పికారణంగా మిగిలిన మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆసీస్‌తో రెండో టెస్టులో గాయపడ్డ ఓలిపోప్ మిగిలిన మ్యాచ్ లకు అందుబాటులోకి రాదని ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. లండన్‌లో స్కానింగ్‌చేయిస్తే ఆతడి గాయం తీవ్రతరమైనదని తేలింది. సర్జరీ అవసరమవుతుందని, అందువల్లనే మిగిలిన మ్యాచ్‌లకు దూరం అవుతున్నట్లు ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. తమ వైద్య బృందం పర్యవేక్షణలో ఓలిపోప్‌చికిత్స పొందుతాడని వెల్లడించింది. కాగా ఆసీస్‌తో తొలిరెండుమ్యాచ్‌లలో ఓలిపోప్ ఓ మోస్తరుగా రాణించాడు. మొదటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 31,14 పరుగులుచేసి వన్‌డౌన్ బ్యాటర్ రెండోటెస్టులో 42, మూడు పరుగులుసాధించాడు. ఇలా ఉంటే రెండోటెస్టు సందర్భంగా ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ఔట్ అయిన తీరు వివాదంగా మారిన సంగతి తెలిసిందే.


# స్విస్ ఖాతాల్లో రూ.814 కోట్లు..ఈడీ విచారణలో టీనా అంబానీ



**ముంబై, జులై 4:** ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ, అతని భార్య టీనా అంబానీని ఈడీ అధికారులు విచారించారు. విదేశీ మారకపు ద్రవ్య నిర్వహణ చట్టాన్ని (ఫెమా) ఉల్లంఘించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి హాజరయ్యారు. టీనా అంబానీ కంటే ముందే అనిల్ అంబానీ ఈడీ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనిల్ అంబానీతో పాటు ఎస్ బ్యాంకు ప్రమోటర్ రాణా కపూర్‌లపై మనీ లాండరింగ్ కేసు నమోదుచేశారు. తాజాగా ఈ కేసులో భాగంగా విచారణకు హాజరైన ఆయనను ఈడీ ప్రశ్నలు సంధించింది. ఆయన సమాధానాలను రికార్డు చేసినట్లు తెలిసింది. మరికొద్ది రోజుల్లో మరోమారు ప్రశ్నించేందుకు నోటీసులు జారీ అయ్యాయి. 2021లో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు స్విస్ బ్యాంకు అకౌంట్లలో రూ.814 కోట్లు ఉండగా, వాటికి రూ.420 కోట్లు టాక్స్ చెల్లించలేదంటూ నల్లధన నియంత్రణ చట్టం కింద అనిల్ అంబానీకి నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా తన విదేశీ బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు వెల్లడించలేదని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడ్డారంటూ ఆదాయపు పన్ను శాఖ అభియోగాలు మోపింది. 2021లో ఐటి అధికారులు జారీచేసిన నోటీసుల్ని సవాలు చేస్తూ అనిల్ అంబానీ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు, అదే యేడాది సెప్టెంబర్‌లో అనిల్ అంబానీకి ఊరట కల్పిస్తూ ఎటువంటి బలవంతపు చర్య తీసుకోవద్దని ఆదాయపు పన్ను శాఖను కోరింది. తాజాగా ఈ కేసులకు సంబంధించి అనిల్ అంబానీ, భార్య టీరా అంబానీలు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫెమా, మనీ లాండరింగ్ కేసుల్లో అనిల్ అంబానీ దంపతులపై ఈడీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# ట్విట్టర్‌కు పోటీగా మెటా ‘థ్రెడ్స్’

**వాషింగ్టన్, జులై 4:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ట్విట్టర్ తరహాలో థ్రెడ్స్ పేరుతో యాప్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. విడుదలకు ముందే ఆ యాప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. యూజర్ల డేటా విషయంలో భద్రత లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ట్విట్టర్‌బాస్ ఎలాన్ మస్క్ విచిత్రంగా స్పందించారు. ఇటీవల ట్విట్టర్‌లో రోజుకు వీక్షించే ట్వీట్‌లపై ఎలాన్ మస్క్ ఆంక్షలు విధించారు. దీంతో ఆయనపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ట్విట్టర్‌బాస్ మాత్రం తాను చేస్తున్న చర్యల్ని సమర్థించుకున్నారు. యూజర్లు ట్విట్టర్‌కు బానిసయ్యే ప్రమాదం ఉంది. దాని నుంచి బయటపడాల్సి న అవసరంఉంది. నేను ప్రపంచానికి మంచి చేస్తున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న థ్రెడ్ యాప్‌ను యూజర్లకు అందిస్తున్నట్లు మెటా తెలిపింది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ ప్లే స్టోర్ కూడా ఆ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఎఫ్‌టి టెక్నాలజీ సిఇఒ మారియో నౌఫల్ థ్రెడ్ యాప్ గురించి ట్వీట్ చేశారు. థ్రెడ్ యాప్ విడుదలపై స్పష్టత వచ్చింది. జులై 6న అమెరికాలో విడుదల కానుంది. మెటాలోని ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పినట్లుగా మెటాలక్ష్యం నీతి, నిజాయితీ, విలువలతో కూడిన సోషల్ మీడియా సైట్‌ను అభివృద్ధి చేయడం. అయినప్పటికీ, యాప్ తన వివరణలో పేర్కొన్నట్లుగా ‘సనేలీ రన్’ అనే పదం యాప్ మీ మొత్తం డేటాను సేకరిస్తుంది అని సూచించేలా ఉంది. వ్యక్తిగతంగా అది నిజమేనని నేను గట్టిగా నమ్ముతాను. ట్విట్టర్ ఉన్నత ఆశయాలతో పనిచేస్తుంది. జుకర్‌బర్గ్ అందుకు విరుద్ధం. వాక్ స్వాతంత్ర్యానిని నిజమైన ఛాంపిన్ అతనే అంటూ వెటకారంగా ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సానుకూల అంశం ఏంటంటే..థ్రెడ్ యాప్ విషయంలో జుకర్ బర్గ్‌తో పోటీ పడేందుకు ఎలాన్‌మస్క్ ఇప్పటికే సిద్ధంగా ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఐటి కంపెనీలకు కొత్త సమస్యలు..

**ముంబై, జులై 4:** దేశంలోని ఐటి కంపెనీలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇది ప్రస్తుతానికి బయటకు రానప్పటికీ, పెద్ద సమస్యలను కొత్త యేడాది భారత ఐటి కంపెనీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒకపక్క అమెరికాలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నప్పటికీ, టెక్ కంపెనీల వ్యాపారం మెరుగుపడకపోవడం ఆందోళనకు దారితీస్తోంది. కరోనా సమయంలో భారతీయ ఐటి కంపెనీలు ఊహించని విధంగా అధికస్థాయిలో చిన్న ప్రాజెక్టులను అందుకున్నాయి. అయితే కంపెనీల దీర్ఘకాలిక వృద్ధికి 500 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులు చాలా ముఖ్యం. ఇదే క్రమంలో 100-500 మిలియన్ డాలర్ల మధ్య విలువైన చిన్న ప్రాజెక్టులు చాలా కీలకం. ఈ చిన్న ప్రాజెక్టుల ద్వారా ఎక్కువ లాభాలు ఆర్జించడమే కాకుండా ఎక్కువ మందికి ఉపాధి కల్పనకు, కొత్త ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుంది. కొన్ని సార్లు ఈ చిన్న ప్రాజెక్టుల విజయవంతం పెద్ద ప్రాజెక్టులను ఆకర్షించేందుకు పునాదిగా నిలుస్తాయి కూడా. ప్రస్తుతం అంతర్జాతీయంగా వ్యాపారంలో ఉన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీలకు చాలా తక్కువ సంఖ్యలో పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇదే సమయంలో కంపెనీల ఆదాయాలకు కీలకమైన చిన్న ప్రాజెక్టులు దాదాపుగా రావడం తగ్గిపోయింది. ఫలితంగా 2024లో భారతీయ ఐటి సేవల కంపెనీల లాభాలు, ఆదాయాలు నెమ్మదిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ కంపెనీలో సీనియర్ స్థాయి అధికారులు రాజీనామాలు ఉద్యోగులను అయోమయంలోకి నెట్టేస్తున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న మాంద్యం భయాలతో కేవలం నిధులు అధికంగా ఉండే కంపెనీలు మాత్రమే విస్తరణ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో దేశీయ ఐటి సేవల కంపెనీలకు కొత్త ప్రాజెక్టుల రాక భారీగా తగ్గింది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టెక్ఉద్యోగులు నేరుగా ప్రభావితం కానప్పటికీ, వారికి అందించే జీతం, వేరియబుల్ పే, కొత్త ఉద్యోగులకు ఆఫర్ చేసే ప్యాకేజీలపై ప్రభావితం ఉండవచ్చని టెక్ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. పైగా ప్రాజెక్టులు లేకపోవడం వల్ల కొత్త నియామకాలు తగ్గి, బెంచ్‌పై ఉండే టెక్కీల సంఖ్య పెరుగుతోంది.




# కమర్షియల్ సిలిండర్ ధర పెంపు

**న్యూఢిల్లీ, జులై 4:** చమురు మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను పెంచాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలను మాత్రం యధాతథంగా ఉంచారు. ఒక్కో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.7 చొప్పున పెంచారు. తాజా పెంపు తర్వాత న్యూఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.1773 నుంచి రూ.1780కి పెరిగింది. కోల్‌కతాలో 1,902 రూపాయలకు, ముంబైలో 1,740 రూపాయలు, చెన్నైలో 1,952 రూపాయలకి పెరిగాయి. అంతకు ముందు జూన్ నెలలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర 83.50 రూపాయలు తగ్గింది. ఓ వైపు కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర గత కొన్ని నెలలుగా పెరుగుతూ, తగ్గుతూ ఉండగా, 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు మాత్రం దాదాపు స్థిరంగా ఉంటున్నాయి. చివరిసారి మార్చి 1, 2023న 50 రూపాయలు పెరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో 1,103 రూపాయలుగా ఉంది.



# వాణిజ్యం

# లాభాలతో లిస్టయిన హెచ్‌ఎంఎ ఆగ్రో

**ముంబై, జులై 4:** మార్కెట్లోకి మంగళవారం హెచ్‌ఎంఎ ఆగ్రో ఇండస్ట్రీస్ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇవి ఇష్యూ ధర కంటే ఎక్కువకు ప్రీమియం ధరకు లిస్ట్ అయ్యాయి. స్టాక్ ఎక్ఛేంజీల్లో ఐపిఒ మంచి లాభాలను ఇన్వెస్టర్లకు అందించింది. బిఎస్ఇలో స్టాక్ ధర రూ.615కు, ఎన్ఎస్ఇలో రూ.625 వద్ద లిస్ట్ అయింది. ఆగ్రో ఐపిఒ లిస్టింగ్‌లో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు 7శాతం లిస్టింగ్ గెయిన్ అందుకున్నారు. స్టా లిస్టింగ్ తర్వాత మరింతగా పెరిగింది. కంపెనీ ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ.585 ధరకు కేటాయించింది. గేదె మాంసం ఎగుమతి వ్యాపారంలో ఉన్న కంపెనీ త్రైమాసిక ఫలితాలను ఇటీవల వెలువరించింది. భారతదేశంలో వ్యాపారంలో తాము మార్కెట్ లీడర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. రానున్న రోజులోల్ల లిస్టింగ్ తర్వాత మొదటి త్రైమాసిక ఫలితాలు విడుదలైతే అది స్టాక్ ర్యాలీకి తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న ఒకటి, రెండు నెలల్లో స్టాక్ ధర రూ.750కి చేరుకోవచ్చని అంచనావేస్తున్నారు. స్వల్ప కాలిక లాభాల కోసం కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్‌చేసిన వారు త్రైమాసిక ఫలితాల వరకు వేచి చూస్తే క్షీణతను నమోదు చేసే ప్రమాదం ఉన్నందున లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కొంత మేర రిస్క్ తీసుకోవాలనుకునే ఇన్వెస్టర్లు త్రైమాసిక ఫలితాల విడుదల వరకు వేచి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఈ స్టాక్ 4.70 శాతం పెరిగి 612 రూపాయల వద్ద కొనసాగింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దలాల్ స్ట్రీట్ సరికొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్లు వంటివి ఇన్వెస్టర్లలో సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హీరో మోటోకార్ప్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు రాణించడంతో చివరికి సెన్సెక్స్ 274.00 పాయింట్ల లాభంతో 65,479.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 66.45 పాయింట్లు పెరిగి 19,389 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.02 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.